

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

గురువారం 29-5-2025 పేజీలు: 20


# జీవీఎంసీ జోన్-2లో భారీ అవినీతి




కారుషెడ్ రోడ్డులో అక్రమంగా నిర్మిస్తున్న వైశ్యరాజు జ్యూయలర్స్ భవనం

- కార్ షెడ్ సర్వీస్ రోడ్‌లో భారీ కమర్షియల్ నిర్మాణం
- పార్కింగ్ స్థలం, సెట్ బ్యాక్ లేకుండా బంగారం షాపునకు అనుమతి..!
- అడ్డుగోలుగా అనుమతి ఇచ్చిన జోన్-2 అధికారులు
- చిన్న రోడ్డులో పెద్ద కమర్షియల్..!
- ట్రాఫిక్‌తో అవస్థలు పడుతున్న వాహనదారులు
- మధురవాడ టౌన్ ప్లానింగ్‌లో భారీగా అక్రమ నిర్మాణాలు
- రెసిడెన్షియల్ ప్లాన్లతో కొనసాగుతున్న అడ్డుగోలు నిర్మాణాలు
- ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోని అధికారులు
- జోన్- 2లో కింద స్థాయి సిబ్బందిదే హవా
- ఏసీబీ దృష్టి నిల్..!

**(మేజర్ న్యూస్, విశాఖపట్నం)**

అక్రమ ఆర్జనకు అలవాటుపడ్డ అధికారులు అడ్డుగోలుగా ఆస్తులను కూడగడుతూ ప్రభుత్వానికి నష్టం తీసుకు వస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు ఏడా పెడా అనుమతులు ఇచ్చేస్తూ భారీగా నిర్మాణదారుల నుండి ముడుపులు తీసుకుంటు న్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పక్కనపెట్టి నిర్మాణదారులు కూడా అడ్డుగోలుగా భవంతులు నిర్మిస్తున్నారు. ఈ తరహా నిర్మాణాలు మధురవాడలో మరింతగా పెరిగాయి.ఇక్కడ చాలా ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలను అలాగే రోడ్లను సైతం ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ నిర్మాణాలకు అధికారులే దగ్గరుండి అనుమతులు ఇప్పించడం విశేషం. గత పది ఏళ్లలో ఈ తరహా నిర్మాణాలు మధురవాడలో మరీ ఎక్కువయ్యాయి. ప్రభుత్వం ఏది వచ్చినప్పటికీ కూడా అధికారుల తీరులో మార్పు రావడం లేదు. భారీ మొత్తంలో తమకు ముడుపుల టార్గెట్గా ముందడుగు వేస్తూ అక్రమ నిర్మాణాలకు జీవీఎంసీ అధికారులు సహకరిస్తున్నారు. ఇక్కడ ఐదు నుంచి 13 వ వార్డులలో ఇదే పరిస్థితి నెలకొంది.ఈ వార్డులలో ఎక్కడ చూసినా ఇదే తరహా నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. బహిరంగంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఆ విషయం అధికారుల దృష్టికి వచ్చినా పట్టించుకోవడం లేదు. తమకు లంచాలు ముట్టడంతో ఆ అక్రమ నిర్మాణాలు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు.తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు.

### జోన్-2లో అక్రమ నిర్మాణాలు..

జీవీఎంసీ జోన్- 2 లో మధురవాడ కేంద్రంగా పలు అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. మధురవాడ తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలో కూడా ఈ నిర్మాణాల జోరు కనిపిస్తుంది. ప్రస్తుతం జోన్- 2 లో కింద స్థాయి సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా 5, 6, 7 వార్డులలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక్కడ స్థానిక శివశక్తి నగర్ అక్రమ కట్టడాలకు అడ్డాగా మారింది. కార్ షెడ్ , పీఎం పాలెం ప్రధాన రహదారి మార్గంలోనే ఈ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. అధికారులు అనధికారిక ప్లాన్లను మంజూరు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇతర సిబ్బంది కూడా ఇదే అదునుగా భావించి వారు కూడా లంచాల రూపంలో జేబులను నింపుకుంటున్నారు. ఈ వ్యవహారంలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. జీవీఎంసీ కమిషనర్ అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం (తరువాయి 2వ పేజీలో)

### అరుకు మార్గంలో గుహలో

## పట్టాలు తప్పిన గూడ్స్



- నేడూ, రేపూ ఆ మార్గంలో రైళ్లు రద్దు
- రాయగడ, కోరాపుట్ మీదుగా మరిన్ని రైళ్లు

**విశాఖపట్నం, మే 28, మేజర్‌న్యూస్ :** అరకు అందాల రైల్వే మార్గంగా ప్రసిద్ధికెక్కిన కొత్తవలస – కోరాపుట్ (కేకే) లైన్‌లో బుధవారం ఓ గూడ్సు రైలు పట్టాలు తప్పింది. కేకే లైన్‌లోని కిలోమీటర్ 53/34 వద్ద ట్కెడా – చిమిడిపల్లి మధ్య ఓ రైల్వే టన్నెల్(గుహ)లో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో పునరుద్ధరణ పనులకు స్వల్ప ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దీనికి తోడు వర్షాలు కూడా (తరువాయి 2వ పేజీలో)

## నగరానికి 100 ఈవీ బస్సులు.. మూడు డబల్ డెక్కర్లు





**(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)**

విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్: విశాఖ నగరంలో రోజురోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మరిన్ని కొత్త బస్సులను విశాఖ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తోంది. అంతేకాదు విశాఖలోని పర్యాటకులను మరింత ఆకర్షించేందుకు మూడు డబల్ డెక్కర్ బస్సులను కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బుధవారం 'సూర్య'కు తెలియచేశారు. విశాఖ నగరంలోని పబ్లిక్ రవాణా వ్యవస్థలు మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు ఇందులో భాగంగా వచ్చే ఐదు నెలల కాలంలో విశాఖ నగరానికి 100 ఎలక్ట్రికల్ (తరువాయి 2వ పేజీలో)

### థియేటర్లపై అధికారుల

## ఆకస్మిక దాడులు



7వ పేజీలో

- వెలుగు చూసిన అక్రమాలు
- రేట్లు చూసి తొలిసారిగా అదిరిపడ్డ అధికారులు
- మల్టీప్లెక్స్‌లలో అధ్వానంగా పారిశుధ్యం

# జీవీఎంసీ జోన్-2లో భారీ అవినీతి

(మొదటి పేజీ తరువాయి)




మోపుతామని హెచ్చరించారు. కానీ వాస్తవంగా ఆయన హెచ్చరికలను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆయన ఆదేశాలను కింద స్థాయి సిబ్బందే పట్టించుకోవడం లేదు. ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తున్నప్పటికీ కూడా ఏ అధికారి కూడా స్పందించడం లేదు. వచ్చిన ఫిర్యాదులను బుట్ట దాఖలు చేస్తున్నారు. అధికారుల తీరు వలన ప్రభుత్వ ఆదాయానికి కూడా భారీ గండిపడుతుంది. కొందరు నిర్మాణదారులు నియమ నిబంధనలను పక్కనపెట్టి అధికారుల సహకారంతో ఎటువంటి ప్లాను లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఎవరైనా నిలదీసి అడిగితే తమకు ఇంటి ప్లాను మంజూరు అయిందని చెబుతూ తప్పించుకుంటున్నారు. మరికొందరు అధికారులు మంజూరు చేసిన నకిలీ ఇంటి ప్లాను చూపించి తమ పని చేసుకుని పోతున్నారు. విశాఖలో భూకబ్జాలకు అడ్డాగా మధురవాడ ప్రాంతానికి ఒక గుర్తింపు అనేది ఉంది. అటు తెలుగుదేశం ప్రభుత్వం హయాములోను, కబ్జాదారులు దర్జాగా ప్రభుత్వ భూములను కాజేస్తున్నారు. కబ్జా చేసిన భూములకు తప్పుడు పత్రాలు చూపించి అవి తమకి చెందినవిగా చూపిస్తున్నారు. తర్వాత అక్కడ అనధికారికంగా ఎటువంటి అనుమతులు పొందకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారుల సహకారంతో కబ్జా చేసిన స్థలంలో అక్రమంగా చేపట్టిన నిర్మాణానికి ఇంటి పన్నులు, కరెంటు పన్నులు, వాటర్ పన్నులు వేయించుకుంటున్నారు. అధికారుల సహకారం ఉంటే ఏమైనా చేయొచ్చు అనేదానికి ఇక్కడ చేపడుతున్న అక్రమ నిర్మాణాలే నిదర్శనం.

### కార్‌షెడ్ ప్రాంతంలో వైశ్యరాజు నగల దుకాణం నిర్మాణంపై ఆరోపణలు..?

కారుషెడ్ సర్వీస్ రోడ్డు లో భారీ కమర్షియల్ నిర్మాణం కారణంగా అక్కడ పలు ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అక్కడ వైశ్యరాజు నగల దుకాణం నిర్మాణం కారణంగా వాహనదారులు పలు అవస్థలు పడుతున్నారు. ఈ నిర్మాణానికి ఎటువంటి పార్కింగ్ స్థలం కానీ సెట్ బ్యాక్ కానీ లేకపోవడం పట్ల పలువురు మండిపడుతున్నారు. ఈ నగల షాపు నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన జోన్-2 అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ 15 అడుగుల రోడ్డులో నిత్యం వాహనాలు వెళుతూ ఉంటాయి. ఉదయం సాయంత్రం వాహనదారులు ఈ ట్రాఫిక్ తో అవస్థలు పడుతుంటారు. ఇటీవల ఈ ప్రాంతంలోనే రహదారి పక్కన ఆనుకుని దుకాణం నిర్మాణం జరిగింది. ఇదివరకు ఇక్కడ వేరే వాళ్ళు చిన్న షాపు పెట్టుకుని ఉండేవాళ్లు. తర్వాత వైశ్యరాజు యాజమాన్యం ఆ షాపు తీసుకొని అధికారుల నుంచి అడ్డగోలు అనుమతులు పొంది అక్రమ నిర్మాణం చేపట్టినట్లు పలు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే ఈ నిర్మాణంపై మీడియాలో కూడా వరుస కథనాలు వచ్చాయి. అలాగే సంబంధిత అధికారులకు కూడా ఫిర్యాదులు వెళ్లాయి. అయినప్పటికీ జీవీఎంసీ అధికారులు స్పందించలేదు. అది తమకు సంబంధం చూస్తున్నారు. ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. విషయం కమిషనర్ దృష్టికి వెళ్లినప్పటికీ కూడా షరా మామూలే. ఆయన కూడా దీనిపై స్పందించకపోవడం విచారకరం.

### నియమ నిబంధనలకు పాతర..

జోన్-2 లో నియమ నిబంధనలకు పాతరేస్తూ ఎన్నడూ లేని విధంగా భారీ స్థాయిలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. 5, 6,11,13 వార్డులలో అయితే ఇక చెప్పక్కర్లేదు. ఈ వార్డులలో పెద్ద ఎత్తున అక్రమాలు కొనసాగుతున్నాయి. ఇక్కడ అక్రమ ప్లాన్ లతో యథేచ్ఛగా భవన నిర్మాణాలు చేపడుతున్నారు. అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. రెసిడెన్షియల్ ప్లాన్ల తో ఇక్కడ భారీగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఉన్నతాధికారుల పేర్లు చెప్పి కిందిస్థాయి సిబ్బంది అడ్డంగా దోచేస్తున్నారు. అధికారులకు నిర్మాణ దారులకు బ్రోకర్లు ఈ మధ్యవర్తిత్వం చేస్తున్నారు. టిపిఓ కనుసన్నల్లో జోన్-2 లో భారీ అవినీతి దందా కొనసాగుతుందని ఆరోపణలు పెద్దఎత్తున వెల్లువెత్తుతున్నాయి.సచివాలయ సిబ్బంది కూడా వీరికి సహకరిస్తు ఉండటం విశేషం.

### అధికారుల ప్రేక్షక పాత్ర..

ఇక్కడ అధికారులకు అన్ని వివరాలు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అడ్డగోలు నిర్మాణాల వల్ల ఇక్కడ పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయి. జోన్-2 అవినీతిలో కూరుకు పోవడంతో ఎక్కడికక్కడ అక్రమ నిర్మాణాలు, భారీ భవంతులు వెలుస్తున్నాయి. నియమ నిబంధనలకు పాతరేస్తూ రెసిడెన్షియల్ ప్లాన్లతో భారీగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న కమిషనర్ తొంగిచూడని పరిస్థితి నెలకొంది. అక్రమ ప్లాన్లతో ఈ నిర్మాణాలు సాగిస్తున్న వారికి అధికారులు పరోక్షంగా సహకరిస్తు ఉండటంతో నిర్మాణదారులు ఇష్టానుసారంగా రెచ్చిపోతూ భారీ భవంతులను నిర్మిస్తున్నారు.

### అనధికార నిర్మాణం తో భారీగా ముడుపులు..

అధికారులు లంచాలు దిగమింగి నిర్మాణ దారులకు కొమ్ము కాస్తున్నారు. దీంతో ఈ ప్రాంతాలలో ఇబ్బడిముబ్బడిగా నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి టిపిఓ సహకరించడం వలనే తాము ఈ నిర్మాణాలు చేపడుతున్నట్లు పలువురు బాహాటంగానే చెబుతున్నారు. అధికారుల చేతి వాటంతో భవనాలు,కమర్షియల్ బిల్డింగ్ ల నిర్మాణాల జోరందుకున్నాయి.లంచాలకు అలవాటు పడ్డ అధికారులు నిర్మాణ దారులకు ఉచిత సలహాలు ఇస్తూ అడ్డంగా ఎలా నిర్మాణాలు చేపట్టాలో తెలియజేస్తున్నారు. ప్రతి నిర్మాణం దగ్గర నిర్మాణానికి అయ్యే మొత్తం ఖర్చును చూసుకొని దానికి తగినట్లుగా తమ వాటాను డిమాండ్ చేస్తున్నారు. కింద స్థాయి సిబ్బంది నుంచి పైన ఉన్న అధికారులకు కూడా వారి స్థాయికి తగినట్లుగా వాటాలు వెళ్తుంటాయని పలువురు ఆరోపిస్తున్నారు.

### వార్డు సెక్రటరీ.. ప్లానింగ్ ఇన్స్పెక్టర్ల అవినీతి హవా ?

అక్రమ నిర్మాణాల పైన వార్డు సెక్రటరీ, ప్లానింగ్ ఇన్స్పెక్టర్ల అవినీతి హవా సాగుతుంది. వీరి ప్రమేయం లేకుండా ఇక్కడ ఎటువంటి నిర్మాణం జరగదనే తెలుస్తుంది. సచివాలయ సిబ్బంది కూడా లంచాల మత్తులో తూగుతున్నారు. వీరు కూడా అక్రమాలకు పాల్పడుతున్నారు. అనధికార కట్టడాలకు వంత పాడుతున్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణదారుల నుంచి లంచాల రూపంలో వసూలు చేస్తున్నారు.ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సచివాలయం కార్యాలయాలు అవినీతికి అడ్డాగా మారాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### ట్రాఫిక్ సమస్యలు..

అక్రమ నిర్మాణాలతో ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది. ఇష్టానుసారంగా కమర్షియల్ కాంప్లెక్స్ లు,అక్రమ నిర్మాణాలు, అడ్డగోలు గా అదనపు అంతస్థులు నిర్మించడంతో రహదారులు చాలా ఇరుకుగా మారి వాహన చోదకులకు ఇబ్బందిగా మారుతుంది.నిర్మాణం కోసం తీసుకువచ్చిన మెటీరియల్ మొత్తం రహదారుల పైన ఇష్టానుసారంగా వేయడం వలన అటు పాదచారులు ఇటు వాహనదారులు చాలా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా 5, 6,7 వార్డులలో ఈ పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే 5 నుండి13 వార్డులలో కూడా అధికారుల తీరుతో అనేక సమస్యలు నెలకొంటున్నాయి. జోన్-2 అడ్డాగా కొనసాగుతున్న అధికారుల అవినీతికి అడ్డుకట్ట వేయడంతో పాటు అక్రమ నిర్మాణాల కు కూడా చెక్ పెట్టే విధంగా జీవీఎంసీ కమిషనర్ దృష్టిపెట్టాలని పలువురు కోరుతున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## పట్టాలు తప్పిన గూడ్స్

తోడవ్వడం కారణంగా రైలు సేవలపై తీవ్ర ప్రభావం ఏర్పడిరది. కిరండూల్ నుంచి ఇనుప ఖనిజం లోడుతో వస్తున్న రైలు పట్టాలు తప్పడంతో ఆ గుహలో ఇనుప ఖనిజంతో రైల్వే మార్గం నిండిపోయింది. పట్టాలు కూడా కొన్ని చోట్ల పాడవ్వడంతో మొత్తం పనులు చేసేందుకు వాల్తేరు రైల్వే ఇంజనీరింగ్ అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. వాల్తేర్ డివిజన్, ఈస్ట్ కోస్ట్ రైల్వేకు చెందిన రైల్వే అధికారులు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని ఉపశమనం, పునరుద్ధరణ కార్యకలాపాలను వేగవంతం చేశారు. అయినప్పటికీ రైళ్ల రాకపోకలను మాత్రం పునరుద్ధరించలేకపోయారు. దీంతో మరి కొద్ది రోజుల పాటు పునరుద్ధరణ పనులు చేయాల్సి ఉంటుందని వాల్తేరు రైల్వే సీనియర్ డీసీఎం కె. సందీప్ ప్రకటించారు. రైలు నం 58501 విశాఖపట్నం - కిరాండుల్ ప్యాసింజర్, 58502 కిరండూల్ %-% విశాఖ ప్యాసింజర్‌లను గురువారం రద్దు చేశారు. అలాగే బుధవారం విశాఖ నుంచి బయలుదేరాల్సిన రైలు నం 18515 విశాఖపట్నం - కిరాండుల్ ఎక్స్‌ప్రెస్ ను పాక్షికంగా రద్దు చేశారు. అయితే ఈ మార్గంలో ప్రయాణించాల్సిన మరిన్ని రైళ్లను రాయగడ, కోరాపుట్ మార్గంలో నడుపుతున్నట్టు ప్రకటించారు. అత్యవసరమైన ప్రయాణీకులు మాత్రమే ఈ మార్గంలో ప్రయాణానికి వెళ్ళాలని రైల్వే వర్గాలు తెలిపాయి.

## నగరానికి 100 ఎలక్ట్రికల్ బస్సులు.. మూడు డబల్ డెక్కర్లు

బస్సులు రానున్నాయని తెలియజేశారు. ప్రజా రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరిస్తే రోడ్లమీద తిరిగే చిన్న వాహనాలను నియంత్రించడానికి అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. రానున్న 100 బస్సుల్లో 50 బస్సులు సింహపురి డిపోకు, గాజువాక డిపోకు మరో 50 బస్సులు రానున్నాయని ఆయన వెల్లడించారు కాగా, ప్రస్తుతం విశాఖ జిల్లాలో నగరంలో 620 ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయని, విశాఖ సిటీలో 550 బస్సులు నడుపుతున్నామని వివరించారు. ఈ ఎలక్ట్రికల్ బస్సులకు ఆయా డిపోల్లోనే చార్జింగ్ స్టేషన్లో కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఇది ఇలా ఉండగా విశాఖ నగరానికి మూడు డబల్ డెక్కర్ బస్సులు వస్తున్నాయని, ఒక్కో బస్సు సుమారు మూడు కోట్ల రూపాయల విలువైనదని చెప్పారు. వీటిలో ఒక బస్సును స్టీల్ ప్లాంట్ సి ఎస్ ఆర్ నిధులు కింద కొనుగోలు చేసి వీఎమ్ఆర్డిఏ కి అప్పగిస్తుంది అని చెప్పారు. అలాగే మరో రెండు బస్సులను జీవీఎంసీ కొనుగోలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ బస్సులను పర్యాటక ప్రాంతాలైన సింహాచలం, కైలాస కైలాసగిరి, తోట్లకొండ ప్రాంతాలలో నడపనున్నామని ఆయన వివరించారు. కాగా ఈ బస్సులో ఒకసారి టికెట్ తీసుకునే ప్రయాణికుడు రోజంతా నగరంలో పర్యటించడానికి ఆకాశం ఉంటుందని చెప్పారు.

## సినిమా హాల్ నిబంధనలు తప్పక పాటించాలి



**పార్వతీపురం, మే 28, మేజర్ న్యూస్ :** సినిమా హాల్ నిర్వహణలో అనుసరించాల్సిన నిబంధనలు తప్పక పాటించాల్సిందే నని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక యాజమాన్యాన్ని ఆదేశించారు. మండలంలోని నర్సిపురం టీ బి ఆర్ థియేటర్ లో బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎం ఆర్ పీ ధరల ప్రకారం తినుబండారాల విక్రయం చేస్తున్నది లేనిది, కాలం చెల్లిన స్నాక్స్ ఉన్నాయా అని పరిశీలించి ఫుడ్ శాంపిల్ లను సేకరించాలని ఆహార భద్రత అధికారి రామయ్యను ఆదేశించారు. కెంటిన్ లో అమ్మకాల ధరలను చూశారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు భద్రతా ప్రమాణాలు, బయటకు వెళ్ళే దారిని నిశితంగా గమనించారు. సినిమా థియేటర్ నిర్వహణలో పారిశుధ్యం, భద్రతకు అధిక ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి అనధికారికంగా సినిమా టికెట్ల అమ్మకాలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరుగుదొడ్ల నిర్వహణ, భద్రత కోసం ముందు జాగ్రత్తలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ జయలక్ష్మి, వి అర్ ఓ శంకర్ పట్నాయక్, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి

## - స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీర్మానం






**నర్సీపట్నం, మే 28, మేజర్‌న్యూస్:** స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 102వ జయంతి సందర్భంగా నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ: ప్రతి సంవత్సరం మహానాడుకు వెళ్లి ఎన్టీఆర్ గారికి నివాళులర్పించేవాడినని, కానీ ఈ సంవత్సరం స్పీకర్ పదవిలో ఉండటంతో మహానాడుకు వెళ్లలేకపోయినందుకు విచారం వ్యక్తం చేశారు. "ఈ స్థాయిలో ఈ రోజు ఉన్నానంటే, దానికి కారణం ఎన్టీఆర్ గారే," అని స్పీకర్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ గారికి ఎటువంటి విషయంలోనూ ఎవ్వరూ సాటి కాదని కొనియాడారు. ఆయనతో కలిసి పని చేసిన రోజులను గుర్తుచేసుకుంటూ, తనకు తొలిసారిగా ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన ఘనత ఎన్టీఆర్ గారిదేనని, తరువాత పలు మార్లు మంత్రిగా ఆయనతో కలిసి పని చేసిన అనుభవాన్ని పంచుకున్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటించిన మహానటుడు, విజనరీ నాయకుడు నందమూరి తారకరామారావు గారికి "భారతరత్న" బిరుదును ప్రకటించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సందర్భంగా కీలక తీర్మానం చేశారు. తెలుగు ప్రజల గౌరవాన్ని కాపాడిన ఎన్టీఆర్ గారి సేవలు అభిమానం కాకుండా దేశం మొత్తం గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్టీఆర్ గారు ఒక మహానటుడిగా, ప్రజల మనసుల్లో దేవుడిగా నిలిచారు. ఆయన నటనతో, పాత్రల ఎంపికతో తెలుగు సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేశారు. అంతేకాకుండా, ఒక సామాన్య నటుడిగా రాజకీయాల్లోకి వచ్చి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. ఈ మేరకు ఆయన చేసిన సేవలు భారత దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. "ఎన్టీఆర్ వంటి సినీనటుడు దేశంలో లేరు, ఉండలేరు. ఆయన ఒక లెజెండ్. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం. ఆయనకు 'భారతరత్న' ఇవ్వడం ద్వారా దేశం అతనిపై గౌరవాన్ని చాటుతుంది. ఇది కేవలం తెలుగు వారి కోరిక మాత్రమే కాదు, దేశంలోని కళామతల్లి పట్ల ఒక గౌరవప్రదమైన ఒప్పుకోలు అవుతుంది" అని అన్నారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి ఈ తీర్మానాన్ని తెలియజేస్తూ, ఎన్టీఆర్ గారి జీవితానికి, సేవలకు న్యాయం చేసే విధంగా భారతరత్న బిరుదును ప్రకటించాలని కోరారు. పేదల కోసం రూ.2 కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన నేత ఎన్టీఆర్ అని, మహిళలకు తండ్రి ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఆయనకే చెందిందని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాలను మహిళల పేరుపై ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడమే కాకుండా, పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన మహోన్నత నేతగా ప్రశంసించారు. ఎన్టీఆర్ హయాంలో యువతకు ప్రాధాన్యత, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు, రాజకీయాల్లో 33% రిజర్వేషన్లు కల్పించడం వంటి అంశాలను గుర్తు చేశారు. వృద్ధులకు 35 రూపాయల పెన్షన్ ప్రారంభించి, ఈరోజు కూటమి ప్రభుత్వం దానిని ?4,000 వరకు పెంచిందని తెలిపారు. ఇది దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతోందని పేర్కొన్నారు.రైతులకు వడ్డీ మాఫీ చేసి, వారి సంక్షేమానికి కృషి చేసిన నేత ఎన్టీఆర్ అని కొనియాడారు. మహిళల కోసం తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన ఘనతను గుర్తు చేశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం వార్డ్ కౌన్సిలర్లు, పార్టీ ఇన్చార్జిలు కలిసి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం సబ్ జైల్లో ఖైదీలకు కూడా పళ్ళు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగ స్వామి. బోలెం రాంప్రసాద్ ప్రముఖ వ్యాపారవేత్త జాలుమూరి బంగార్రాజు. తాతయ్య మాస్టారు . కౌన్సిలర్ దనిమిరెడ్డి మధు. నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌తోనే తెలుగువాడి ఖ్యాతి ప్రపంచానికి తెలిసింది



**రావికమతం, మే 28, మేజర్‌న్యూస్:** స్వర్గీయ ఎన్టీఆర్ రాజకీయంగా ప్రవేశంతో తెలుగువాడి ఖ్యాతి ప్రపంచానికి తెలిసిందని గొంప ఎంపీటీసీ జి సూర్యనారాయణ, రావికమతం సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావులు అన్నారు.ఎన్టీఆర్ జయంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో వెనుకబడి పోయిందని గుర్తించిన ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి తెలుగువాడి పవర్ ను దేశానికి చాటి చెప్పారన్నారు. ప్రతి పేదవాడికి కూడు గూడు గుడ్డ నినాదంతో అధికారంలోకి వచ్చి పేదవారిని ఆదుకున్నారని గుర్తు చేసుకున్నారు.మండల వ్యవస్థ ఆవిర్భావంతో ప్రభుత్వ పాలన ప్రజలకు చేరువైందని, గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయన్నారు. ఎన్ని జన్మలు ఊడిగం చేసిన ఎన్టీఆర్ రుణం తీర్చుకోలేమని కితాబు ఇచ్చారు.పులగయాల గోవిందా,గెంజి ఈశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా ఐదుగురికి గాయాలు



**కశింకోట, మే 28, మేజర్‌న్యూస్:** మండలంలోని వెదురుపతి గ్రామ సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఐదుగురు ప్రయాణికులకు గాయాలైనట్టు కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు చెప్పారు. వెదురుపర్తి నుండి అచ్యుతాపురం కూల్ పని నిమిత్తం ఆటోలో ప్రయాణిస్తుండగా వెదురుపతి సమీపంలో ఆటో బోల్తా పడిందని చెప్పారు. స్థానికులు తెలిపిన సంవత్సరం సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని గాయాలైన వారిని 108 వాహనంలోఅనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి వైద్యం నిమిత్తం తరలించారని చెప్పారు. అయితే ఈ ప్రమాదం లో ప్రాణ నష్టం జరగలేదు. అంతా సురక్షితంగా ఉన్నారని చెప్పారు. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంగా ఆటోవాహనం నడపడం వలన ప్రమాదం జరిగిందని చెప్పారు. ఎస్సై లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సినీ పరిశ్రమకు న్యాయం చేయడం కోసమే

### ఉప ముఖ్యమంత్రి పవన్ కృషి



**నర్సీపట్నం, మే 28, మేజర్‌న్యూస్:** సినీ పరిశ్రమకు అన్ని విధాలా న్యాయం చేయడానికే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. బుధ వారం నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సినీ పరిశ్రమ బాగుండాలని ఆలోచించే మొదటి వ్యక్తి పవన్ అన్నారు.ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై ఇష్టం వచ్చినట్టు వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. సినీ ఇండస్ట్రీ సమస్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించడం అనుచితమన్నారు. ఇలా మా నాయకుడిపై అనవసరంగా మాట్లాడితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిం చారు. పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి పంచాడ హరినాథ్, నాయకులు ఇన్నం రమణ, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైలును సందర్శించిన న్యాయమూర్తి షియాజ్ ఖాన్



**నర్సీపట్నం టౌన్, మే 28, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం సివిల్ జడ్జి ( సీనియర్ డివిజన్) పి షియాజ్ ఖాన్ బుధవారం నర్సీపట్నం సబ్ జైలును సందర్శించారు. సబ్ జైలులోని ఖైదీలతో ఆయన మాట్లాడి వారి సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. చేసిన తప్పు పునరావృతం కాకుండా వారి ప్రవర్తనలో మార్పు రావాలని సూచించారు. ఖైదీల భోజన సదుపాయాల గురించి ఆరా తీశారు. సబ్ జైల్లో రికార్డులను తనిఖీ చేశారు. కేసు వాదించడానికి లాయర్ ను పెట్టుకునే స్తోమత లేని వారు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కి తెలియజేస్తే ఉచితంగా లాయర్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సబ్ జైల్ సూపరింటెండెంట్ సన్యాసిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ యోగా అలవర్చుకోవాలి



**పాయకరావుపేట, మే 28, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరి జీవితంలో యోగా నిత్యకృత్యంలా అలవర్చుకోవాలని ఎంపీడీవో జయప్రకాశరావు తెలిపారు. యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ అతిధి గృహం వద్ద ప్రభుత్వ ఉద్యోగులచే యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మావతి, యోగా గురువు కేఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**మహా విశాఖ నగర పాలక సంస్థ**

రహదారి అభివృద్ధి ప్రణాళిక పై పౌరుల అభ్యంతరాలు / సూచనలు

**RC No. 02/2025/ACP-VIII** **Dt. 28-05-2025**

కమీషనర్, మహా విశాఖ నగర పాలక సంస్థ, విశాఖపట్నం వారు నాయుడుతోట జంక్షన్ నుండి పార్లుపాలెం జంక్షన్ (ఆంధ్ర సిమెంట్) రోడ్డు వరకు ప్రధాన రహదారికి అనుసంధానించే 100'-0" వెడల్పు గల రహదారి అభివృద్ధి ప్రణాళికను ఆమోదించియున్నారు. ప్రతిపాదిత రహదారి అభివృద్ధిని చూపుతూ రోడ్డు అభివృద్ధి ప్రణాళికను నిబంధనలు అనుసరించి ప్రతిపాదిత 100'-0" వెడల్పు గల రోడ్డు నాయుడుతోట జంక్షన్ నుండి పార్లుపాలెం జంక్షన్ (ఆంధ్ర సిమెంట్) రోడ్డు వరకు సర్వే నెం. 75, 76, 77 వేపగుంట గ్రామము, సర్వే నెం. 76 వెంకటపురం గ్రామము మరియు సర్వే నెం. 76 & 82 పార్లుపాలెం గ్రామము ఆమోదింపబడిన మాస్టర్ ప్లాన్-2041 నందు సదరు రోడ్డు 30 మీ.. జి.వి.యం.సి. జి.వో. ఎం. ఎస్. నెం.136, తేది. 08.11.2021 నందు ప్రతిపాదించి యున్నారు.

అందువల్ల, ప్రజలు తమ అభ్యంతరాలు / సూచనలు జి.వి.యం.సి.నందు సమర్పించి సమాచారము అందజేయవలసినదిగా కోరడమైనది. దీనికి సంబంధించి నాయుడుతోట జంక్షన్ నుండి పార్లుపాలెం జంక్షన్ (ఆంధ్ర సిమెంట్) రోడ్డు వరకు 2.60 కి.మీ పొడవుతో కలుపుతూ 100 అడుగుల వెడల్పు గల మాస్టర్ ప్లాన్ రహదారికి సంబంధించిన RDP పై ఆమోదానికి సంబంధించి GVMC ద్వారా ఈ నోటిఫికేషన్ వెలువడిన తేది నుండి 07 రోజులలోపు సూచనలు / అభ్యంతరములు మొదలగునవి లేనట్లయితే రహదారి అభివృద్ధి ప్రణాళిక RDP యొక్క ఆమోదము నిబంధనల ప్రకారము ప్రాసెస్ చేయబడుతుంది.

Sd/- కమీషనర్, జి.వి.యం.సి.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**విజయనగరం టౌన్ , మే 28, మేజర్ న్యూస్ :** పేదల అభ్యున్నతికి కృషి చేసిన స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కార్పొరేషన్ కార్యా లయం వద్ద వున్న ఎన్టీఆర్ విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి ఘ నంగా నివాళు లర్పించారు. ఈ సం దర్భంగా గురాన అయ్యలు మాట్లా డుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ వల్లే రాజకీయ చైతన్యం వచ్చిం దన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తు చేసుకున్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో కిలో బియ్యం రెండు రూపాయల పథకం తీసుకువచ్చారని కొనియాడారు. పేదలకు పక్కా ఇల్లు ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్‌దని, సంక్షేమ పథకాల ఆరాధ్యుడు నందమూరి తారక రాముడని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎంటి రాజేష్ , రంగూరి భరత్ , ఎమ్ .పవన్ కుమార్ , గొల్లపల్లి మహేష్ , వజ్రపు నవీన్ కుమార్,పృథ్వీ భార్గవ్, అభిలాష్, వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలురైతుల సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**బాడంగి, మే 28, మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఈనెల 28(నేడు) నుండి వచ్చేనెల 2వ తేదీ వరకు కౌలురైతుల సదస్సులు నిర్వహించడం జరుగుతుందని కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎం ఏ ఓ కే శిరీష అన్నారు బుధవారం ఆమె ఆధ్వర్యంలో రేజేరు, ఆనవరం రైతు సేవా కేంద్రాల్లో ఈ సదస్సులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె కౌలురైతులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు కౌలురైతులు తప్పనిసరిగా తమ గ్రామ రెవిన్యూ అధికారి ను సంప్రదించి కౌలు ఒప్పంద పత్రాన్ని పొందాలని ఆమె సూచించారు. కౌలుకార్డు కలిగిన రైతులకు భూ యజమానులతో పాటు అన్నదాత సుఖీభవ పథకంలో అర్హత లభించనుందని ఆమె వివరించారు. భూ యజమానులతో పాటు కౌలురైతులు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాల పరిధిలోకి వచ్చి రాయితీలు, ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో వరి మరియు పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులోకి వచ్చాయని, రైతులు సంబంధిత ఆర్.ఎస్.కె సిబ్బందిని సంప్రదించి బయోమెట్రిక్ విధానంలో రాయితీపై విత్తనాలు పొందవచ్చని సూచించారు. నవధాన్యాల సాగు వల్ల నేల సారం పెరిగి దిగుబడులు మెరుగవుతాయని, దీంతో రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమాల్లో ఆమెతోపాటు ఆర్.ఎస్.కె సిబ్బంది వి. సాయికుమార్, ప్రసాద్ పాల్గొని రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

## వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పతివాడ నియామకం



**నెల్లిమర్ల, మే 28, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణను వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ అధిష్టానం బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. అలాగే బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకునిగా కూడా కీలక బాధ్యతలు అప్పగించింది. సత్యనారాయణ తండ్రి పతివాడ అక్కునాయుడు గ్రామ సర్పంచ్ గా, నెల్లిమర్ల ఎంపీపీగా నాలుగు దశాబ్దాల పాటు సేవలందించారు. అలాగే సత్యనారాయణతో పాటు ఆయన వదిన పతివాడ రూప గ్రామ సర్పంచ్ లుగా గతంలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో తనకు కీలక బాధ్యతలు అప్పగించినందుకు అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు, జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావుకు, మాజీ ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. బొబ్బిలి నియోజకవర్గములో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పేదల అభ్యున్నతకి ఎన్టీఆర్ ఎనలేని కృషి



**నెల్లిమర్ల, 28, మేజర్ న్యూస్:** పేదల అభ్యున్నతికి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఎనలేని కృషిచేశారని విజయనగరం పార్లమెంటరీ టిడిపి మహిళ అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, జిల్లా సీనియర్ నాయ కులు సువ్వాడ రవిశేఖర్ పేర్కొ న్నారు. అన్నారు. నెల్లిమర్లలో బుధవారం ఎన్టీఆర్ జయంతి కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రామతీర్థం జంక్షన్ లోని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. వారు మాట్లా డుతూ ఎన్టీఆర్ పేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని చెప్పారు. పేదలకు కిలో రెండు రూపాయలకు బియ్యం పథకం, పక్కా ఇళ్ళు మంజూరు చేశారని తెలిపారు. సంక్షేమ పథకాల ఆరాధ్యుడు నందమూరి తారక రాముడని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, క్లస్టర్ ఇన్చార్జి అట్టాడ శ్రీధర్, రెడ్డి వేణు, నల్లం శ్రీనివాసరావు, కింతాడ కళావతి, గురాన చక్రీధర్, బయిరెడ్డి కల్యాణ్ చక్రవర్తి, పంచాది కిరణ్, చందక శంకరరావు, శ్రీహరి, చందక చిన్నంనాయుడు, కలిశెట్టి కన్నంనాయుడు పాల్గొన్నారు.

## రామతీర్థం దేవస్థానానికి హుండీల ఆదాయం రూ.29.76 లక్షలు



**నెల్లిమర్ల, మే 28, మేజర్ న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి దేవస్థానానికి హుండీల ద్వారా రూ.29. 76 లక్షలు ఆదాయం లభించింది. బుధవారం రామతీర్థంలో హుండీలు లెక్కించారు. మూడు నెలలు కాలానికి హుండీల ద్వారా ఈ ఆదాయం లభించినట్లు ఆలయ సహాయ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. హుండీల లెక్కింపును దేవదాయశాఖ ఇన్స్పెక్టర్ ఎన్ రాజకుమారి, చీపురుపల్లి కనకమహాలక్ష్మి ఆలయ ఈఓ బి శ్రీనువాసరావు పర్యవేక్షించారు. రామతీర్థం సచివాలయ సిబ్బంది, శ్రీవారి సేవా సంఘం సభ్యులు హుండీలను లెక్కించారు.




# కొప్పెర్ల గురుకుల విద్యాలయ విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసలు





**పూసపాటిరేగ, మే 28, మేజర్ న్యూస్:** మండలంలోని కొప్పెర్ల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఇటీవల జరిగిన పబ్లిక్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టర్ అంబేద్కర్ బుధవారం ఘనంగా సత్కరించారు. జిల్లాలో కుక్కర్లో గురుకుల విద్యాలయా నేను చెందిన పది పరీక్షల్లో బి వాసు 515 మార్కులతో ప్రతిభ కనబరిచాడు. అదే విధంగా ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో 911 మార్కులతో అత్యధిక మార్కుల సాధించిన జస్వంత్ ప్రతిభ కనబరిచాడు. వీరు ఇరువురిని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం కు పిలిపించి ప్రశంసా పత్రాలతో పాటు పురస్కారాలను కలెక్టర్ అంబేద్కర్ అందజేశారు. అదేవిధంగా గురుకుల విద్యాలయాన్ని క్రమశిక్షణగా తీర్చిదిద్దడంతోపాటు పరీక్షలకు కావలసిన మెటీరియల్ తో పాటు ప్రత్యేక తరగతులను అందించేందుకు కృషి చేసిన గురుకుల విద్యాలయ ప్రధాన ఆచార్యులు రఘురాం నాయుడు కూడా అభినందిస్తూ కలెక్టర్ అంబేద్కర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయకర్త ఎస్ రూపవతి కూడా పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు



**పూసపాటిరేగ, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:** కడప జిల్లాలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కలిసి టపాలనాయుడు నెల్లిమర్ల నియోజకవర్గం కలిసి ఎన్టీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ కలిసి తప్పులనాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ సంక్షేమ రారాజు అని, ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో ఎన్టీఆర్ తెలుగుజాతికి అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహంతి శంకరరావు, పతివాడ తమ్మి నాయుడు, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి ఆనందు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు చిత్రపటానికి రేషన్ డీలర్లు క్షీరాభిషేకం



**నెల్లిమర్ల, మే 28, మేజర్ న్యూస్:** సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు నెల్లిమర్ల మండలానికి చెందిన రేషన్ డీలర్లు స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలో బుధవారం క్షీరాభిషేకం చేశారు. వాహనాల ద్వారా రేషన్ పంపిణీ రద్దుచేసి, తిరిగి తమకే రేషన్ బాధ్యతలు అప్పగించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. డీలర్ల సంఘం అధ్యక్షులు మహంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమ సమస్యలను విన్నవించినా పరిష్కారం కాలేదన్నారు. వైసిపి ప్రభుత్వం రేషన్ డీలర్ల వ్యవస్థను నాశనం చేసిందన్నారు. అలాగే తాము ఆదాయ మార్గాలు కోల్పోయి ఇబ్బంది పడ్డామని చెప్పారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముత్యాల నాయుడు, ఉపాధ్యక్షులు దన్నాన శ్రీను, ఉపాధ్యక్షులు జగ్గయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు ఎన్డీఏ ప్రభుత్వం ఊరట

### కేంద్ర క్యాబినెట్ నిర్ణయం పట్ల అచ్చెన్నాయుడు హర్షం



**కోటబొమ్మాళి, మే 28, మేజర్‌న్యూస్:** 2025-2026 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి పలు పంటలకు రైతాంగం పండించిన పంటలకు మద్దతు ధరను పెంపునకు ఆమోద ముద్ర వేయటంతో దేశంలో రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం ఊరట కలిగించడంతో, కేంద్ర క్యాబినెట్ నిర్ణయం పట్ల అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. వరికి కొత్త మద్దతు ధరను ప్రకటిస్తూ కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోద ముద్ర వేయడంతో క్వింటాల్ వరిపై రూ. 69 కనీసం మద్దతు ధర రూ.2369 చేరుతుందని పేర్కొన్నారు. ఈ పెంపు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతోందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా వడ్డీ రాయితీని కూడా ప్రకటించడం సంతోషదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి రైతులు తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 17 కేంద్రాలలో అన్ని రకాల ఆధార్ సేవలు

### పోస్టల్ సూపరింటెండెంట్ వండాన హరిబాబు



**శ్రీకాకుళం, మే 28, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వం తపాలాశాఖ, UIDIA ఆధ్వర్యంలో శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ నందు ఈ క్రింద తెలిపిన 17 కేంద్రాలలో అన్ని రకాల ఆధార్ సేవలు అనగా టఅన్ని వయసుల వారికి కొత్త నమోదు, ఇతర సేవలు అనగా (పేరు, చిరునామా, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్, ఇమెయిల్ ఐడి) తదిరరములు యొక్క సవీకరణ, బయోమెట్రిక్ సమాచారం యొక్క నవీకరణ (ఫోటో, వేలిముద్రలు మరియు ఐరిస్ స్కాన్లు), పిల్లల తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్, డాక్యుమెంట్ అప్డేట్ (POI eT]jáTT POA)ఊ అందించబడుతున్నవనీ అందులో భాగంగా శ్రీకాకుళం, ఆమదాలవలస,టెక్కలి ప్రధాన తపాలా కార్యాలయాల్లో. రాజాం, పొందూరు, ఎస్ ఆర్ పురం, జే ఆర్ పురం (రణస్థలం), అరసవిల్లి, గార, హిరమండలం, కొత్తూరు, నరసన్నపేట, కోటబొమ్మాళి, కాశీబుగ్గ, పలాస, సొంపేట, మందస ఉప తపాలా కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయని, జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని శ్రీకాకుళం పోస్టల్ సూపరింటెండెంట్ వండాన హరిబాబు ఓ ప్రకటనలో తెలియజేసారు.

## ఎన్టీఆర్ కు నివాళులు అర్పించిన టెక్కలి ఆర్డీఓ




**టెక్కలి, మే 28, మేజర్‌న్యూస్:** ఆర్డిఓ కార్యాలయంలోఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నాయకుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పార్టీలకు అతీతంగా, కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా. ప్రజలకు సేవ చేసిన ఏకైక నాయకుడని అన్నారు.ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మీనాక్షి ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం



**శ్రీకాకుళం టౌన్, మే 28, మేజర్‌న్యూస్:** నగరంలోని మీనాక్షి ఆసుపత్రిలో అరుదైన మరియు అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్సను సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ గొండు గంగాధర్ రావు విజయవంతంగా నిర్వహించారు. 36 సంవత్సరాల యువకుడు చాలాకాలంగా ITP-immune thrombocytopenic purpura(చాలా తక్కువ ప్లేట్లెట్ కౌంట్‌తో కూడిన రుగ్మత)తో బాధపడుతున్నాడు. దీని కారణంగా అతనికి ప్లేహం (బల్ల) పెరిగి (సుమారు 50 సెం.మీ.) ఉదర భాగం మొత్తం వ్యాపించడంతో, అతనికి ప్లేట్లెట్ కౌంట్ ఇంకా తగ్గడం, రక్తం గడ్డకట్టే శక్తి నశించడం, రక్తహీనత, తెల్ల రక్తకణాలు తగ్గడం (వ్యాధినిరోధక శక్తి నశించడం), ఆహారం తీసుకోలేకపోవడం, ఎటువంటి తేలికపాటి పని కూడా చేసుకోలేకపోవడంతో ఆరోగ్యం బాగా క్షీణించి,మీనాక్షి ఆసుపత్రిని సంప్రదించాడు. అతడి పరీక్షలు నిర్వహించి, శస్త్ర చికిత్స అవసరం అని గుర్తించారు. శస్త్ర చికిత్స చేసే సమయంలో అతడికి కేవలం 7 గ్రాముల హిమోగ్లోబిన్ మరియు 16,000 ప్లేట్లెట్ కౌంట్ ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో రక్తం గడ్డకట్టే సామర్థ్యం చాలా తక్కువగా ఉండి, శస్త్ర చికిత్స సమయంలో ప్రాణాంతకమైన రక్తస్రావం జరిగే అవకాశం ఉంటుంది. శస్త్ర చికిత్సను అత్యంత నైపుణ్యంతో, ఎటువంటి రక్తస్రావం జరగకుండా, ప్లేహాన్ని విజయవంతంగా తొలగించడం జరిగింది. తొలగించిన ప్లేహం సుమారు 40 సెం.మీ. (కుచించిన తర్వాత), నాలుగు కిలోగ్రాములు ఉన్నట్లు గుర్తించారు. శస్త్ర చికిత్స అనంతరం పేషెంట్ చక్కగా కోలుకొని, 3.5 లక్షల ప్లేట్లెట్ కౌంట్‌తో ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యాడని తెలిపారు.

## మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా రామ్ కుమార్



**నరసన్నపేట, మే 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల వైయస్సార్సీపి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా కుప్పిలి రామ్ కుమార్ నియమితులయ్యారు. వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుండి ఈ మేరకు ఉత్తర్వులు విడుదలయ్యాయి. నరసన్నపేట పట్టణంలోని ఒక ప్రైవేట్ కళ్యాణ మండపంలో గురువారం పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు సోషల్ మీడియా కన్వీనర్లు, ఇతర కార్యవర్గ సభ్యులు పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించనున్నారు. తనకు పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తానని, వైయస్సార్సీపి పార్టీ అభివృద్ధికి, తన వంతు సేవలందిస్తానని కుప్పిలి రామ్ కుమార్ అన్నారు. పార్టీ ప్రజా ఉపయోగ సమాచారాన్ని ప్రజలకు అందించడంలోనూ, గత ప్రభుత్వ కాలంలో వైయస్సార్సీపి ప్రజలకు అందించిన వివిధ రకాల పథకాలు, సేవలను వివరించి ప్రజా మద్దతు కూడగడతామని రామ్ కుమార్ అన్నారు. ప్రజలలో వైఎస్ఆర్ పార్టీకి జగన్మోహన్ రెడ్డి నాయకత్వానికి అమోఘమైన విశ్వాసం ఉందని, నరసన్నపేట నియోజకవర్గంలో దాసన్న నాయకత్వన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో వైయస్సార్సీపి పార్టీ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని రామ్ కుమార్ అన్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న నేత చంద్రబాబు

### - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం, మే 28, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర సస్యశ్యామలంగా తీర్చిదిద్దెందుకు కంకణం కట్టుకున్న నేత నారా చంద్రబాబు నాయుడని, యువగలంతో పాదయాత్ర చేసి ప్రజల గుండెల్లో చిరస్మరణీయ నేతగా, బావినేతగా, కాబోయే ముఖ్యమంత్రి నారా.లోకేష్ అని, ఇదినా మాట కాదని, ప్రజల మాటగా, తెలుగుదేశం యావత్ నేతల మదిలో మాటని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు. శంకర్ మహానాడులో గళమెత్తారు. ఈ రోజు సాగునీటిల తీర్మానం చెయ్యటం హర్షణీయమని, సాగు నీటి పారుదల ప్రాజెక్టుల తీర్మానాన్ని ప్రతిపాదించిన తరువాత ఇంతటి మహానాడు సభలో నాకు బలపరిచే అవకాశం వచ్చింది ఇది మంచి శు భపరిణామం తీర్మానం ప్రవేశపెట్టినతరువాత నేను ఇంకెంతో ముందుకెళ్తానని, నిరంతరం ప్రజాసేవే లక్ష్యంగా అందరికీ అందుబాటులో ఉంటానని, ఉత్తరాంధ్ర సాగునీటి కోసం టీడీపీ ప్రభుత్వం పదకుండు వందల కోట్లు మంజూరుచేయనుందన్నారు. ప్రతీ ఎకరాకు సాగునీరు, ప్రతీ ఇంటికీ త్రాగు నీరు నినాదమే టీడీపీ ధ్యేయమన్నారు. ఉత్తరాంధ్రను సృజల సస్యశ్యామంగా తీర్చిదిద్దటమే ముందుకు సాగుతామన్నారు. దిగవంత నేత స్వర్గీయ నందమూరి తారక రామారావును స్మరించుకుంటూ, ఆయాన ఆశయాలను కొనసాగిస్తూ, ముఖ్యముగా క్రమశిక్షణా, కష్టప డేతత్వం, అకుంఠ దీక్షపరుడు నారా. చంద్రబాబు నాయుడు, యువగలం పాద యాత్రతో సత్తా



చాటి ప్రభుత్వం ఏర్పాటుకు ముఖ్యకారకులు నారా. లోకేష్ , రాష్ట్రంపై బాధ్యతతో సంక్షేమం, అభివృద్ధిపై అడుగులు వేశారన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తు ందని, అందుకు ఉదాహరణగా నేనేనన్నారు. ఒక సామాన్య కార్యకర్తగా నేను పనిచేశానని, నన్ను గుర్తించి శాసనసభ్యునిగా నిలబెట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, భావితరాలకు కాబోయే ముఖ్యమంత్రి నారా. లోకేష్ అని అన్నారు. ప్రతీ కార్యకర్త ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని, తప్పకుండా ప్రతీ కార్యకర్తకూ తగిన గుర్తింపు లభిస్తుందని, కార్యకర్తలే టీడీపీ బలమని, నా కార్యకర్తలే నా బలగామన్నారు. చివరిగా అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ గా, రైతుల పాలిట కల్పవల్లి టీడీపీ పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, అధికారబృందాలు, మంత్రులు, శాసన సభ్యులు, టీడీపీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యజమాని లేనప్పుడు దుకాణం లూటీ!

**– చంపేస్తామంటూ ఇంటి ఓనర్ బెదిరింపులు**

**– పోలీసుల్ని ఆశ్రయించిన బాధితుడు**




**విశాఖపట్నం, మే 28, మేజర్‌న్యూస్:** దుకాణ నిర్వాహకుడు అందుబాట్లో లేని సమయం చూసి ఇంటి యజమాని షాపును లూటీ చేసి, నగదు తస్కరించిన వైనం ఆలస్యంగా వెలుగు చూసింది. ఇదేం న్యాయమని ప్రశ్నించిన దుకాణ నిర్వాహకుడ్ని ఇంటి యజమానులు చంపేస్తామని బెదిరించంతో బాధితుడు టూటౌన్ పోలీసుల్ని ఆశ్రయించాడు. వివరాలిలా ఉన్నాయి. భానోజీనగర్‌కు చెందిన అంధవరపు స్వామి డాబాగార్డెన్స్‌లోని దిగుమర్తి మారుతీ కుమార్, జాహ్నవిల నుంచి 2017లో రెండస్తుల భవనాన్ని అద్దె నిమిత్తం తీసుకున్నాడు. 'లోటస్ టోయ్ వరల్డ్' పేరిట దుకాణం ఏర్పాటు చేసుకున్నాడు. అందుకు నెలకు రూ.30వేల అద్దె, రూ.2లక్షలు అడ్వాన్స్ అంటూ ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే భవన పునర్ నిర్మాణం పేరిట 2019లో మోడలింగ్ చేయగా అద్దె రూ.60వేలు, రూ.5లక్షల అడ్వాన్సు అంటూ మారుతీ దంపతులు డిమాండ్ చేశారు. ఆ తర్వాత కూడా క్రమేపీ అద్దె పెంచుతూ వచ్చారు. అలా ఇప్పటి వరకు నెలకు అద్దె రూ.72,600, అడ్వాన్సు సొమ్ము రూ.5లక్షల్కెంది. ఇదిలా ఉంటే ఎక్కడా లేని విధంగా తమకు నగదు రూపంలోనే అద్దె చెల్లించాలంటూ ఒత్తిడి చేయడంతో అంధవరపు స్వామి అలాగే చేశారు. ఈ క్రమంలో స్వామి మూడు నెలలుగా అద్దె చెల్లించలేకపోయాడు. అంతేకాకుండా భార్య అనారోగ్యం, ఇతర వ్యక్తిగత అవసరాల నిమిత్తం నెలన్నర పాటు ఇతర ప్రాంతానికి వెళ్లాల్సి వచ్చింది. అయితే గత మార్చిలో దిగుమర్తి మారుతీ కుమార్, జాహ్నవి తాను లేని సమయం చూసి దుకాణం బోర్డులు పీకేశారని, తాళాలు బద్దలుకొట్టి దుకాణంలోని రూ.20లక్షల స్టాకును మాయం చేసేశారని, క్యాష్ కౌంటర్‌లో ఉండాల్సిన నగదు రూ.1లక్ష కనిపించడం లేదని స్వామి పోలీసుల్ని ఆశ్రయించారు. భవనం నవీకరణ చేస్తున్నప్పుడల్లా సుమారు రూ.18లక్షల మేర ఫర్నిచర్ కోసం ఖర్చు చేశానంటూ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. తనకు జరిగిన అన్యాయం కోసం ప్రశ్నించగా మారుతీ కుమార్, జాహ్నవి తనను చంపేస్తామంటూ బెదిరించారని పోలీసుల ఎదుట బాధితుడు చెప్పాడు. కొన్నాళ్ల పాటు దుకాణం మూసేయాల్సి వచ్చింది కాబట్టి ఇబ్బందయిందని, అయినా తనవి అడ్వాన్స్ కింద వారి వద్ద రూ.5లక్షల సొమ్ము ఉన్నప్పటికీ రకరకాలుగా వేదించేవారని తెలియజేశాడు. పలుమార్లు చర్చలు జరిపినా ఫలితం లేకపోవడంతో పోలీసుల్ని ఆశ్రయించానని స్వామి తెలిపాడు. అయితే తమకు సరిగా అద్దె చెల్లించడం లేదని, అడుగుతుంటే పట్టించుకోలేదని ఆ ఇంటి యజమానులు చెప్పినట్టు పోలీసులు తెలిపారు. తాము కూడా న్యాయస్థానంలో పోరాడతామని వివరించారని తెల్సింది. బాధితుడిచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 23న కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ కె.సతీష్ తెలిపారు.

# 10వ వార్డు లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**ఆరిలోవ, మే 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10 వ వార్డు, రవీంద్ర నగర్, ఇందిరానగర్ ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి ని స్థానిక కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 10 వ వార్డు టిడిపి అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జి, మద్దిల రాజేష్, యూనిట్ ఇంచార్జ సిహెచ్ శ్రీనివాస్, బూత్ కన్వీనర్స్, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు

**– సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి**



**గాజువాక, మే 28, మేజర్‌న్యూస్:** కాంట్రాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మెకు సిపిఐ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి స్పష్టం చేసారు. బుధవారం ఉక్కు ప్రధాన పరిపాలన భవనం వద్ద ఆందోళన చేస్తున్న ఉక్కు కాంట్రాక్ట్ కార్మికులను ఉద్దేశించి జె.వి .సత్యనారాయణ మూర్తి మాట్లాడారు .ఉక్కు యాజమాన్యం అకారణంగా కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోనుంచి తొలగించడం సరైంది కాదన్నారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని గత 9 రోజులుగా కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ యాజమాన్యం లో చలనం లేక పోవడం దారుణమని అన్నారు . విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం శాశ్వత ఉద్యోగుల తో పాటు కాంట్రాక్ట్ కార్మికులు ఉద్యమం చేస్తున్నారని అన్నారు. ఉక్కు ఉత్పత్తి చేసేది యాజమాన్యం కాదని , కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ ఫలితమే నని అన్నారు . శాశ్వత ఉద్యోగులను తగ్గించి ,కాంట్రాక్ట్ కార్మికుల ను రిక్రూట్ చేసుకుంటున్నారని ,దీనికి కారణం తక్కువ వేతనాలు ఇస్తే సరిపోతుందని ఉక్కు యాజమాన్యం వ్యూహమని అన్నారు. ఉక్కు కర్మాగారం ఏర్పాటు కోసం నిర్వాసితులు తమ భూములను దారాదత్తం చేశారని, ఐనప్పటికీ నిర్వాసితులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వలేదని ఆరోపించారు . ఇంకా 8 వేల మంది నిర్వాసితులు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు . ఎన్నికల ముందు ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షిస్తామని ,నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీ నీ విస్మరించడం దుర్మార్గమన్నారు . ఉక్కు కీలక విభాగాల్లో ఉక్కు ఉత్పత్తి కోసం కృషి చేస్తున్న కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, రెండవ విడతలో మరి కొంత మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించాల నే ప్రయత్నాలను విరమించుకోవాలని , కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రజా ప్రతినిధుల ఇళ్ల ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ రహమాన్ , జిల్లా కార్యవర్గ సభ్యులు కసి రెడ్డి సత్యనారాయణ, ఎం. మన్మధ రావు , ఎన్ .నాగభూషణం పాల్గొన్నారు.

# తెలుగు వారి హృదయాల్లో ఆరాధ్య దైవంగా ఎన్టీఆర్



**గాజువాక, మే 28, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,దివంగత ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పాత గాజువాక తెదేపా కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించారు.కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.ఆ మహానుభావుడు స్థాపించిన టీడీపీ నేడు ప్రజల హృదయాల్లో నిలిచిందని అన్నారు.పేదవాడికి కూడు,గూడు,గుడ్డ అనే నినాదాన్ని తీసుకొచ్చిన ఎన్టీఆర్ ఆశయ స్ఫూర్తితో పార్టీ బలమైన శక్తిగా ఎదిగిందని ఎందరినో మహోన్నతులుగా తీర్చిదిద్దిందని తెలిపారు. చంద్రబాబు దార్శనికత,లోకేష్ సమయ స్ఫూర్తి రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయని చెప్పారు.కడప గడ్డ తెలుగుదేశం అడ్డ అనేలా మహానాడు వేదిక నిరూపించిందన్నారు .కార్యక్రమంలో ఐటీడీపీ నాయకురాలు కొత్తపల్లి ఉషారాణి,72 వ వార్డు సీనియర్ నాయకుడు సోంపల్లి మాధవరావు,యజ్ఞప్రియ,కొయిలాడ శంకరరావు,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అపోలో డాక్టర్ ఖాన్ కు అరుదైన గౌరవం



**ఆరిలోవ, మే 28, మేజర్‌న్యూస్:** ఈ ఏడాది సెప్టెంబర్ లో స్పెయిన్లోని మాడ్రిడ్ లో జరగనున్న ప్రతిష్టాత్మక (ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ఆర్థోపెడిక్ సర్జరీ, ట్రామాటాలజీ) ఆర్థోపెడిక్ వరల్డ్ కాంగ్రెస్లో ప్రొఫెసర్ , హెచ్. ఓ. డి. డాక్టర్ అబ్దుల్ ఖాన్ సమర్పించిన మూడు శాస్త్రీయ పరిశోధన కథనాలు ఆమోదించబడ్డాయి. ఆర్థోపెడిక్ వరల్డ్ కాంగ్రెస్లో ప్రెజెంటేషన్ కోసం మూడు శాస్త్రీయ కథనాలను ఆమోదించడం ఇక్కడ పనిచేస్తున్న వ్యక్తికి లభించిన అరుదైన గౌరవం. సీకట్ కాంగ్రెస్ సైంటిఫిక్ కమిటీ ఒక లేఖను పంపింది.శాస్త్రీయ కథనాలలో మన రాష్ట్రంలో మొదటిసారిగా డాక్టర్. అబ్దుల్ డి ఖాన్ చేసిన అరుదైన & వినూత్న శస్త్రచికిత్సలు ఉన్నాయి. వారిలో భుజం స్నాయువు చీలిక కోసం రీజినీటెన్ బయో ఇంప్లాంట్, మోకాలి పాక్షిక (యాంటీరియర్ క్రూసియేట్ లిగమెంట్) చీలిక కోసం (రేడియోఫ్రీక్వెన్సీ థర్మల్ ప్రింకేజ్) ఆర్థ్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు చేయించుకున్న రోగులు, మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్ కోసం (బోన్ మ్యారో ఆస్పిరేట్ కాన్సంట్రేట్) ఇంజెక్షన్లు చేయించుకున్న రోగులు ఉన్నారు.రోగులు బాగా కోలుకున్నారు. అదే రోజు డిశ్చార్జ్ అయ్యారు. రోగులు డాక్టర్. ఖాన్‌కు అపోలో యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలిపారు.

# 13 వ వార్డు పార్టీ కార్యాలయం వద్ద అన్నదానం

**– కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ**



**ఆరిలోవ, మే 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 102 వ జయంతి వేడుకలను తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు స్థానిక వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్ని దుర్గ దుర్గానగర్, రామకృష్ణాపురం శ్రీ కృష్ణాపురం,జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం కాలనీ ప్రాంతాలలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాల కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేశారు. ఆరిలోవ చివరి బస్ స్టాప్ సమీపంలో ఉన్న పార్టీ కార్యాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు తనయుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర, వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ 18 వ వార్డు కార్పొరేటర్ గొల్లగాని మంగవేణి పోలారావు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, సంజీవరావు నల్లని వరలక్ష్మి, అడ్డూరి వెంకటరమణ, రామకృష్ణ, రాధమ్మ,బిజెపి నాయకులు కోటేశ్వరరావు, సతీష్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలన జోనల్ కమిషనర్

**భీమునిపట్నం, మే 28, మేజర్‌న్యూస్:** జి.వి.ఎమ్.సి., జోన్-1, భీమిలి బీచ్ రోడ్డు లో నున్న నోవాటెల్ హోటల్ ఎదురుగా నున్న తీరప్రాంతము కోతకు గురి అయియున్నందున భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశముల మేరకు, జోన్-1 జోనల్ కమీషనరు అయిన వి. అయ్యప్ప నాయుడు, కార్యనిర్వహక ఇంజినీరు శ్రీరామ వెంకట వాసు సంయుక్తంగా పర్యవేక్షించి, తక్షణ చర్యగా ఆర్.సి.సి. కాంక్రీట్ క్యూబ్ లను తీరం వెంబడి వేయించారు.



# జీవీఎంసీ ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, మే 28, మేజర్ న్యూస్:** పేదవాడికి కూడు, గూడు కల్పించిన మహెూన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరపున మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించాలన్న ఆదేశాల మేరకు నేడు ఆయన చిత్రపటానికి జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్ వర్మ ఇతర అధికారులు, ఉద్యోగులుతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని ఘనంగా రాష్ట్ర పండుగగా నిర్వహించాలన్న ఆదేశాల మేరకు ఆయన జయంతిని జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. 1983లో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలములోనే ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన వెంటనే పేద ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత నందమూరి తారక రామారావుదేనని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవవలసిన అవసరం ఉందని అలాగే జీవీఎంసీ అధికారులు నగర ప్రజలకు కల్పించవలిసిన మౌళిక సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంధించి నగరాభివృద్ధికి కృషిచేసి ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు తేవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జీవీఎంసీ లో స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఆయన పేద ప్రజల అభ్యుదయానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, ఫైనాన్స్ అడ్వైజర్ మల్లికాంబ, డిపిఓ ఫణి రామ్, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వీఎంఆర్డీలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, మే 28, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతిని రాష్ట్ర పండుగగా జరపాలని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో ఆ మహానేతకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని, తెలుగు భాష ఖ్యాతిని దశ దిశలా వ్యాప్తి చెందేలా చేసిన వ్యక్తి అని అదేవిదంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన మహెూన్నత నేత అని, పేదలకు కిలో రెండు రూపాయలకే బియ్యం అమలు చేశారని, అందరికి ఇల్లు, మహిళలకు ఆస్తిలో సమాన వాటా కల్పించిన, సంక్షేమ పథకాలన్నీ ఆడవారి పేరుమీదే ఇవ్వాలన్న గొప్ప ఆదర్శవాదని కొనియాడారు. మహిళలకు రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకొన్న ప్రప్రథమ వ్యక్తని అన్నారు. ప్రాంతీయ పార్టీలను సంఘటితం చేసి ముందుకు నడిపిన వ్యక్తని పొగిడారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ రమేష్ , కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ప్రణాళికాధికారి శిల్పా, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, డీఎఫ్ఓ సుజాతా శివానీ, ఎస్టేట్ అధికారి దయానిధి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సచివాలయ స్థాయిలో

# యోగా శిక్షణ తరగతులు

### జేసీ మయూర్ అశోక్ సమీక్ష




**విశాఖపట్నం, మే 28, మేజర్ న్యూస్:** జూన్ 21న విశాఖ వేదికగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం నుంచి సచివాలయ స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. యోగా అసోసియేషన్ సభ్యులతో బుధవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన వివిధ అంశాలపై సమీక్షించారు. సచివాలయానికి తొమ్మిది మంది చొప్పున యోగా శిక్షణకు ఎంపిక చేశామని వారందరికీ మాస్టర్ ట్రైనర్ లు పక్కాగా శిక్షణ అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు రోజుల పాటు అనగా 29, 30, 31వ తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహించాలని, వారి ద్వారా సాధారణ పౌరులకు శిక్షణ అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అలాగే యోగాసనాలపై నిర్వహిస్తున్న పోటీలను పకడ్బందీగా జరిపించాలని చెప్పారు. ప్రముఖ పర్యాటక ప్రాంతం అయిన తొట్లకొండలో జూన్ 01న నిర్వహించనున్న యోగా ఈవెంట్ కు అధికారులు సన్నద్ధంగా ఉండాలని, పటిష్ట ఏర్పాట్లు చేయాలని జేసీ ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని పర్యాటక శాఖ అధికారులకు సూచించారు. యోగా అసోసియేషన్ సభ్యులు అక్కడ పాల్గొని సహాయ సహకారాలు అందించాలన్నారు. అలాగే జూన్ 08న పోర్ట్ స్టేడియంలో జరిగే సీనియర్ సిటిజన్ యోగా కార్యక్రమ నిర్వహణకు కూడా పక్కా ఏర్పాట్లు చేయాలని, పాల్గొనే వారిగి తగిన విధంగా శిక్షణ అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక శాఖ అధికారిణి జె. మాధవి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి జూన్ గ్యాలియట్, యోగా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# థియేటర్లపై అధికారుల ఆకస్మిక దాడులు

**(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)**

సినిమా థియేటర్లలో, మరియు ముఖ్యంగా మల్టీప్లెక్స్ లలో విపరీతమైన అక్రమాలు జరుగుతున్నాయని తెలిసినా, ఎప్పుడూ ఒక్క అధికారి కూడా వాటిని నియంత్రించేందుకు ప్రయత్నం చేయలేదు. వారి విధుల్లో భాగంగా మల్టీప్లెక్స్ లను ఎప్పుడు పరిశీలించిన పాపాన పోలేదు. సినిమా రంగ పెద్దల మధ్య ప్రారంభమైన రగడ థియేటర్లపై దాడులకు దారి తీసింది. మల్టీప్లెక్స్ ల ఆవిర్భావం నుంచి అడుగడుగునా ఆయా థియేటర్లలో అక్రమాలు జరుగుతున్నాయని తెలిసినా అధికారులు చర్యలకు ఉపక్రమించలేదు. అధిక ధరలకు టికెట్లు అమ్ముతున్నా, బహిరంగ మార్కెట్లో అత్యంత తక్కువ ధరకు లభించే పాప్ కార్న్ కూడా వందల రూపాయల్లో విక్రయిస్తున్న అధికారులకు పట్టలేదు. ఎట్టకేలకు రాష్ట్ర సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు బుధవారం తనిఖీలు ప్రారంభించారు. నగరంలోని పలు థియేటర్లలో తనిఖీలు నిర్వహించిన అధికారులు అక్కడి అపరిశుభ్రత, అధిక ధరలు చూసి తొలిసారిగా నివ్వెరపోయారు. నగరంలోని వరుణ్ ఐనాక్స్, సీఎంఆర్ మల్టీప్లెక్స్, సంగం శరత్ థియేటర్లతో పాటు గాజువాక, తదితర ప్రాంతాలలో పలు థియేటర్ల మీద దాడులు నిర్వహించి అక్కడ జరుగుతున్న మోసాలను, గమనించారు. మల్టీప్లెక్స్ లలో సాధారణ వాటర్ బాటిల్ 40 రూపాయలకు విక్రయించడాన్ని గమనించారు. అలాగే పాప్కార్న్ తోపాటు రెండు కూల్ డ్రింక్స్ ను 750 విక్రయించడానికి చూసి అధికారులు అవాక్కయ్యారు. ఈ సందర్భంగా ఒక అధికారి పాప్కార్న్ విక్రయించే వ్యక్తి వద్దకు వెళ్లి, 'ఇంత ధరకు అమ్ముతున్నావు..పాప్కార్న్ కు బదులు జీడిపప్పు వాడుతున్నావా? లేక ప్రత్యేక రుచి కోసం ఏమైనా పదార్థాలు వాడుతున్నావా ? అని ప్రశ్నించారు. థియేటర్లలో తినుబండారాలను కొనుగోలు చేసే ప్రేక్షకుల నుంచి బిల్లులు తీసుకుని వాటిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే మల్టీప్లెక్స్ లలో పార్కింగ్ ఫీజు గంటకు 15 రూపాయలు వసూలు చేస్తున్నారు. అలాగే కారుకు 50 రూపాయ లకు పైగా వసూలు చేస్తున్నారు. దీనిపై సినిమా థియేటర్ల నిర్వహకులను అధికారులు పిలిచి సినిమాకు టికెట్ కొనుగోలు చేసి వచ్చిన వారి నుంచి పార్కింగ్ ఫీజు ఎందుకు వసూలు చేస్తున్నారంటూ ప్రశ్నించారు. పార్కింగ్ ఫీజు వసూలు కోసం టోల్గేట్ ఎందుకు ఏర్పాటు చేశారు అంటూ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా గాజువాకలో ఎమ్మార్వో, ఆర్డీవోల ఆధ్వర్యంలో దాడులు జరిగాయి. ఈ సందర్భంగా థియేటర్లలో లోపాలను, ఆకస్మికంగా టిక్కెట్ ధరలను పెంచడం గుర్తించారు. కాగా మరి కొద్ది రోజులు ఈ దాడులు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. వీటన్నింటిపై సమగ్ర వివరాలను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు.

# అట్టహాసంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### బీచ్ రోడ్, కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమాల్లో నివాళులర్పించిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, మే 28, మేజర్ న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు బుధవారం జిల్లాలో అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో, పబ్లిక్ ప్రదేశాల్లో వేడుకలను జిల్లా యంత్రాంగం అధికారికంగా నిర్వహించింది. దీనిలో భాగంగా ఆర్కే బీచ్ లో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భాగస్వామ్యమై ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఇతర అధికారులు ఎన్టీఆర్ కు నివాళులర్పించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు సేవలను కొనియాడారు. ఆయన అత్యంత క్రమశిక్షణ కలిగి జీవితంలో ఉత్తమ స్థానాలకు చేరుకున్నారని, రాష్ట్ర ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ, కళా, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసి ఘన కీర్తిని సొంతం చేసుకున్నారన్నారు. అనేక పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో వైవిధ్యభరితమైన పాత్రలెన్నో పోషించి మెప్పించారని, రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలతో తెలుగు వారి హృదయాలలో శాశ్వతంగా, ఆరాధ్య దైవంగా నిలచిపోయారని పేర్కొన్నారు. 1994లో కిలో బియ్యం రెండు రూపాయలు, సంపూర్ణ మద్య నిషేధం, వంటి హామీలు ఇవ్వటమే కాకుండా ఆచరణలో పెట్టి ప్రజల హృదయాలను గెలుచుకున్నారన్నారు. ముప్పైమూడేళ్ళ తెర జీవితంలోను, పదమూడేళ్ళ రాజకీయ జీవితంలోను నాయకుడిగా వెలిగిన ఎన్టీఆర్ చిరస్మరణీయులని, ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన ఒక వ్యక్తి కాదు... శక్తి... మనందరికీ స్ఫూర్తి అని కలెక్టర్ అన్నారు.

# కారణజన్ముడు ఎన్టీఆర్: హేమలత



**మధురవాడ, మే 28, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలు ఐదవ వార్డు పరిధి పరదేశిపాలెం, వైయస్సార్ కాలనీలలో కార్పొరేటర్ మొల్లి హేమలత ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ విశ్వావిఖ్యాత నట సార్వభౌములు,తెలుగు ప్రజల గుండె చప్పుడు ఎన్టీఆర్ అని, తెలుగు ప్రజల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి, బడుగు బలహీన వర్గాల శ్రేయస్సే తన ధ్యేయంగా ప్రతీ పేదవాడు కూడు నీడ గుడ్డ కలిగి ఉండాలనే దృఢ నిశ్చయంతో శ్రామిక కర్షక బాగు కోసం వీటినే తెలుగుదేశం పార్టీ చిహ్నాలుగా పెట్టి తెలుగుదేశం పార్టీని స్థాపించారని, పార్టీ పెట్టిన తొమ్మిది నెలలకే అధికారంలోకి వచ్చి సంచలనమైన ప్రజాసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప మానవతా మూర్తి అన్న నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహాలకు పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రధాన కార్యదర్శి ఈగల రవికుమార్, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీను, వియ్యపు నాయుడు, సీనియర్ నాయకులు బోర అప్పల సూరిబాబు రెడ్డి, ఓలేటి శ్రావణ్, సూర్యచంద్రారెడ్డి, ఎర్రయ్య రెడ్డి, బొడ్డేపల్లి రంగారావు, కర్మోజి గోవిందరావు, వంక నూకరాజు,మోహన్, వెంకటరెడ్డి, అప్పల రెడ్డి, సురేష్, మదీనా, విష్ణు, గండి రామనాయుడు, ప్రమేళాదేవి, మిత్తన రమణమ్మ, వాసు, గీత, అన్నపూర్ణమ్మ, శ్రీనివాసరెడ్డి, నారాయణస్వామి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట ఐటిడిఏలో ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు



**సీతంపేట, మే 28, మేజర్ న్యూస్:** సీతంపేట ఐటిడిఏలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళారంగానికి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిడి అన్నదొర, పిహెచ్ఓ వెంకట గణేష్, ఏవో సునీల్, ఏఎంవో కోటిబాబు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోరి-గౌటివాడ గెడ్డపై బ్రిడ్జి నిర్మించాలి



**గుమ్మలక్ష్మీపురం, మే 28 (మేజర్ న్యూస్):** బోరి (బండిగూడ) -గౌటివాడ గడ్డపై బ్రిడ్జి నిర్మించి గిరిజన ప్రజలకు రవాణా సౌకర్యం అందు బాటులోకి తేవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన అన్నారు.గిరిజన సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో ఏజెన్సీ పర్యటన సందర్భంగా బోరి గౌటివాడ గడ్డపై ఉన్నకర్రల బ్రిడ్జిని సిపిఐ బృందం బుధ వారం పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక గౌటివాడ ప్రజలతో మాట్లాడారు.గౌటివాడ నుండి బోరి గ్రామం మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు స్థానిక యువత తలో కొంత డబ్బులు వేసుకొని చెక్కలు బ్రిడ్జి నిర్మించుకొని రాకపోకలు చేయడము చూస్తే, గిరిజన రవాణా సౌకర్యం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంగా కనబడుతున్నదన్నారు. గౌటివాడ గడ్డపై ఉన్న బ్రిడ్జిపై నిర్మాణం కై గత వైసిపి ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం నకు నిధులు మంజూరయ్యాయని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ నిధులు మరల వెనక్కి వెళ్ళాయని, కూటమి ప్రభుత్వం మంజూరు చేయడం కాలయాపన చేస్తుందని గిరిజన ప్రజలు వాపోతున్నారు. బోరి -గౌటివాడ గడ్డపై బ్రిడ్జి నిర్మించడం వలన మొత్తం ఏజెన్సీ లోపలికి మెయిన్ రోడ్డు వెళ్తూ అటు వెళ్తే అనేక గ్రామాలను కలుపుతూ పాలకొండ వరకు రూటు క్లియర్ అవుతుందని ఈ ప్రాంత గిరిజనులు కోరుతున్నారు. అనేకమైన పనులు కోసం రెవెన్యూ డివిజను కేంద్రమైన పాలకొండకు కార్యాలయాలకు పనులు నిమిత్తము వెళ్లే అవకాశాలుంటాయి కనుక కూటమి ప్రభుత్వము గడ్డపై బ్రిడ్జి నిర్మించే విధంగా స్థానిక కూటమి నాయకులు ప్రయత్నించాలని,అలాగే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా నాయకత్వము కృషి చేయాలని గ్రామ ప్రజలు సిపిఐ బృందం ముందు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, జిల్లా సమితి సభ్యులు సింగన్న, గుణమ్మ,కౌసల్య, మీనాక్షమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**గరుగుబిల్లి, మే 28, మేజర్ న్యూస్:** మండల పరిషత్ సర్వసభ్య సమా వేశము గురువారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహిం చనున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి వెల్లడించారు.మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధ వారం స్థానిక విలేకరులతో మాట్లా డారు.మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశం మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈమేరకు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంకు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు హాజరుకావాలని తెలిపారు.అదే విధముగా ఆయా శాఖల అధికారు లు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంకు విధిగా హాజరు కావా ల్సి ఉందని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత





**పార్వతీపురం, మే 28, మేజర్ న్యూస్ :** యోగతో మనస్సుకు ఉల్లాసం, మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని వెలుగు డి ఆర్ డి ఏపిడి యం. సుధారాణి పిలుపు నిచ్చారు. బుధవారం డిఆర్డిఏ కార్యాలయము నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు యోగేంద్ర కార్యక్రమం ర్యాలీ మానవహారం వెలుగు డిఆర్డిఏ నిర్వహించారు.ఈ ర్యాలీని పిడి డిఆర్డిఏ ఎం సుధారాణి ప్రారంభించారు.అక్కడినుండి జిల్లా కలెక్టర్ వరకు ర్యాలీ స్లొగన్స్ చెప్పుకుంటూ కలెక్టరేట్ కార్యాలయం చేరుకున్నాము ఇక్కడ మానవహారం లో పిడి డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధారాణి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుండి వచ్చే నెల 21వ తేదీ వరకు యోగేంద్ర మాసం జరుగుతుంది సంపూర్ణమైన ఆరోగ్యం కావాలంటే యోగా అనేది మన నిత్యజీవితంలో ఒక భాగంగా ఉండాలి దీనివలన అనేక ప్రయోజనాలు ఆరోగ్యము ఆహ్లాదము గా ఉండడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి మేడం ఎం సుధారాణి ఏపీ డి సత్య నాయుడు డిఆర్డిఏ డిపిఎమ్స్ ఏపీఎంస్ పార్వతీపురం మండలం స్టాఫ్ మహిళలు వివోఏలు సీసీలు ఇందులో పాల్గొన్నారు.




## ఘనంగా ఎన్టీఆర్ 102 జయంతి వేడుకలు





**పార్వతీపురం, మే 28, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రివర్యులు నందమూరి తారక రామారావు (ఎన్ టి ఆర్) 102వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా ఎన్ టి ఆర్ 102వ జయంతి వేడుకలను ప్రకటించిన సంగతి విదితమే. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జయంతి వేడుకలు జరిగాయి. జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, ఎన్ టి ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్ టి ఆర్ అన్నారు. తెలుగు వారి గొప్పతనాన్ని దశదిశల చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అన్నారు. తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తెలుగువారు "అన్నగారు" అని అభిమానంతో పిలుచుకొనే వారని చెప్పారు. అనేక పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో వైవిధ్య భరితమైన పాత్రలెన్నో పోషించి మెప్పించారని, రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలతో తెలుగు వారి హృదయాలలో ఆరాధ్య దైవంగా చిరస్థాయిగా నిలచిపోయారని వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అతని సమకాలికుల్లో అంతటి ప్రజానాయకుడు మరొకరు లేరంటే అతిశయోక్తి కాదు అన్నారు. స్త్రీలకు కూడా ఆస్తిలో వాటా ఉండాలని చట్టం తెచ్చిన ఘనత ఎన్ టి ఆర్ దని అన్నారు. రాష్ట్రంలో మండల వ్యవస్థ ఏర్పాటు చేసిన వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం అందించారని, మద్రాసులో అతను వుండగా తిరుపతి వెళ్ళిన తెలుగు యాత్రీకులు మద్రాసు వెళ్ళి అతన్ని దర్శించుకుని వచ్చే రోజులు కూడా ఉన్నాయని వివరించారు. ఆంధ్రుల ఆత్మగౌరవ పరిరక్షణ అనే ఒక ఉద్వేగభరితమైన అంశాన్ని తీసుకుని ప్రజల మనోభావాలను తీవ్రంగా ప్రభావితం చేశారని ఆయన చెప్పారు. హైదరాబాదు ట్యాంకు బండ్ గా పిలుచుకుంటున్న హుస్సేన్‌సాగర్ కట్టపై సుప్రసిద్ధులైన తెలుగు వారి విగ్రహాలను నెలకొల్పారని తెలిపారు. ముప్పైమూడేళ్ళ తెర జీవితంలోను, పదమూడేళ్ళ రాజకీయ జీవితంలోను నాయకుడిగా వెలిగిన ఎన్టీఆర్ చిరస్మరణీయుడన్నారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఎన్ టి ఆర్ జీవిత చరిత్రపై ఛాయా చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేసింది. కావ్య శ్రీ నృత్యశాల విద్యార్థులు శ్రావణి నేతృత్వంలో సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయులు బోనెల ప్రకాష్ బాబు అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి ధర్మచంద్రా రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా ఉద్యాన అధికారి బి శ్యామల, పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్ జయబాబు, జిల్లా అధికారులు, ఎన్ సి సి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యజీవితంలో యోగా భాగం కావాలి: పైడితల్లి



**గరుగుబిల్లి, మే 28, మేజర్ న్యూస్:** నిత్య జీవితంలో యోగ ఒక భాగం కావాలని యోగా చేయడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మండల పరిషత్తు అభివృద్ధి అధికారిని జి పైడితల్లి అన్నారు.మండల కేంద్రంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో యోగా మాసో త్సవాలలో భాగముగా యోగ యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నుంచి ఆయా వీధులలో ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదా యాలలో యోగా ప్రధానమైనదన్నారు. ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు. కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ఉల్లాసము ప్రసాద్నిత ఆరోగ్యం లభిస్తాయని పేర్కొన్నారు. మండల ఇన్చార్జి ఈ ఓ పి ఆర్ డి చింతల వెంకటకురిమి నాయుడు, మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల దీర్ఘకాలిక రోగాలకు చెక్ పెట్టొచ్చని పేర్కొన్నా రు.ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది చింతాడ ఉదయకుమారి, అంగన్వాడీ వర్కర్లు పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి, తదితరులు పాల్గొ న్నారు.


జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## వైయస్సార్ కాలనీలో తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలి



**పాలకొండ, మే 28, మేజర్ న్యూస్:** పట్టణంలో వైఎస్ఆర్సిపి పాలనలో పేదలకు ఇళ్ల స్థలాలు,ఇల్లు కట్టేసి ఇచ్చే సమయంలో లుంబూరు రోడ్ లో వ్యవసాయ భూములను సమీకరించి 1100 మందికి పైగా పేదలకు ప్లాట్లు కేటాయించగా మౌలిక సదుపాయాలు లేక ఇప్పటికీ కేవలం 45 ఇల్లవారు మాత్రం నివాసంఉంటున్నారు. వైయస్సార్ కాలనీలో మౌలిక సదుపాయాలైన రోడ్లు,మురికి కాలువలు లేక వస్తున్న వర్షాకాలం నేపథ్యంలో మెయిన్ రోడ్ నుండి వీధుల్లోకి వెళ్లాలంటే ఏ విష సర్పం కాటేస్తాదో తెలియని భయానిక పరిస్థితులు నెలకొన్నాయి.కొత్తగా ఏర్పడిన కాలనీ వల్ల మౌలిక సదుపాయాలు లేకపోవడంతో 1100 మంది నివాసులు ఉండాల్సిన దగ్గర కేవలం 45 కుటుంబాలు మాత్రమే ఉంటున్నారు.అంటే పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో తెలుసుకోగలము. ఈ నేపథ్యంలో కాలనీవాసులు పై సమస్యలను భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) నియోజకవర్గ కార్యదర్శి బుడితి అప్పలనాయుడు దృష్టికి తీసుకు రావడంతో ఈరోజు వర్షంలో పర్యటన చేయడం జరిగింది. పై సమస్యలను తక్షణమే నగర పంచాయతీ కమిషనర్ స్పందించి పనిచేయని లైట్లను తొలగించి వాటి స్థానంలో కొత్తవి లైట్లు వేయించాలని, ప్రధాన రోడ్లకు గుమ్ములు,గోతులు ఉన్నాయి.రెండు చక్రాల వాహనాలపై వీధివాసులు వెళ్లడానికి చాలా దుస్సాహసం చేయాల్సిందే.రాత్రుల విద్యుత్ బల్బులు పనిచేయక పోవడంతో వీధిలోకి రావడం కూడా చాలా కష్టంగా ఉందని అనేక ఇల్లు ఖాళీ స్థలాలుగా ఉండడంతో మనిషి ఎత్తుకు పైగా దర్భ గడ్డి,తుప్పలు డొంకలు బలిసి ఉండడంతో విష సఆర్పాలకు నిలయంగా ఉందని అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు పూర్తిగా అక్కడ లేకపోవడంతో బోర్లు వేసినప్పటికీ నీరు పడటం లేదు. కనుక వీలైనంత వేగంగా నీటి ట్యాంక్ నిర్మాణం పూర్తి చేసి త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పాలకొండ నగర పంచాయతీ చెత్తనంతటిని ఓని గ్రామానికి వెళ్లే మార్గం ప్రక్కనే ఉన్న చెరువులో పడేసారు. ఆ సందర్భంలో మూడు నెలల లోపల ఖాళీ చేస్తామని చెప్పినఇప్పటికి నేటికీ ఆ చెత్తను తొలగించుకోవడంతో ఆ చెత్తలో ఏర్పడిన మంటలు వల్ల కాలనీ వాసులకు ఊపిరాడని పరిస్థితి వస్తుందని కావున శాశ్వత డంపింగ్ యార్డ్ కి పాలకకూటమి ప్రభుత్వానికి మరోసారి సిపిఐ పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం,లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేయకతప్పదని తెలియజేసుకుంటున్నాం. పైసమస్యను తెలియజేస్తున్న కాలనీవాసులు బి.అరవింద్,పట్నాన తవిటిరాజు,వెంపలిరామారావు,లక్ష్మణ్, జగదీష్, సంతోష్, నడకుదురు భారతి,ఇప్పిలిరాజు,నాగమ్మ,లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రపై శిక్షణ



**సీతానగరం మే 28 మేజర్ న్యూస్:** సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో యోగాంధ్రపై శిక్షణా కార్యక్రమం రెండో రోజు లో భాగంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది శిక్షణలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం అన్ని సచివాలయాల్లోనూ జరిగేటట్లు వచ్చేనెల 21న జరగబోయే యాగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయ ఉద్యోగి ఈ కార్యక్రమం పై నిర్లక్ష్యం వహించకూడదని ఎంపీడీవో ఎంఎస్ ఎల్ ప్రసాద్ అన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పి ఉషారాణి కేకే కుమార్ వర్మ తో పాటు మండల స్థాయి అధికారులు వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ కు అప్రమత్తమైన విద్యుత్ శాఖ అధికారులు



**గరుగుబిల్లి, మే 28, మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా భారీ వర్షాలుతో పాటు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేప థ్యంలో విద్యుత్ శాఖకు సంబం ధించి అప్రమత్తంగా ఉన్నామని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాసనాయుడు తెలిపారు. తుపాన్ కారణంగా మండల పరిధిలోని ఆయా గ్రామా ల్లో పరిశీలించిన అనంతరం మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.తుఫాన్ కారణంగా గాలులు వీచే అవకాశం ఉన్నందున ఏ గ్రామంలోనైనా విద్యుత్ స్తంభాలు, విరిగిన, వైర్లుతెగిన, తక్షణమే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించడంతో పాటు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే గ్రామస్థాయి విద్యుత్ శాఖ అధికారులకు తెలియ జేశామన్నారు.తుఫాన్ కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నా మన్నారు. విద్యుత్తు స్తంభాలను సిద్ధంగా ఉంచామన్నారు. ఏగ్రామం లోనైనా విద్యుత్ వైర్లు తెగితే తక్షణమే సమాచారం అందించాలని ఏ ఈ శ్రీనువాసనాయుడు కోరారు.

## పంచాయతీలో పరిశుభ్రంగా ఉంచకపోతే నోటీసులు



**గుమ్మలక్ష్మీపురం, మే 28 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం పంచాయతీ పరిధిలో పరిశుభ్రంగా ఉంచాలని లేనిపక్షంలో సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నోటీసులు అందజేస్తామని సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ జి.సందీప్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న పలువురు వ్యాపారస్తులకు నోటీసులను అందజేశారు.కాంప్లెక్స్ పరిసర ప్రాంతంలో ఉన్న బడ్డీ షాపులు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచకపోవడంతో పంచాయతీ వారు నోటీసులు అందజేశారు.నోటీస్ అందజేసిన తరువాత కూడా చెత్త వేసే చర్యలకు పాల్పడితే వారిపై పంచాయతీ కార్యాలయం వారు కఠిన చర్యలు తీసుకోబడుననీ అన్నారు. మరియు పంచాయతీ నుంచి పొందుతున్న సేవలను నిలిపివేయబడతాయని అన్నారు. ఈ నోటీస్ పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు వీఆర్వో భాస్కర రావు మరియు పంచాయతీ డిజిటల్ అసిస్టెంట్ సందీప్ అందజేశారు.

## బొబ్బిలి పట్టణంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**బొబ్బిలి, మే 28, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను బుధ వారం ఘనంగా నిర్వహిం చారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే ఆర్. వీ. ఎస్. కే. కే. రంగారావు (బేబీ నాయన) ఆదేశాలు మేరకు బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు శ్రీ గెంబలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ గేదెల శశి భూషణరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు రోగులకు పళ్ళు, ప్రోటీన్ పౌడర్ లను పంపిణీ చేశారు. అలాగే,అన్న క్యాంటీన్ లో మధ్యాహ్నం పేదలకు ఉచితంగా భోజనం ఏర్పాటు చేసి టీడీపీ శ్రేణులు స్వయంగా వడ్డించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రౌతు రామమూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.వస్థ మామూళ్ల మత్తులో నిద్ర పోతుండటంతో హెూటల్ వ్యాపారం ఇక్కడ ఇష్టారాజ్యంగా మారింది.ఇక నైనా తహసిల్దార్,పౌర సరఫరాధికారులు,పోలీస్,మండల పరిషత్,పశు సంవర్ధక శాఖలు సమన్వయంతో హెూటళ్ల పై నిఘా ఉంచి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా ఎన్టిఆర్ జయంతి వేడుకలు



**గరుగుబిల్లి, మే 28, మేజర్ న్యూస్:** విశ్వవిఖ్యాత నట సార్వభౌమ తెలు గుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారకరామారావు 102 వ జయంతి వేడుకలను అరకు పార్ల మెంటు అధికార ప్రతినిధి ద్వారపు రెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈమేరకు తోటపల్లి ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ సమీపం లోని ఎన్ టి రామారావు విగ్రహంకు ద్వారపురెడ్డి సత్తిబాబుతో పాటు, మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మ, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరానికి గౌరవానికి ప్రతీక నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. తెలుగువారి గొప్పతనాన్ని దశదిశలా చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి ఎన్టీ రామారావు అని తెలిపారు.అనేక పౌరాణిక జానపద సాంఘిక చిత్రాల లో వైవిధ్య భరితమైన పాత్రలు ఎన్నో పోషించి మెప్పించారని రాముడు, కృష్ణుడు, వంటి పౌరాణిక పాత్రలతో తెలుగువారి హృదయాలలో ఆరాధ్య దైవముగా చిరస్థాయిగా నిలిచి పోయారని వివరించారు. మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మ మాట్లాడుతూ తెలుగు జాతికి తెలుగు భాషకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహెూన్నత వ్యక్తి ఎన్.టి. రామారావు అని తెలిపారు.మహి ళలకు ఆస్తిలో సమాన వాటా ఉండా లని చట్టం తెచ్చిన ఘనత ఎన్ టి రామారావు అని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బంక పల్లి రామారావు, అక్కేన నారాయణ రావు, అభిమానులు గుడ్ల దశరథ రావు,తదితర నాయకులు,పాల్గొ న్నారు.

## రైతులకు డబ్బులు ఎగ్గొట్టి జీడిపిక్కల వ్యాపారి పరార్



**గుమ్మలక్ష్మీపురం, మే 28 (మేజర్ న్యూస్):** గిరిజన రైతుల వద్ద నుంచి అటవీ ఉత్పత్తుల కొనుగోలు చేసి డబ్బులు చెల్లించకుండా ఓ వ్యాపారి పరారీ అయిన సంఘటన ఏజెన్సీలో చోటుచేసుకుంది. మండలం లోని ఎల్విన్ పేట గ్రామానికి చెందిన వ్యాపారి గోపాలశెట్టి రవి జీడి పిక్కలు, ధాన్యం, మిగతా అటవీ ఉత్పత్తులు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసి కోట్లాది రూపాయలు వ్యాపారం చేసేవారు. ఈ ఏడాది కూడా గిరిజనులు నుంచి అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేసి డబ్బులు చెల్లించకుండా జాప్యం చేశారు. తమ డబ్బులు కోసం నాలుగు రోజులుగా రైతులు వ్యాపారి ఇంటికి వచ్చి చూడగా తాళం వేసి ఉండడంతో, మొబైల్ స్విచ్ ఆఫ్ చేయడంతో చివరకు ఏం చేసేది లేక షాపుకు,ఇంటికి తాళం వేశారు. సుమారు రూ.2 నుండి 3 రూ.కోట్లు వరకు ఎగొట్టి పరారీలో ఉండడం వలన జీడి రైతులు, గిరిజన నాయకులు షాపుకు, ఇంటికి తాళాలు వేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**బొబ్బిలి, మే 28: మేజర్ న్యూస్:** ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం పట్టణం ఇండియన్ బ్యాంక్ దరిలో ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి శ్రీకాకుళం వెళు న్న ఆర్టీసీ బస్సు ఢీ కొనడం తో సీతానగరం మండలం ఆర్ వెంకంపేట చెందిన తాపీ మేస్త్రి మడిపిల్లి శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు శ్రీను తాపీ మేస్త్రి పని చేస్తున్నారు. మృతుడుకి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రమాద సంఘటనపై పట్టణ సిఐ సతీష్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ లు దర్యాప్తు చేస్తూ ప్రమాదాని కారణమైన ఆర్టీసీ బస్సును మోటార్ సైకిల్ ను పోలీస్ స్టేషన్ తరలించారు.

# సమన్వయంతో ఇప్పల పోలమాంబ జాతరను విజయవంతం చేయాలి: కలెక్టర్







**పార్వతీపురం మే 28, మేజర్ న్యూస్ :** పార్వతీపురంలో జూన్ 1,2,3 తేదీల్లో నిర్వహించే ఇప్పల పోలమాంబ జాతరను సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేసారు. జాతర నిర్వహణపై సంబంధిత అధికారులతో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతర కమిటీ, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పల పోలమాంబ జాతరకు పెద్దఎత్తున భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. జాతర జరిగే మూడు రోజులూ ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు చోటుచేసుకోకుండా, సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జాతరకు విచ్చేసే భక్తులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పన ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అన్నారు. ఇతర జిల్లాల నుంచి భక్తులు రానున్న నేపథ్యంలో అందుకు తగినట్లుగా ఆర్.టి.సీ బస్సులను నడపాలని తెలిపారు. పురపాలక సంఘం, విద్యుత్, పోలీస్, రెవిన్యూ, పంచాయితీరాజ్, ఇతర శాఖల అధికారులు నిత్యం పర్యవేక్షిస్తుండాలని సూచించారు. అనుకోని సంఘటనలు ఏర్పడితే తక్షణమే స్పందించేలా క్విక్ రెస్పాన్స్ టీములను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. జాతరకు వచ్చే బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల పార్కింగ్ కొరకు గుర్తించిన స్థలాలను సిద్ధం చేసుకోవాలని, సిరిమాను తిరిగే ప్రాంతాలతో పాటు అన్ని ముఖ్య ప్రాంతాల్లో గట్టి పోలీసు బందోబస్తుతో పాటు రోప్ పార్టీలను సంసిద్ధం చేయాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భక్తులందరూ ఒకే ప్రాంతంలో గుమిగూడకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాడుబడిన గృహాల వద్ద, భవనాలకు దగ్గరగా ఉన్న విద్యుత్ తీగలు వద్ద ప్రజలు ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే భక్తులకు తాగునీటి సదుపాయం, అందుబాటులో ఉన్న మరుగుదొడ్లతో పాటు గుర్తించిన ప్రాంతాల్లో అదనంగా తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా పలు ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటుచేసి చల్లని తాగునీరు, మజ్జిగ వంటి వాటిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లోఓల్టేజీ సమస్య తలెత్తకుండా అవసరమైన ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటుచేయాలని, సిరిమాను తిరిగే సమయంలో విద్యుత్ ను నిలిపివేయాలని ఆయన ఆదేశించారు. జాతరలో పారిశుధ్యం ప్రధానమని, పరిశుభ్ర వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వృథా అయిన ఆహార పదార్థాలు, వ్యర్థాలను ప్రజలు రహదారులపై పారబోయరాదని ఆయన కోరారు. అవసరం మేరకు డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వాటిలో మాత్రమే వేయాలని ఆయన సూచించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని, అంబులెన్సులు, మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అగ్ని మాపక వాహనం సిద్ధంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి టి.కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు, పోలీస్ అధికారులు, కమిటీ సభ్యులు బెలగాం జయబాబు, రమణ, అధికారులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# పాలకొండ సబ్ కలెక్టర్ ఆఫీసు వద్ద రైతు ధర్నా



**పాలకొండ, మే 28,, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలకొండ స్థానిక శ్రీ కోట దుర్గమ్మ గుడి నుండి సభ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా నిర్వహించారు. . ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. కృష్ణమూర్తి , ఉపాధ్యక్షులు బంటు దాసు పాలకొండ మండలం పొట్లి మాజీ సర్పంచి బెజ్జిపురం లక్ష్యుమ్ నాయుడు ,అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు తదితరులు మాట్లాడుతూ తోటపల్లి ఎడమ కాలువ ద్వారా సాగునీరు పాలకొండ ,వీరఘట్టం జిఎం వలస, బూర్జ మండలాల్లో దాదాపు 50 గ్రామాల పరిధిలో తోటపల్లి ప్రాజెక్టు ఆయకట్టు వేలాది ఎకరాల భూమికి గత 12 సంవత్సరాలుగా సాగునీరు అందడం లేదని ,ఎడమ కాలువ ఆధునీకరణ పనుల కోసం ప్రభుత్వం 193 కోట్లు కేటాయించిందని ,ఖర్చు చేసింది 23 కోట్లేఅని, 37 కిలోమీటర్లుపొడవులో ఉన్న కాలువలో సుమారు 11 కిలోమీటర్లు వరకే సిమెంటు లైనింగ్ చేశారని ,మిగతా పని ఎన్నేళ్ళకు చేస్తారని ప్రశ్నించారు? పెద్ద బుడ్డి వద్ద సైఫాన్ పాడై దశాబ్దాలుగా దాటింది. ఇంతవరకు దాని రిపేర్ చేయలేదు ఇది తీవ్రమైన సమస్య అందువల్ల అక్కడనుండి క్రిందికి నీరు రావడంలేదని అన్నారు. ప్రాజెక్టు షెటర్లు పాడయింది. షట్టర్లు వంగి పోవడంతో నీరు వృధా పోతుంది అది బాగు చేయడం లేదని రైతుల పట్ల ఇంత నిర్లక్ష్యం సహించరానిదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువల ఆధునీకరణకు నిర్వాసితులు పునరావసం కోసం 2025, 26 బడ్జెట్లో 590 కోట్లు నిధులు కేటాయించమని అడగ్గా ప్రభుత్వం కేటాయించిన 47 కోట్లు ఉద్యోగుల జీతాలకే సరిపోదుఅని మరి పని ఎలా జరుగుతుందని? రైతులు ఆందోళన చెందుతున్నారని, ఖరీఫ్ సీజన్ కి సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టుటకు సభకలెక్టరు సమక్షంలో జాయింట్ సమావేశం జరపాలని డిమాండ్ చేశారు.సీఐటీయూ సీనియర్ నాయకులు ఎం .తిరుపతిరావు,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దావాల రమణ రావు మాట్లాడుతూ తోటపల్లి ఎడమ కాలువ సాగునీరు అందే వరకు ఐక్య పోరాటాలు ఉధృతం చేయాలని, ఎడమ కాలువ ఆయకట్టు రైతులు ఆందోళనకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తుందని రైతు, కార్మిక వర్గం ఐక్య పోరాటాలకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కారేపు చిట్టిబాబు,గోనుమంతుల సోమశేఖర్,ఎద్దు బోయిన సింహాద్రి,గంగుల శ్రీనివాసరావు, మునికోటి శంకర్ రావు,గుంటుపల్లి కృష్ణ ,పడాల రామచంద్రరావు,వావిల పల్లి హరిబాబు,లోలుగ నారాయణ రావు, కె.చిట్టినాయుడు, బొత్స సూర్యనారాయణ,గుమ్మడి పాపినాయుడు, పి.రామినాయుడు, పామోటి శంకర్రావు బలివాడ కృష్ణ, వన్జీరాపు రామకృష్ణ ,కాసిన విశ్వనాథం,అలజంగి నారాయణరావు,కె.నారాయణరావు, పి, పారి నాయుడు,ఎం.రంగారావు పలు గ్రామాల నుండి ఆయకట్టు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .దీనికి మద్దతుగా రైస్ మిల్ వర్కర్స్ యూనియన్,కోటదుర్గ మార్కెట్ కళాసి యూనియన్ ,ఆటో యూనియన్ నాయకులు,గిరిజన సంఘం ,వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కడుపు నొప్పి భరించలేక వివాహిత మృతి



**పాచిపెంట, మే 28, మేజర్ న్యూస్ :** మండలంలో గల మోసూరు గ్రామానికి చెందిన వివాహిత కడుపునొప్పి భరించలేక మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానిక పోలీసుల వివరాలు ప్రకారం హెూసూరు గ్రామానికి చెందిన ఆమిటి రాము తండ్రి వెంకయ్యకు ఒక కొడుకు మనోజ్ డిగ్రీ చదువుతున్నాడు, రెండవ కుమార్తె అయినటువంటి ఆమిటి వేళాంగిణి ఐటిఐ ఒకేషనల్ కోర్సు సాలూరులో చదువుతూ మధ్యలో మానివేసింది. వేలంగిని పుష్పవతి అయినప్పుడు నుండి రుతుక్రమం సమయంలో తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ ఉండేదని, ఈ విషయమై వేలంగని వైద్యం తీసుకోవడం జరుగుతుందని, ఇలా ఉండగా గత నెల ఏప్రిల్ లో 3వ తేదీన భీమవరం పట్టణానికి చెందిన నిమ్మాది బుజ్జి అను వ్యక్తితో వివాహం చేయడం జరిగినది. అనంతరం వారు అన్యోన్యంగా ఉండేవారు, వాళ్ళిద్దరి మధ్య ఎటువంటి గొడవలు కూడా లేవు. నేటికీ మూడు రోజుల క్రితం వేలంగిణి మరియు తన భర్త బుజ్జి తో కలసి భీమవరం నుండి మోసురు వచ్చినారు. అనంతరం వేలంగణి భర్త నిన్నటి దినము భీమవరం వెళ్లిపోగా, వేలంగణి తన కన్నావారి ఇంటి వద్దనే ఉండిపోయింది. ఈ దినం అనగా 28వ తేదీన ఉదయం సుమారు 8.00 గంటలు సమయంలో ఆమిటి వేలంగిని, 18 సంవ", తీవ్రమైన కడుపునొప్పి తో బాధపడుతూ సదరు కడుపు నొప్పి తట్టుకోలేక ఇంట్లో గల సీలింగ్ ఫ్యాన్ కి ఉరి వేసుకొని చనిపోయింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాచిపెంట పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పార్వతీపురంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**పార్వతీపురం, మే 28, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలను మన్యం జిల్లా పార్వతీపురంలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆదేశాలతో బుధవారం ఉదయం పాత బస్టాండ్ కూడలిలో గల స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఎన్టీఆర్ అమర్ రహే తెలుగుదేశం జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసిన టిడిపి శ్రేణులు స్వర్గీయ ఎన్టీ రామారావు సమాజానికి అందించిన సేవలను ప్రస్తుతించారు. వెనుకబడిన తరగతులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి 43 ఏళ్ల క్రితమే ఎన్టీఆర్ పునాదివేశారని, ఆ తర్వాత చంద్రబాబు వాటిని పటిష్టం చేస్తూ వస్తున్నారని వెల్లడించారు కిలో రెండు రూపాయలు బియ్యం పథకం, ఆస్తిలో మహిళలకు సమాన వాటా వంటి పథకాలు నభూతో న భవిష్యత్తు అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గుమ్మలక్ష్మీపురంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**గుమ్మలక్ష్మీపురం, మే 28, (మేజర్ న్యూస్):** విశ్వవిఖ్యాత నటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 102 వ జయంతి వేడుకలను బుధవారం గుమ్మ లక్ష్మీపురంలో ఘనంగా నిర్వహించారు. అరకు పార్ల మెంటు అధికార ప్రతినిధి ద్వారపు రెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ఆంధ్రుల ఆత్మ గౌరవానికి ప్రతీక నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. తెలుగువారి గొప్పతనాన్ని దశదిశలా చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి ఎన్టీ రామారావు అని తెలిపారు. అనేక పౌరాణిక జానపద సాంఘిక చిత్రాల లో వైవిధ్య భరితమైన పాత్రలు ఎన్నో పోషించి మెప్పించారని రాముడు, కృష్ణుడు, వంటి పౌరాణిక పాత్రలతో తెలుగువారి హృదయాలలో ఆరాధ్య దైవముగా చిరస్థాయిగా నిలిచి పోయారని వివరించారు. తెలుగు జాతికి తెలుగు భాషకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహెూన్నత వ్యక్తి ఎన్.టి. రామారావు అని తెలిపారు. మహిళలకు ఆస్తిలో సమాన వాటా ఉండాలని చట్టం తెచ్చిన ఘనత ఎన్ టి రామారావు అని తెలిపారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుజాతి గర్వపడేలా తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల వ్యవధిలో అధికారం చేపట్టి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి గొప్ప ప్రజానాయకుడిగా పేరుగాంచిన మహా వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంవికేడి ప్రసాద్, ఏ.జగన్నాధ రావు, మహేశ్వర చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ రేంజ్ పరిధిలోని జిల్లాల ఎస్పీలు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్




**పార్వతీపురం, మే 28, మేజర్ న్యూస్ :** విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, రేంజ్ పరిధిలోని జిల్లాల ఎస్పీలు ఇతర పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార(వర్చ్యుల్ విధానంలో) సమీక్ష సమావేశంను మే 28న నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వర్చువల్ విధానంలో పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,తో పాటుగా పాలకొండ డిఎస్పీ రాంబాబు, డిసిఆర్బి సిఐ ఆదాం పాల్గొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని నిరోధించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, నిందితుల అరెస్టు, నేరాలు పునరావృతం చేసే వారిపై ఆస్తుల జప్తు, పెండింగ్ నాన్ బెయలబుల్ వారెంట్స్, డీ–అడిక్షన్ కార్యక్రమాలపై రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా అధికారులతో సమగ్రంగా చర్చించారు.గంజాయి కేసుల్లో తప్పించుకుని తిరుగుతున్న నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని, అదేవిధంగా గంజాయి కేసులో ఉన్న వారిపై ఎన్.బి.డబ్ల్యు లను ఎగ్జిక్యూట్ చేయాలని ఆదేశించారు. నాన్ బెయలబుల్ వారెంట్స్ అములు చేయుట కొరకు ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేయాలని, వారికీ అమలు చేసేవిధానం,ఇతర రాష్ట్రాల లోని వ్యక్తుల మీద గంజాయి కేసుల లలో పెండింగ్లో ఉన్న అమలు వంటి వాటిపై ప్రత్యేఖ కార్యచరణ ద్వార అములుచేసే విధివిధానాలపై చర్చించారు. తరుచూ అలవాటు పడి గంజాయి రవాణా,వినియోగం నేరాలు పునరావృతం చేసే వారిపై ప్రత్యేఖ ద్రుష్టి సారించాలని, గంజాయి కేసుల్లో తప్పించుకుని తిరుగుతున్న నిందితులను త్వరిగతిన అరెస్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, తక్షణమే చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణాలో లబ్ధిదారులుగా ఉన్న వ్యక్తుల ఆస్తులను గుర్తించి త్వరితగతిన జప్తు చేయాలని ఆదేశించారు.ఈ కేసుల్లో ఉన్న నిందితులను తక్షణమే గుర్తించి డిటెయిన్ చేయాలని సూచించారు.గంజాయి వినియోగదారులను గుర్తించి, వారికి కౌన్సెలింగ్ చేపట్టే విధంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రజల సహకారంతో సమగ్ర సమాచారం సేకరించాలని తెలిపారు. ఇప్పటికే ఉన్న చెక్ పోస్టులలో కొత్త చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిరంతరం చేపట్టాలన్నారు. సీసీటీవీలు, డ్రోన్ల ద్వారా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి గంజాయి సాగు, అక్రమ రవాణా అడ్డుకట్ట వేస్తూ త్వరితగతిన కేసులను ఛేదిస్తూ పురోభివృద్ధి సాదించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, పాలకొండ డిఎస్పీ రాంబాబు, డిసిఆర్బి సిఐ ఆదాం, ఇతర జిల్లాల పోలీసు ఉన్నతాదికారులు అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన ఏజెన్సీ గ్రామాల్లో ఐక్య సమితి సదస్సు



**రామభద్రపురం, మే 28, మేజర్ న్యూస్:** ఎనీ బరువు గ్రామములో ఆదివాసి ఐక్య కార్యచరణ సమితి ద్వారా గిరిజన అవగాహన సదస్సు ఏర్పాటు వేయడం జరిగింది . ఈ సందర్భంగా జేఏసీ జాయింట్ సెక్రెటరీ దు క్క సీతారాం మాట్లాడుతూ గిరిజన హక్కులకై సాధించి వరకు పోరాటం చేయాలని ఈ సమావేశం ద్వారా చెప్పడం జరిగింది అలాగే రాంబద్రపురం మండలం ఏజెన్సీ గ్రామాలును తీర్మానం చేసి ఏజెన్సీ గ్రామాలుగా ఏర్పాటు చేయాలి టీఏసి చైర్మన్ మరియు సభ్యులు తీర్మానం చేసే వరకు పోరాడుతామని ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడటం జరిగింది అలాగే ఏజెన్సీలో ఉన్నటువంటి గిరిజన కార్పొరేషన్ అయితే నే గిరిజన స్కూల్ అయితేనని గిరిజన నిరుద్యోగులు చేత ఉద్యోగాలు భర్తీ చేయాలని చెప్పడం జరిగింది. ఎనబోరువలో గ్రామంలో పీహెచ్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. జేఏసీ జాయింట్ సెక్రెటరీ దుక్క సీతారాం ఈ కార్యక్రమంలో భాగంగా 13 గ్రామాలకు సంబంధించి గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## నగరంలోని థియేటర్లలో జాయింట్ కలెక్టర్ తనిఖీలు



**విజయనగరం బ్యూరో, మే 28 , మేజర్ న్యూస్:** నగరంలోని పలు థియేటర్లలో జిల్లా అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జాయింట్ కలెక్టర్, ఆర్.డి.ఓ. స్థాయి అధికారులు ఈ దాడుల్లో పాల్గొని ఆయా థియేటర్లను ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహిస్తున్నదీ లేనిదీ, ప్రభుత్వ నిబంధనల మేరకు ఆయా థియేటర్లలో ప్రేక్షకులకు తగిన వసతులు కల్పిస్తున్నదీ లేనిదీ ఆరా తీశారు. జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ మధ్యాహ్నం 1.30 ప్రాంతంలో రైల్వేస్టేషన్ రోడ్డులో వున్న లీలామహల్ థియేటర్ ను తనిఖీ చేశారు. థియేటర్‌లోని బాల్కనీకి వెళ్లి సీటింగ్‌ను, లైటింగ్ ఇతర అంశాలను పరిశీలించారు. థియేటర్‌లో అగ్నిప్రమాదాల నుంచి రక్షణ కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఫైర్ ఫైటింగ్ పరికరాలను తగినంతగా ఏర్పాటు చేశారా లేదా అనే అంశాన్ని తనిఖీ చేశారు. క్యాంటీన్ వద్దకు వెళ్లి అక్కడ స్టాల్ లో వున్న తినుబండారాలు పరిశీలించి వాటి ధరలు, నాణ్యతపై ఆరా తీశారు. టిక్కెట్ కౌంటర్‌ను పరిశీలించి కౌంటర్ ద్వారా ప్రేక్షకులకు అసలు ధరలకే టిక్కెట్లు విక్రయిస్తున్నారా లేదా అనే అంశాలను తెలుసుకున్నారు. థియేటర్లలో మరుగుదొడ్ల నిర్వహణపై కూడా ఆరా తీశారు. థియేటర్ లో పారిశుధ్య నిర్వహణ ఇంకా మెరుగుపడాల్సి వుందని యాజమాన్య ప్రతినిధులకు స్పష్టంచేశారు. థియేటర్‌లో ప్రేక్షకులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించామని, ప్రభుత్వం నిర్దేశించిన మేరకు ఆయా థియేటర్లలో వసతులు వున్నదీ లేనిదీ తాము గమనించిన అంశాలతో నివేదిక అందించనున్నట్టు జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ చెప్పారు. ఆహార పదార్థాలను నాణ్యత మేరకు విక్రయిస్తున్నదీ లేనిదీ పరిశీలించామని, ఆహార ప్యాకెట్లపై వినియోగపు తేదీల ముద్రణ తదితర అంశాలు పరిశీలించామని పేర్కొన్నారు. ఇక్కడి థియేటర్‌లో దాదాపుగా అన్ని అంశాలు నిర్దేశిత నిబంధనల మేరకు వున్నట్టు కనుగొన్నామని చెప్పారు. ఇన్ ఛార్జి ఆర్.డి.ఓ. సవరమ్మ, ఇన్‌చార్జి తహశీల్దార్ స్వర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**బొబ్బిలి, మే 28, మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణం తారకరామ కాలనీ లో నందమూరి తారక రామారావు జయంతి ని బుధవారం అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బొబ్బిలి పట్టణ సీనియర్ నందమూరి తారక రామారావు అభిమానులు తారక రామ కాలనీ నందు అన్నగారి వీరాభిమాని కీ శే రెడ్డి స్వామి నాయుడు జ్ఞాపకార్ధం ప్రతష్టించిన నందమూరి విగ్రహానకి పూమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెంపలి భాస్కరరావు, కనకమహేష్ పట్నాయిక్, పెంట మోహనరావు మాష్టారు, తూముల శ్రీను, పుప్పాలా వెంకటరావు, దాసరి శ్రీనివాస్, చీమల ప్రసాద్, చీమల అచ్యుత, మడక అప్పారావు, బూర్లి రవణ, నూకరాజు, శ్రీను, అభిమాని ఫౌండేషన్ ఛైర్మెన్ రెడ్డి రాజగోపాల నాయుడు తరులు పాల్గొన్నారు.

## యోగాతో శారీరక మానసికోల్లాసం



**బాడంగి, మే 28, మేజర్ న్యూస్:** యోగాతో శారీరక మానసికోల్లాసం పొందవచ్చునని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు బుధవారం ఆయన ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 6:30 నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిన్న ట్రైనింగ్ ప్రోగ్రామ్ కి కొనసాగింపుగా ఈరోజు మండల పరిషత్ కార్యాలయంలోని రెండు మీటింగ్ హాల్ ల నందు మూడు బ్యాచ్ లుగా విభజించి నిర్వహించారు దీనిలో 174 మంది టి ఓ టి లు కూడా పూర్తిస్థాయిలో పాల్గొన్నారు ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా తడాసనం, భుజంగాసనం, పద్మాసనం,త్రికోణాసనం, కాకాసనము,కూర్మాసనం,తో పాటుగా సూర్య నమస్కారాలు.. టీఓటిలకు ఎంఓటిల ద్వారా బోధించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ యోగా శిక్షణ కార్యక్రమం ఇంకా మూడు రోజుల వరుసగా కొనసాగుతుందని ఆయన అన్నారు పలువురుతో కలిసి యోగాసనాలను ఆయన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాసనాలు చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యమని మానసిక ప్రశాంతత ఉంటుందని కావున నిత్యజీవితంలో యోగ ఒక భాగం కావాలని ఆయన సూచించారు.

## ఇంటి పన్నుల పెంపు సర్వే ద్వారా 1500 కోట్లు ఆస్తి పన్ను బాదుడుకు సిద్ధమైన కూటమి ప్రభుత్వం: సిపిఎం




**బొబ్బిలి,మే 28, మేజర్ న్యూస్:** ఇంటి పన్ను పెంపు కోసం రాష్ట్రంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వే ద్వారా 1500 కోట్లు ప్రజలపై భారం వేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధమైందని సిపిఎం పార్టీ బొబ్బిలి పట్టణ కన్వీనర్ పి. శంకర్రావు సిఐటియు ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పన్నుల పెంపు కోసం రాష్ట్రంలోని 123 కార్పొరేషన్లు, మున్సిపాలిటీలో నిర్వహించే సర్వేను చట్ట విరుద్ధమైన ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ఏప్రిల్ నుంచి పెంచాలనుకున్న 15% పన్ను తగ్గించాలని అనధికార కట్టడాల పేరుతో పేద మధ్యతరగతి ప్రజల ఇళ్లపై 25% నుంచి 100% వరకు పెనాల్టీలు విధింపు నిబంధనలను ఆపాలని కోరారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో రాష్ట్ర ప్రజలపై 15,485 కోట్లు విద్యుత్ బాదుడుతో పాటు పెంచబోయే 1500 వందల కోట్లు ఆస్తి పన్నులు భారాలపై 27 నుంచి జరుగుతున్న మహానాడులో ప్రజలపై భారాలు పడకుండా రద్దు చేస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ ఒత్తిడి మేరకు గత వైసిపి ప్రభుత్వ దారిలోనే టిడిపి కూటమి ప్రభుత్వం ప్రయాణిస్తూ అటు విద్యుత్ చార్జీలతో పాటు ఇటు ఇంటి పన్నులు బాదుడుకు పూను కుందని విమర్శించారు. వచ్చే జూన్ నాటికి పన్నులు పెంచి వసూలు చేయకపోతే కమిషనర్లదే బాధ్యత అంటూ మున్సిపల్ శాఖ మంత్రి ఇప్పటికే హుకుం జారీ చేశారని అన్నారు. పన్నులు భారాలకు వ్యతిరేకంగా పట్టణ ప్రజలను కలుపుకొని ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తీసుకువచ్చి ఆందోళన ఉదృతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ సింగిరెడ్డి గోపాల్ పార్టీ సభ్యులు జి శంకర్రావు బి వెంకటరమణ రామలక్ష్మి పాల్గొన్నారు.

## 76వ వార్డులో అన్న ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



**పెద గంట్యాడ, మే 28, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, అన్న నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు బుధవారం 76వ వార్డు లో ఘనంగా నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఈ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ జన్మదిన పురస్కరించుకొని కడపలో మహానాడు నిర్వహించడం తెలుగుజాతికి గర్వకారణం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని, తెలుగుదేశం పార్టీ పేద మధ్యతరగతి కుటుంబ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. నేడు తెలుగుదేశం పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడేలా మరిన్ని సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పీత రమణ, జిత్తుక రాజు, బొడ్డు సత్యారావు, వెల్లంకి శివరాం ప్రసాద్, కోన వెంకట్రావు వియ్యపు వెంకన్న, శ్రీధర్, జోగు నాయుడు, రమేష్, నారాయణ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామారావుకు ఘన నివాళిం



**గాజువాక, మే 28, మేజర్‌న్యూస్:** సిపిఐ పార్టీ సభ్యుడు ,గాజువాక మార్కెట్ చిల్లర వర్తకుల సంఘం అధ్యక్షులు ఎం. రామారావు ఆకస్మిక మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. రామారావు సంతాప సభ బుధవారం గాజువాక లో జరిగింది . సంతాప సభ కు జె.వి.సత్యనారాయణ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై రామారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాజువాక మార్కెట్ అభివృద్ధి తో పాటు చిల్లర వర్తకుల సంక్షేమం కోసం కృషి చేశారని కొనియాడారు.ఆయన ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. గాజువాక మార్కెట్ ను ప్రైవేట్ వ్యక్తుల నుంచి కాపాడి కార్పొరేషన్ మెయింటెయిన్ చేసేవిధంగా కృషి చేసిన వ్యక్తి రామారావు అని అన్నారు. మార్కెట్ వ్యాపారులు అంతా ఐక్యంగా ఉండి మార్కెట్ లో కనీస సౌకర్యాలు అమలు అయ్యే విధంగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు . ఆడారి సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఏ.జె.స్టాలిన్ , జిల్లా కార్యదర్శి షేక్ రహమాన్ , జిల్లా కార్యవర్గ సభ్యులు కసి రెడ్డి సత్యనారాయణ, ఎం.మన్మధ రావు , ఎన్. నాగభూషణం , కె.వనజాక్షి , జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్ ,కె.అచ్యుత రావు, పి. పద్మ,టి.సాంబ మూర్తి , మార్కెట్ కమిటీ ప్రతినిధులు కర్రి వేంకటేశ్వర రావు, విల్లూరి శ్రీను , పప్పు అప్పారావు,ఈశ్వరరావు ,ఎస్. సుగుణ పాల్గొన్నారు.

## ఈపీడీసీఎల్ లో ఎన్ టి ఆర్ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, మే 28, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం శ్రీ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతమ్మధారలోని కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో ఎన్ టి ఆర్ చిత్రపటానికి ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్లు డి చంద్రం, టి వనజ, టి వి సూర్య ప్రకాష్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు బి రామచంద్రప్రసాద్, డి సుమన్ కళ్యాణి, జె శ్రీనివాసరావు, బి అశోక్ కుమార్, పి శ్రీనివాస్, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 73 వ వార్డులో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**గాజువాక, మే 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 73వ వార్డు టీడీపీ కార్యాలయంలో దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు వార్డు క్లస్టర్ ఇంచార్జి బలగ బాలు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందు వార్డు సీనియర్ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది వార్డు సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ లాంటియుగ పురుషుడు మన తెలుగు నేల మీద జన్మించడం మన తెలుగువారి అదృష్టం అనీ తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.వార్డు క్లస్టర్ ఇంచార్జి బాలు నాయుడు మాట్లాడుతూ నేటి ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలకు అధ్యుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అనీ పేర్కొన్నారు. వార్డు క్లస్టర్ ఇంచార్జి బాలు నాయుడు వార్డు వైస్ ప్రెసిడెంట్ కూరాందాస్ కృష్ణ సీనియర్ నాయకులు పీర్ బాబా,అజయ్ కుమార్, మొల్లి ప్రకాష్, పచ్చికోరు అప్పారావు,నాగిరెడ్డి నర్సింగారావు,మేడిశెట్టి వెంకటరావు,కరణం కనకరావు, నూకరాజు,దున్న లక్ష్మీనారాయణ,పెత్తకంశెట్టి రమణ, లోకేశ్వరరావు,పోలాకి మహేష్, పంపన శ్రీను బగ్గు రాజారావు,మద్దన లక్ష్మీనారాయణ,సోమి నాయుడు,కొలగాని శ్రీను,తీగల నెహ్రు,బాబ్జి మహిళ నాయకులు రాణి, జ్యోతి, ప్రమీల, సత్యాప్రియ, ఈశ్వరి, సంతోషి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిట్ట సురేష్ ఆధ్వర్యంలో ఎన్. టి. ఆర్.జయంతోత్సవాలు



**భీమునిపట్నం, మే 28, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నవరస నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు తగరపువలస జివిఎంసి 1వ వార్డులో క్లస్టర్ ఇంచార్జ్ పిట్ట సురేష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల ప్రోత్సాహంతో ఘనంగా నిర్వహించారు. రాజవీధిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచడం జరిగింది. తదనంతరం స్థానిక లైబ్రరీ రోడ్ లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ లో రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ గొప్పతనాన్ని, తెలుగువారి ఆత్మగౌరవం కాపాడటం కోసం ఆయన కృషి, సేవలు కోసం సీనియర్ నాయకులు దొంతల పైడిరాజు, కోసూరి రాంబాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నర్వ రామారావు, ఎన్నింటి వెంకటరమణ, దండి వెంకటేష్, కొప్పల కృష్ణ, సరగడ నర్సింగరావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 102 జయంతి వేడుకలు

**భీమునిపట్నం, మే 28, మేజర్‌న్యూస్:** స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి 102 వ జయంతి సందర్భంగా తగరపువలస మరియు బ్యాంక్ కాలనీలో గల విగ్ర హాలకు 2వ వార్డు కార్పొరేటరు శ్రీమతి గాడు చిన్నికుమారిలక్ష్మి ఆద్వర్యంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు బడిగంటి నీలకంఠం, పిట్ట వెంకటరావు,చేట్లరమణ నాయ కులు, చిల్లా అప్పల రెడ్డి, చేట్ల గురుమూర్తి, దుక్కకృష్ణ, అక్రమాని అవి నాష్,బర్ల వెంకట సూర్య నారాయణ,బర్ల రాయలు బడిగంటి మహేశ్, ముగడ



సురేష్, ,నమ్మి అప్పలరాజు,బోయి లక్మనరావు, కోల గోపి, సీరం రాంబాబు, ఎ. కన్నా ,వి. రాజు, షేక్ ఇస్మాయిల్, ఎ. రాజు,జీరు ఈశ్వర రావు, బోర ఆనంద్, దుక్కరాజేశ్ సూరిబాబు,వి. శివ, బి. సాయి,టి. మనోజ్, మహిళలు రీక్కసత్య, అక్రమానిదుర్గ,మరియు తెలుగుదేశం కార్యక ర్తలు, తదితరులు హాజరై పూలమాలలు,కేకు కటింగు చేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**భీమునిపట్నం, మే 28, మేజర్ న్యూస్:** స్థానిక ఎస్. వి. ఎల్.ఎన్. ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నందమూరి తారక రామారావు జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి.సురేఖ మాట్లాడుతూ ఎన్టీఆర్ అసాధారణ జీవితం, దూరదృష్టి కలిగిన నాయకత్వం, కళాత్మక ప్రతిభతో ఆంధ్రప్రదేశ్ పై చెరగని ముద్ర వేశారని ఈ సందర్భంగా కొనియాడారు. ఆంధ్రప్రదేశ్లో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు నందమూరి తారక రామారావు జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించడం శుభదాయకమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ బి. ప్రసాద్ రావు, ఎక్డమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి సహదేవుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్, అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫార్ములా 1 అధికారికి భాగస్వామిగా పెప్సికో ఎనర్జీ డ్రింక్ అయిన స్టింగ్ ఎనర్జీ

**విశాఖపట్నం, మే 28, మేజర్‌న్యూస్:** పెప్సికో విద్యుదీకరణ ఎనర్జీ డ్రింక్ అయిన స్టింగ్ ఎనర్జీ ఆర్ దాని అధికారిక ఎనర్జీ డ్రింక్ భాగస్వామిగా ఫార్ములా 1 ఆర్ యొక్క వేగవంతమైన ప్రపంచంలోకి అధికారికంగా ప్రవేశించింది. అధికారిక బహిర్గతం ముందే ప్రామాణికమైన అభిమానుల ఉత్సుకతతో ప్రేరేపించబడిన ఈ అధికారిక భాగస్వామ్యం, వైరల్ ధ్వని-ఆధారిత క్షణంగా ప్రారంభమైంది మరియు అప్పటి నుండి డైనమిక్ సహకారంగా ఎదిగింది-ట్రాక్ నుండి ప్రపంచవ్యాప్తంగా స్క్రీన్‌ల వరకు రేసింగ్. ఫార్ములా 1 వంటి క్రీడలో, అభిమానులు ప్రతి వివరాలను నిమగ్నం చేస్తారు, స్టింగ్ ఎనర్జీ అనుభవం యొక్క అత్యంత ఐకానిక్ మరియు విసెరల్ ఎలిమెంట్‌లోకి ప్రవేశిస్తుంది. ప్రపంచ ప్రఖ్యాత డీ జే మరియు నిర్మాత అర్మిన్ వాన్ బ్యూరెన్ ఆశ్చర్యకరమైన ఆవిష్కరణను ఆవిష్కరించే వీడియోను పోస్ట్ చేశారు. ఎఫ్ 1 ఇంజిన్ యొక్క గర్జన ద్వారా ప్రతిధ్వనించే "స్టింగ్గ్" శబ్దం. రేసు రికార్డింగ్ నుండి ఆడియో పొరలను వేరుచేస్తున్నప్పుడు, అర్మిన్ ఇంజిన్ యొక్క పిచ్ మరియు సోనిక్ తన సంగీతంలో సోనిక్ బిల్డ్‌ల మధ్య అసాధారణమైన పోలికను గమనించాడు. అభిమానులు, సృష్టికర్తలు మరియు ఎఫ్ 1 చిహ్నాలు కూడా సంభాషణలో చేరడంతో ఈ పోస్ట్ ప్రపంచ ఉత్సుకతను రేకెత్తించింది. మరియు దానితో, స్టింగ్ శక్తి వెలువడింది. ఫార్ములా 1 లో సుపరిచితమైన ముఖంగా కాదు, కానీ బోల్డ్ కొత్త శక్తిగా దాని ముద్ర వేయడానికి సిద్ధంగా ఉంది.ఫార్ములా 1 లెజెండ్ జెన్సన్ బటన్ మరియు 2025 ఎఫ్ 2 మొనాకో గ్రాండ్ ప్రిక్స్ విజేత కుష్ మెయినీ, ఉత్సాహపూరితమైన ప్రతిచర్యలతో ఈ క్షణాన్ని విస్తరించారు – స్టింగ్ ఎనర్జీ మరియు ఫార్ములా 1 యొక్క గర్జన మధ్య సోనిక్ కనెక్షన్ ద్వారా ఆకర్షించబడిందివారి ప్రమేయం చాలా మంది యాదృచ్ఛికంగా కొట్టిపారేసిన దానికి విశ్వసనీయతను జోడించింది, ఇది చాలా ఉద్దేశపూర్వకంగా ఉందని చూపిస్తుంది.

ఎటువంటి అధికారిక ప్రకటన లేదా స్పష్టమైన బ్రాండింగ్ లేకుండా, ప్రజలు నిశ్శబ్దంగా ఆశ్చర్యపోతున్నారని ప్రపంచ ప్రఖ్యాత డీ జే రికార్డ్ నిర్మాత, అర్మిన్ వాన్ బ్యూరెన్ అన్నారు.

## పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటానికి 240రోజులు




**అక్కయ్యపాలెం, మే 28, మేజర్‌న్యూస్:** పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ అపాలని 240వ రోజు నిరసన దీక్షలో సిఐటియు ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ మాట్లాడుతూ గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ టెండర్ కి ఎవరి రాకపోయినా మరలా మరలా వాయిదాలు వేస్తూ కొత్త టెండర్ వేస్తూ ఎలాగైనా ప్రైవేట్ పరం చేయాలని చూడడం దుర్మార్గం. పోర్ట్ దగ్గర ఉన్న సోంత నిధులతో అభివృద్ధి చేయాలి హాస్పిటల్ ప్రైవేటీకరణ పై రాష్ట్ర లో ఉన్న టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం కూడా స్పందించాలి. హాస్పిటల్ ప్రైవేటీకరణ అనైతికమని, హాస్పిటల్ అభివృద్ధి కార్మికుల కృషితోనే సాధ్యమైందని, సుమారు 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రైవేట్ వారికి అప్పగించడం అనర్థమని తెలిపారు. విశాఖపట్నం పోర్టు విశాఖ అభివృద్ధికి కీలకమని, ప్రతీ ఏటా మున్సిపాలిటీకి సగటున 65 కోట్ల రూపాయలు పన్నులు కడుతున్న పోర్టును ప్రైవేట్ వారికి ఇచ్చి ధారాదాతత్వం చేయడం అభివృద్ధికి అడ్డుగా నిలుస్తుందని అన్నారు. పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్లు, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ, ప్రైవేటీకరణపై తీసుకున్న నిర్ణయం అన్యాయమని, ఈ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ కొనసాగితే, కార్మికులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే సత్యనారాయణ, కె.ఎస్ కుమార్, సిహెచ్ త్రినాథ్ రావు, వీఎన్ మూర్తి,రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**పద్మనాభం, మే 28, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. మండలంలో కొంతమంది ముఖ్య నాయకులు కడప జిల్లాలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి హాజరు కాగా, మండలంలోని వివిధ పంచాయతీల నుంచి గ్రామాలు నుంచి వచ్చిన టిడిపి కార్యకర్తలు నాయకులు ఎన్టీఆర్ అభిమానులు పద్మనాభం మండలంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం,భారతదేశంలోనే ఆదర్శవంతమైన పరిపాలన అందించిన ఏకైక నాయకుడు స్వర్గీయ ఎన్టీ రామారావు అని కొనియాడారు. సంక్షేమం అభివృద్ధి ఫలాలను ప్రతి పేదవాడికి అందించిన వ్యక్తని, కిలో రెండు రూపాయలకే బియ్యం, పేదవాడికి భూమి, తదితర సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీ రామారావు అని వారు తెలియజేశారు. అనంతరం జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ, ఆయన పేరుని ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అందరికి అందివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు కె వి సత్యనారాయణ, కృష్ణాపురం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మీ నాయుడు, కృష్ణాపురం సర్పంచ్ మొకర లక్ష్మి భవాని, పెంట సర్పంచ్ పావని,మండలంలోని టిడిపి నాయకులు మొకర అన్నమయ్య, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కంటుబోతు సుమంత్ నాయుడు,సుంకర పైడినాయుడు కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవ లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**ఆరిలోవ, మే 28, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌమ నందమూరి తారక రామారావు జయంతి ని విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, వార్డు అధ్యక్షులు పొత్రకొండ ధర్మారావు ఆదేశాలు మేరకు ఆరిలోవ సెక్టర్ -4 ఎన్టీఆర్ విగ్రహం వద్ద, రామకృష్ణపురం, శ్రీ కృష్ణాపురం, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీ ఎన్టీఆర్ విగ్రహాల వద్ద, ఆరిలో చివరి బస్ స్టాప్ టిడిపి పార్టీ కార్యాలయం వద్ద స్థానిక కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు తనయుడు ప్రతాప్ రుద్ర తో కలసి వార్డు టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి ఎన్టీఆర్ విగ్రహాల వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. యూనిట్ ఇంచార్జ్ కరణం సంజీవరావు, టీడీపీ నాయకులు పి. ఐ బాలరాజు ,అడ్డురి రమణ , పార్లమెంటు కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, బీజేపీ, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుజాతి ఆత్మగౌరవ దినోత్సవం



**పద్మనాభం, మే 28, మేజర్‌న్యూస్:** పద్మనాభం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ ప్రభుత్వం అధికారిక ప్రకటన మేరకు ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంతో ఘనంగా తెలుగుజాతి ఆత్మగౌరవ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎమ్ విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే ఎంతో ఆదర్శవంతమైన పరిపాలన అందించిన స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఈ తెలుగుజాతి ఆత్మగౌరవ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలం కార్యాలయాల సిబ్బంది, మండల తెలుగు యువత అధ్యక్షులు కె వి సత్యనారాయణ, కృష్ణాపురం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మీ నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కంటుబోతు సుమంత్ నాయుడు పంచాయతీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## మే 31 నే జిల్లాలో పింఛన్ల పంపిణీ

### - జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి, మే 28, మేజర్‌న్యూస్:** జిల్లాలో మే మాసానికి సంబంధించి ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ సజావుగా జరగాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఎంపీడీఓ లు మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో మే 31 వ తేదీన శనివారం పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉందని, కావున 30వ తేదీ నాటికి డబ్బులు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 31 వ తేదీ శనివారం సాయంత్రంలోగా శతశాతం పింఛన్ల పంపిణి పూర్తికావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## 65 వ వార్డులో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**పెదగంట్యాడ, మే 28, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను బుధవారం 65 వార్డులో ఘనంగా నిర్వహించారు. 65వ వార్డు మహిళా సీనియర్ నాయకులు కాకి స్వరూపారాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అన్న ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.ధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, పురుషులతో సమానంగా ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన ఘనత ఎన్టీఆర్కి దక్కుతుందన్నారు. అలాగే మహిళలకు అండగా ఆనాటి నుంచి ఈనాటి వరకు అండగా ఉంటూ కొనసాగించిన నారా చంద్రబాబునాయుడు , గాజువాక ముద్దుబిడ్డ పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళా లోకం ఎప్పుడూ వెంట ఉంటూ కొనసాగుతామని స్పష్టం చేశారు. 65 వార్డు మహిళా సెక్రెటరీ, మంగ, సీనియర్ మహిళా నాయకులు, గాజువాక మహిళా అధ్యక్షురాలు సుజాత, ప్రభావతి, దుర్గా, కుమారి, లక్ష్మి, వార్డు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## అరకులోయలో అటవీశాఖ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్



**అరకులోయ, మే 28, మేజర్‌న్యూస్:** అరకులోయలో జాతీయ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల సభ్యులు బుధవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా లో అగ్ని ప్రమాదాలకు గురయ్యే అటవీ ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని ఈ సంస్థల సభ్యులు మంగళ, బుధవారాల్లో మాక్ డ్రిల్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. పాడేరు డివిజనల్ అటవీశాఖ అధికారి కె.సందీప్ రెడ్డి నేతృత్వంలో అటవీశాఖ ఆధ్వర్యంలో కేంద్ర,రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థలు ఈనెల 27,28వ తేదీల్లో వరుసగా రెండు రోజుల పాటు మాక్ డ్రిల్ నిర్వహించి అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు క్లుప్తంగా వివరించాయి.అదేవిధంగా అటవీశాఖ సిబ్బందికి మాక్ డ్రిల్ పై శిక్షణ ఇచ్చారు.అగ్ని ప్రమాదాల భారి నుంచి రక్షణ పొందడం ఎలా?నివారణకు తీసుకోవలసిన చర్యలు తదితర వంటి అంశాలపై వివరించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాడేరు డివిజనల్ అటవీశాఖ అధికారి కె.సందీప్ రెడ్డి మాట్లాడుతూ మాక్ డ్రిల్ కార్యక్రమం ద్వారా అన్ని స్థాయిల సిబ్బందికి అటవీ అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కలిగిందని చెప్పవచ్చున్నారు.అవగాహన పెరగడంతో పాటు విపత్తు నిర్వహణలో సమగ్రత, సమన్వయంతో పనిచేయడానికి మాక్ డ్రిల్ దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి డిఎఫ్ఓ వెంకట నరసింహారావు,ఎన్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్,సబ్ డి ఎఫ్ఓ ఉమామహేశ్వరి, ఎన్ డి ఆర్ ఎఫ్ ఇన్స్పెక్టర్లు అరుణోదయ్ ద్వివేది,నాగేంద్ర సింగ్ యాదవ్,ఎస్ డి ఆర్ ఎఫ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ,పాడేరు అటవీశాఖ రేంజి అధికారులు లావణ్య,వెంకయ్య చౌదరి, రాజబాబు, అప్పల నాయుడు, గంగరాజు, అల్లూరి సీతారామరాజు,మన్యం జిల్లాల అటవీశాఖ అధికారులు,ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, వన సంరక్షణ సమితి నిర్వాహకులు, ఎన్జీవోలు, స్థానిక అటవీశాఖ పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

## రేపు మెడికవర్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**అరకులోయ, మే 28, మేజర్‌న్యూస్:** అరకులోయలో ఈ నెల 30వ తేదీ శుక్రవారం మెడికవర్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు డాక్టర్ ప్రసాద్ తెలిపారు.ఉచిత వైద్య శిబిరం నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ ఇక్కడి విలేకరులతో బుధవారం మాట్లాడుతూ అరకులోయ వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రిలోని నాల్గవ నెంబర్ గదిలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సికిల్ సెల్ ఎనీమియా,ఇతర రక్త క్యాన్సర్లపై వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందజేస్తామని ఆయన చెప్పారు.ఈ మేరకు ఈ ప్రాంత వాసులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. వివరాల కోసం ఈ ఫోను నెంబర్లకు 7330694545,7997150470 సంప్రదించవచ్చని డాక్టర్ ప్రసాద్ తెలిపారు.

## కాలువ మధ్యలో తుప్పలు వదిలేస్తున్న వైనం

**– ఎనర్జీ ఎస్ సిబ్బంది నిర్వాకం**



**మునగపాక, మే 28, మేజర్‌న్యూస్:** మండలంలో మునగపాక గ్రామంలో మూలపేట నుంచి ఆవకాలవా జగనన్న కాలనీ వెళ్లే కాలువలో పనికి ఆహార పథకంలో కాలువలు శుభ్రం చేసి మట్టదిబ్బలు,తుప్పలు తొలగించి కాలవ మధ్యలోనే వదిలేస్తున్నారు, రేపు రాబోయే వర్షాకాలంలో కాలువల్లో నీరు పారేటప్పుడు గట్టులు బలహీనంగా ఉండటం వలన పంట కాలవలో గండి కొట్టి పంట పొలాలు నీరు మునిగిపోయి ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు,ఇప్పటికైనా ఎనర్జీ ఎస్ అధికారులు,సిబ్బంది కాలువ మధ్యలో వదిలేసిన చెత్త తుప్పలను తొలగిస్తారని రైతులు వాపోతున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**మునగపాక, మే 28, మేజర్‌న్యూస్:** మండలంలో అన్ని గ్రామాలలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, మునగపాకలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మాజీ ఎంపీపీ మొల్లేటి సరళ, గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, దాడి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడికి కూడు గుడ్డ నీడ కల్పించిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ దేన్నని అన్నారు, మంగళవరపుపేటలో, ఆడారి జగన్నాధ రావు, ఆడారి జానకి,ఆడారి అబ్బాయి నాయుడు, ఉమ్మలాడలో సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, పల్లి రాజు, మొల్లేటి శివాజీ, నాగులపల్లి లో పి నాగు, బొడ్డేడ అచ్చం నాయుడు, దొడ్డి సాంబశివ, ఉప సర్పంచ్ గోసాల గోవింద, మూలపేటలోకాలువ చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు, వాడ్రాపల్లిలో మల్ల వరహా నర్సింగరావు, వేడుకలు ఘనంగా నిర్వహిం చారు,తెలుగుదేశం సీనియర్ నాయకుడు మల్ల రాముని ఘనంగా సత్కరించారు,

## ఎన్టీఆర్ ఆశయాల బాటలో పయనం

**: డోకల లక్ష్మీ నరసింహమూర్తి**



**కే కోటపాడు, మే 28, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానాయకుడు ఎన్టీ రామారావు 101వ జయంతిని పురస్కరించుకుని, కే.కోటపాడు మండలంలోని మూడు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ సర్పంచ్ డోకల లక్ష్మీ నరసింహమూర్తి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఎన్టీఆర్ ఆశయాలను పాటిస్తూ పేద ప్రజల కోసం పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను. గతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను గ్రామంలో చేపట్టాం. భవిష్యత్తులోనూ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టబోతున్నాం” అన్నారు. అలాగే, మండల టీడీపీ అధ్యక్షులు రొంగలి మహేష్ నేతృత్వంలో పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈర్లీ రమేష్, నీటి సంఘం అధ్యక్షులు పైల గంగు నాయుడు, డోకల సన్యాసి నాయుడు, పైలా గోపి, రెడ్డి అప్పారావు, చిరంజీవి, అబద్ధం, బుత్తల త్రినాథ్, గండి బోయిన అప్పారావు, బండారు ప్రవీణ్, మొల్లి గంగు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## హరిపాలెంలో ఋతుక్రమంపై మహిళలకు వైద్యుల అవగాహన




**అచ్చుతాపురం, మే 28, మేజర్‌న్యూస్:** ఋతుక్రమం ఆరోగ్యం, పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని హరిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ షకీనా నేతృత్వంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “ఋతుచక్రం అనేది స్త్రీలలో నెలనెల జరుగే సహజమైన శారీరక ప్రక్రియ. మొదటిసారి రాకను ‘రజస్వల అవడం’ అంటారు. దీనిని నెలసరి లేదా బహిష్టు అని కూడా పిలుస్తారు. ఇది గర్భాశయంలోని లోపలి పొర (ఎండోమెట్రియమ్) నిర్దిష్ట కాలానికొకసారి విసర్జించబడే ప్రక్రియ. ఈ విసర్జన సమయంలో పరిశుభ్రత పాటించకపోతే గర్భాశయ క్యాన్సర్, గర్భస్రావాలు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది” అని వివరించారు. మెనోపాజ్ (రుతుక్రమం ఆగిపోవడం) వచ్చిన తర్వాత కూడా శుభ్రతకు అధిక ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. ముఖ్యంగా కిషోర బాలికలు, యవతిలో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కాలంలో పుష్కల పోషకాలు కలిగిన పప్పులు, చిరుధాన్యాలు, తక్కువ కొవ్వు పదార్థాలు తీసుకోవాలని సూచించారు.“ఋతుచక్రం సాధారణంగా ప్రతి 28 రోజులకు ఒకసారి వస్తుంది. అందుకే మే 28ను ఋతుక్రమ దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు” అని డాక్టర్ షకీనా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్. శ్రీనివాస్, ఆరోగ్య బోధకులు రామలక్ష్మి, పర్యవేక్షకులు సునీత, ఉమా మహేష్, వైద్య సిబ్బంది శాంతి, ఇందిర, నాగేశ్వరరావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో అచ్చుతాపురం టిడిపి నాయకులు

**మంత్రి లోకేష్ తో కరచాలనం చేస్తున్న ప్రగడ**



**అచ్చుతాపురం, మే 28, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కడపలో జరుగుతున్న మహానాడుకు మన యలమంచిలి నియోజకవర్గ నాయకులు హాజరయ్యారు. రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావుని మంత్రి లోకేష్ పలకరించారు. అనకాపల్లి పార్లమెంట్ స్టాల్ దగ్గర నియోజవర్గ నాయకులు సందడి చేశారు. మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, అచ్యుతాపురం మండల టిడిపి అధ్యక్షుడు పీల తులసీరామ్, రమణ, లాలం రాము, రమణబాబు, చిన్నయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పి హెచ్ సి సబ్ సెంటర్‌ను ప్రారంభించిన ఆడారి మంజు



**మునగపాక, మే 29, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో పి. హెచ్.సి సబ్ సెంటర్ ను బుధవారం అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు చేతుల మీదుగా ప్రారంభించారు, స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సహకారంతో ఈ సబ్ సెంటర్ ను ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేశామన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమిశెట్టి మంగ లక్ష్మి కృష్ణారావు, ఎంపీటీసీ సరగడం అప్పలనరసమ్మ,కూటమి నాయకులు బివి రమణ, సూరిశెట్టి రాము, భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## రంగవోలు గెడ్డలో అక్రమ మట్టి తవ్వకాలు

**– అధికారుల దాడి**



**కశింకోట, మే, 28, మేజర్‌న్యూస్:** మండలంలో ఉగ్గినిపాలెం రెవెన్యూ పరిధిలో జమ్మాదులపాలెం గ్రామంలో రంగవోలు గెడ్డ గ్రామంలో కొంత వ్యక్తులు ట్రాక్టర్లు సహాయంతో అక్రమంగా మట్టి తవ్విన ఘటన వెలుగు చూసింది. సమాచారం అందిన వెంటనే కశింకోట పోలీస్ స్టేషన్ సిఐ మరియు కశింకోట మండల MRO ఉమ్మడిగా అక్రమ తవ్వకాలు జరిగిన ప్రదేశంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ దాడిలో ఇసుక తవ్వకానికి ఉపయోగించిన ట్రాక్టర్లు గుర్తించి విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సంబంధిత వ్యక్తులపై కశింకోట పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.గత కొన్ని రోజులుగా అక్రమ మట్టి తవ్వకాలు పెరిగిపోతుండటంతో పర్యావరణానికి హాని కలిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి అక్రమ చర్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు.

## పంచాయతీలలో పూర్తిస్థాయిలో పనులు జరగాలి




**కశింకోట, మే 28, మేజర్‌న్యూస్:** కశింకోట మండలంలో గల పంచాయతీలలో పూర్తిస్థాయిలో పనులు జరగాలని కశింకోట ఎంపీడీవో వివి రవికుమార్ తెలిపారు. బుధవారం ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్స్ ,టెక్నికల్ అసిస్టెంట్స్ కి. ఎంపీడీవో రవికుమార్ సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతము గ్రామాల్లో 5600 వరకు ఉపాధి శ్రామికులకు శ్రామికులతో పని జరుగుతున్నట్లు దాన్ని ఎనిమిది వేల వరకు పెంచవలసిందిగా ప్రతి గ్రామపంచాయతీలో చానల్స్ ఫీల్డ్ చానల్స్ చేపట్టవలసిందిగా రైతులకు ఎవరైనా హార్టికల్చర్ కావాలంటే వారి డేటా తీసుకొని సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు. గ్రామపంచాయతీలో రైతులకు ఉపయోగపడే కంపోస్ట్ పిట్. రైతు పంట పొలాల్లో ఫారం పాంట్స్ యావరేజ వేజ్ 300 తక్కువగా చూడవలసిందిగా ఫీల్డ్ అసిస్టెంట్స్ ని ఆదేశించారు. ప్రతి పంచాయతీ నందు కనీసం ఏడు గంటల పని చేసేటట్లు చూడవలసిందిగా తెలియజేసారు. ఈ సందర్భంగా అందరు ఫీల్డ్ అసిస్టెంట్స్ కి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ.పి ఓ ఎం శ్రీనివాసరావు, కామేశ్వర రావు, టెక్నికల్ అసిస్టెంట్స్ ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## వేగంగా చోడపల్లిలో ఇంటింటి కులాయి పనులు

**అచ్చుతాపురం, మే 28, మేజర్‌న్యూస్:** మండలంలో చోడపల్లి గ్రామంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు జరుగుతున్న ఇంటింటి కులాయి పనులు సరి వేగంగా జరుగుతున్నాయి బుధవారం ఇంటింటి కొలాయి పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్ గండి బోయిన భాను వెంకట్. ఈ కార్యక్రమంలో కాకి నూక రాజు ఇల్లా లోకనాథం కర్ర అప్పారావు అనుసూరి రమణ గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఆకులతంపరలో “దౌర్జన్యం గా ఇసుక దోపిడీ”



**కొత్తూరు, మే 28, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం అంగూరు రెవిన్యూ ఆకులతంపర ఇసుక ర్యాంపు లో ప్రభుత్వ నిబంధనల కువ్యతిరేకంగా నది మధ్య లో అడ్డుగోలుగా ప్రొక్లేనర్ తో ఇసుక త్రవ్వకాలు జరుపు తుండగా ప్రజలు అడ్డుకొన్నారు.అక్రమం గా ఇసుక తరలింపు దారులకు ప్రజలకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకొంది. ఈ విషయం పోలీసుల కు తెలియడం తో ఇసుక అక్రమ త్రవ్వకం చేస్తున్న ఇసుక డాన్ నదీ గర్భం నుండి ఇతర ప్రాంతానికి తరలించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక మాటున అధికార పార్టీ అగ్ర నేత అండ తో యదేచ్ఛగా పెద్ద ఎత్తున అక్రమ త్రవ్వకాలు జరిపి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అక్రమ త్రవ్వకాలపై చోటు చేసుకొన్న వివాదం పై సర్పంచ్ నాగల్ల అప్పన్న స్థానిక తహసీల్దార్ కు తెలియ జేశారు.ఈ విషయం పై తహసీల్దార్ బాలకృష్ణ పూర్తి వివరాలతో కూడిన నివేదిక ఇవ్వాలని సంభంధిత వి ఆర్ ఓ కు ఆదేశించారు. ఇటీవల ఆకుల తంపర ర్యాంపు లో ఇసుక అక్రమం గా త్రవ్వుతుండగా తహసీల్దార్ బాలకృష్ణ తన సిబ్బంది తో దాడి చేసి రెండు ప్రొక్లేనర్లు మూడు లారీ లు సీజ్ చేసి పది రోజులు గడవక ముందే మళ్లీ త్రవ్వకాలు ప్రారభించడం విశేషం. ఈ ఇసుక త్రవ్వకం దారునకు తహసీల్దార్, ఆర్డీఓ, జిల్లా ఉన్నతాధికారు లన్నా ఎటువంటి భయం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. ఇసుక అక్రమ త్రవ్వకం దారుడు అధికారుల ఆదేశాలు లెక్క చేయకుండా అధికార పార్టీ నేతలు ఆండతో రెచ్చి పోయి త్రవ్వకాలకు అడ్డుకొన్న రోజు ఎప్పుడో మరి.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతోత్సవాలు



**నరసన్నపేట, మే 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు జన్మదిన వేడుకున్న ఘనంగా నిర్వహించారు. యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, ‘అన్న’ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఘన నరసన్నపేట పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ లేదా ప్రభుత్వం పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్. ‘సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు’ అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఆయన. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే “నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి” అనే సంకల్పమే. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్. ఈనాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తున్నదంటే అది ఆయన ఆశీర్వాదబలమే. ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు అహర్నిశలూ కష్టపడుతూనే ఉన్నాం సమసమాజాన్ని సాధించే దిశగా సాగుతున్నాం. అనితరసాధ్యమైన ఎన్నో పనులు చేసిన అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు , మరొక్కమారు తెలుగు జాతి తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఘన నివాళి అర్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల బోయిన సతీష్, సదాశివుని రాంబాబు, బోయన నరసింహమూర్తి, బతకల సంతోషి, గోపి, బగ్గు రవి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుస్తకాల అమ్మకాలపై చర్యలేవి?

**- కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలతో అధికారుల మిలాకత్..**
**- ప్రైవేట్ విద్యాసంస్థల్లో బహిరంగ పుస్తక విక్రయాలు.**
**- విద్యాశాఖ కార్యాలయాలు ఎదుట ప్రత్యేక ఆందోళన.**
**- ఏబీవీపీ కార్యవర్గ సభ్యులు సిగిలిపల్లి మదన్..**



**నరసన్నపేట, మే 28, మేజర్‌న్యూస్:** కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులతో విద్యాశాఖ అధికారులు మిలాకత్ అవుతున్నారని, అందువల్లే జిల్లాలో బహిరంగ పుస్తక విక్రయాలు జరుగుతున్నా కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలపై ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని, పుస్తక విక్రయాలు అడ్డుకోకపోతే విద్యాశాఖ కార్యాలయాలు ఎదుట ఏబీవీపీ ప్రత్యేక ఆందోళన దిగుతుందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలిపల్లి మదన్ ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాకుళం జిల్లావ్యాప్తంగా, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు అమ్మకాలు వ్యవహారంపై వెంటనే చర్యలు చేపట్టాలని, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలిపల్లి మదన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్, కార్పొ రేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థుల తల్లిదండ్రులకు పుస్తకాలు పాఠశాలలోనే కొనుక్కోవాలని సందేశాలు పంపుతున్నారని, తరగతుల వారీగా పుస్తకాలు అందించేందుకు అవసరమైన కార్యక్రమాలు పూర్తి చేశారని, విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల, పుస్తక వ్యాపారం కోట్లలో జరుగుతుందని వెంటనే తగిన చర్యలు చేపట్టాలని మదన్ అన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ, పుస్తకాలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేయడం అన్యాయమని అన్నారు. పుస్తకాల పేరిట జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు సుమారు 10,000 నుండి 15,000 వరకు వసూలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి విద్యాసంస్థల పై జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదో అర్థమకాని విషయమని అన్నారు. శ్రీకాకుళం జిల్లా పరిస్థితి చూస్తుంటే విద్యాశాఖ అధికారులకు పెద్ద మొత్తంలో మూడుపులు అందుతున్నాయేమో అనే అనుమానం కలుగుతుందని, అందుకే అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలకు వెనుకడుతున్నారని అని అన్నారు. ఇప్పటికే పలుచోట్ల ఏబీవీపీ ఆధ్వర్యంలో నాయకులు పుస్తకాలు విక్రయిస్తున్న వారిపై ఉన్నతాధికారులు ఫిర్యాదు చేసి పుస్తకాలు విక్రయాలను అడ్డుకున్నారని తెలిపారు. పుస్తకాలు అమ్మకాలు ఆపకపోతే ఎబివిపి ఆధ్వర్యం లో విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# పార్టీ కి పది లక్షల విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే



**కొత్తూరు, మే 28, మేజర్‌న్యూస్:** పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలుగుదేశం పార్టీ కి పది లక్షల రూపాయలు విరాళం అంద జేశారు. కడప లో పార్టీ ప్రతిష్టాత్మకం నిర్వహిస్తున్న మహానాడు రెండవ రోజు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు పది లక్షల రూపాయల చెక్ ను గోవిందరావు అందజేశారు. మహానాడు కు నియోజకవర్గం పరిది లో గల ఐదు మండలాల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. పార్టీ అనుచరులు మధ్య లోకేష్ కు చెక్కు ను అంద జేయడం విశేషం. నియోజకవర్గం నుండి ఇంత పెద్ద మొత్తం లోవ్యక్తి గతంగా పార్టీ కి అంద జేయడం ఇదే మొదటి సారి.

# తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు అన్న ఎన్టీఆర్

**- తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు.స్వాతి శంకర్**



**శ్రీకాకుళం, మే 28, మేజర్‌న్యూస్:** తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు, విశ్వనట కిరీటి అన్న ఎన్టీఆర్ అని శ్రీకాకుళం తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు.స్వాతి శంకర్ బుధవారం అన్నారు. నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలలో భాగముగా శ్రీకాకుళం ఏడు రోడ్ల కూడలిలో జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో కలసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ తెలుగు సమాజానికి అసమాన సేవలు అందించిన మహానాయకుడు ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మే 28వ తేదీని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. అనంతరం స్థానిక అంబెడ్కర్ ఆడిటోరియం లో జరిగే కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పుస్పాలతో అంజలిఘటించి ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉభయ తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని, ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెచప్పుడు, ముఖ్యమత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించటం హర్షణీయమన్నారు. ఎన్టీఆర్ తెలుగు సంస్కృతి, సినిమా, సమాజ సేవల్లో తనదైన ముద్ర వేసి, నటనతో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. “సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు” అనే అక్షర సత్య ఆలోచన, రాజకీయాల పట్ల ఎన్టీఆర్ తిరుగులేని దృక్కోణాన్ని తెలియజేసిందని, రెండు రూపాయలకు కిలో బియ్యం తినటానికి తిండి లేని రోజుల్లో ప్రకటించడం గొప్ప విషయమన్నారు. ఆయన స్థాపించిన ఎన్టీఆర్ ట్రస్ట్, ప్రజా సేవలో ఆయన విజన్ ఈ రోజుకీ కొనసాగిస్తోందన్నారు. అనంతరం జీవిత చరిత్ర పఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫోటో ఎగ్జిబిషన్ ప్రసంగాలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, టీడీపీ అధికార బృందం, నగర నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# హెరిటేజ్ డెయిరీ అవగాహన సదస్సు, డైరీ మేనేజర్ కుంద్రపు శేషు



**అచ్చుతాపురం, మే 28, మేజర్‌న్యూస్:** పాడిరైతులకు మర్యాద పూర్వకంగా సన్మానాలు అచ్యుతాపురం మండలం హరిపాలెం గ్రామంలో హెరిటేజ్ డెయిరీ ఆధ్వర్యంలో పాడిరైతుల కోసం నిర్వహించిన అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ లక్ష్మీకాంత్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని సదస్సును ప్రారంభించారు. హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూంద్రపు శేషు పాలు ఉత్పత్తిలో నాణ్యత పెంపు, కలుషితతత నివారణ, సేకరణ విధానాలపై రైతులకు సమగ్రమైన అవగాహన అందించారు. రైతులు తీవ్ర ఆసక్తితో పాల్గొని తమ సందేహాలను తీర్చుకున్నారు. హరిపాలెం హెచ్‌పీసీ కేంద్రం ద్వారా అధిక పాలు సరఫరా చేసిన ముగ్గురు రైతులను గుర్తించి ప్రత్యేకంగా బహుమతులు అందజేశారు. కె. శ్రీనివాసరావు, కె. జగ్గారావు, కె. మహేశ్వరరావు గారికి గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.పశువైద్యుడు డాక్టర్ హేమసుందరరావు, సహాయకుడు చి. హెచ్. రాము, అలాగే రైతులు కె. జ్యోతి, కె. పరదేశి నాయుడు, ఎం. సీతారాం, బి. సత్తిబాబు, కె. సూరిబాబు, కె. రామప్పరావు, కె. అప్పారావు తదితరులు కార్యక్రమంలో పారి రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా దివాంగత ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కశింకోట, మే 28, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి దివాంగత నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు బుధవారం కశింకోటలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కశింకోటలోని ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ వైస్ ఎంపీపీ వేది గోపికృష్ణ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీని స్వర్గీయ ఎన్టీరామారావు స్థాపించారని ఈ సందర్భంగా చెప్పారు. ప్రజా సంక్షేమ పథకాలు చేపట్టి అందరి మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి ఎన్టీరామారావు అని కొనియాడారు. అనంతరం ఈ సందర్భంగా కశింకోట పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పెంటకోట రాము, పెదపాటి కళ్యాణి, సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, కాండ్రేగుల సతీష్, తాకాసి కృష్ణ, ఆడారి నరసింగరావు, వేగి వెంకటరావు, కన్నాల జగన్నాథరావు, మేడిశెట్టి నాగరాజు, బత్తిన వీరభద్రరావు, ముప్పిడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ



**అచ్చుతాపురం, మే 28, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా అచ్చుతాపురం గ్రామం లో కూని శెట్టి రమణ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూనశెట్టి రమణ, గ్రామ శాఖ అధ్యక్షులు పంచదారల పైడికొండ, పలువురు పార్టీ కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు. నాయకులు ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించాలన్న సంకల్పాన్ని వ్యక్తం చేశారు. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ప్రత్యేకంగా కేక్ కట్ చేశారు. పార్టీ నేతలు, యువత, అభిమానులు కలిసి ఈ వేడుకను ఉల్లాసంగా జరిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. గ్రామస్థులు విగ్రహాన్ని తమ గర్వంగా భావిస్తూ, ఎన్టీఆర్ గారి ఆదర్శాలను అనుసరించి ముందుకు సాగనున్నట్లు తెలిపారు. జయంతి వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా, ప్రజల హృదయాలను తాకే విధంగా ఘనంగా ముగిసాయి.

## యోగా దినచర్యలో భాగం కావాలి...



**నరసన్నపేట, మే 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని సచివాలయ ఉద్యోగులకు మండల పరిషత్ కార్యాలయము నందు యోగ అవగాహన కార్యక్రమాన్ని మాకివలస ఆయుష్ వైద్యులు డాక్టర్ వెలమల సీతా మహాలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరికి దినచర్య కావాలని, ప్రతిరోజు నిర్ణీత సమయానికి యోగా ఒక గంట చేయడంవల్ల మానసిక శారీరక ఆరోగ్యాలు లభిస్తాయని, అన్నారు. యోగా గురువు సదాశివని రవి ఉద్యోగులచే ఆసనాలు వేయించారు. యోగా ఆవశ్యకతను వివరించారు.

## తెలుగుజాతి గర్వించదగ్గ మహానాయకుడు ఎన్టీఆర్



**ఆమదాలవలస, మే 28, మేజర్‌న్యూస్:** తెలుగుజాతిని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప మహానాయకుడు నందమూరి తారక రామారావు అని ఆమదాలవలస టీడీపీ నాయకులు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా బుధవారం ఆమదాలవలస పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి నిరుపేదల ఆశయ సాధనకు నిరంతరం పాటుపడ్డ గొప్ప నాయకుడు, పేదల పాలిట పెన్నిధి మన ఎన్టీఆర్ అన్నారు. చిత్ర పరిశ్రమలో, రాజకీయాలలో తనదైన పాత్ర పోషించి ప్రపంచస్థాయి తగ్గ నాయకుడు అనిపించుకున్న గొప్ప మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఆయన అడుగుజాడల్లో పార్టీని ముందుకు తీసుకువెళుతున్న మన నాయకుడు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అలుపెరగని కృషితో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. తెలుగు సమాజానికి అసమాన సేవలు అందించిన మహానాయకుడు ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మే 28వ తేదీని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ఎన్టీఆర్ తెలుగు సంస్కృతి, సినిమా, సమాజ సేవల్లో తనదైన ముద్ర వేసి, నటనతో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. "సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు" అనే అక్షర సత్య ఆలోచన, రాజకీయాల పట్ల ఎన్టీఆర్ తిరుగులేని దృక్కోణాన్ని తెలియజేసిందని, రెండు రూపాయలకు కిలో బియ్యం తినటానికి, తిండి లేని రోజుల్లో ప్రకటించడం గొప్ప విషయమన్నారు. ఆయన స్థాపించిన ఎన్టీఆర్ ట్రస్ట్, ప్రజా సేవలో ఆయన విజన్ ఈ రోజుకీ కొనసాగిస్తోందన్నారు.

## నందిగాంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**నందిగాం, మే 28, మేజర్‌న్యూస్:** నందిగాం లో గల తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు జన్మదిన వేడుకులను ఘనంగా నిర్వహించారు. యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, 'అన్న' నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఘన నందిగాం లో గల ఎన్ టి ఆర్ విగ్రహానికి తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు అన్నారు. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే "నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి" అనే సంకల్పమే. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్. ఈనాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తున్నదంటే అది ఆయన ఆశీర్వాదబలమే. ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు అహర్నిశలూ కష్టపడుతూనే ఉన్నాం సమసమాజాన్ని సాధించే దిశగా సాగుతున్నాం. అనితరసాధ్యమైన ఎన్నో పనులు చేసిన అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు , మరొక్కమారు తెలుగు జాతి తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఘన నివాళి అర్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో. మండల పార్టీ అధ్యక్షులు పినకాన.అజయ్ కుమార్, మల్ల బాలకృష్ణ,పలువురు సర్పంచ్ లు , నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చదరంగంతో ఉత్తమ క్రమశిక్షణ

- ప్రతీ విద్యార్థి చదువుతోపాటు, క్రీడల్లోను రాణించాలి
- లయన్స్ ఇంటర్నేషన్ జోన్ చైర్మన్ పొన్నాడ రవికుమార్



శ్రీకాకుళం టౌన్, మే 28, మేజర్‌న్యూస్: చదరంగం క్రీడతో ఉత్తమ క్రమశిక్షణ అలవడుతుందని, విద్యార్థులు చదువులోను, క్రీడల్లోను రాణించాలని లయన్స్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ పొన్నాడ రవికుమార్ అన్నారు. స్థానిక రెడ్ క్రాస్ నైపుణ్యాభివృద్ధి భవనంలో చదరంగం పోటీలను లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల.మోహన్, జోన్ చైర్మన్ పొన్నాడ. రవి కుమార్, కార్యదర్శి డా.పైడి.సింధూర, లయన్ బరాటం.లక్ష్మణ రావు, పూర్వపు సిండికేట్ సభ్యులు, ప్రారంభించారు. స్కూల్ అప్ చెస్ అకాడమీ బేరి. చిన్నా రావు ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ చెస్ చాంపియన్ టోర్నమెంట్ ఉత్సాహంగా జరిగిందని, శ్రీకాకుళం నగరంలోని విద్యార్థులతోపాటు, విశాఖపట్టణం నుండి కూడా విద్యార్థులు సుమారు వంద మంది పాల్గొన్నారన్నారు. 5 రౌండ్లపాటు జరిగిన చెస్ పోటీలలో అసక్తిగా పాల్గొన్నారని, చదరంగం క్రీడతో మాససిక ఆనందం కలుగుతుందని, లాజికల్ థింకింగ్ పెరుగుతుందన్నారు. విద్యార్థులు చెస్ క్రీడను నేర్చుకోవడం, జయాపజయాలతో సంబంధం లేకుండా పోటీలలో పాల్గొనడం అభినందనీయమని, స్కూల్ ఆఫ్ చెస్ అకాడమీ 15 సంవత్సరాలగా 201 చెస్ టోర్నీలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. అనంతరం చెస్ విజేతలకు రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్ మోహన్ రావు, లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటర్ నటుకుల. మోహన్, జోన్ చైర్మన్ పొన్నాడ. రవికుమార్, నూతన అధ్యక్షురాలు లయన్ డా.పైడి.సింధూర చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, బంగారు పతకాలను, జ్ఞాపికలను ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిడే ఇంటర్నేషనల్ రేటింగ్ చెస్ ప్లేయర్ స్కూల్ ఆఫ్ చెస్ ఆకాడమీ కోచ్ భేరి చిన్నారావు, క్రీడాకారులు, తల్లిదండ్రులు, విద్యావేత్త లయన్ బరాటం.లక్ష్మణ రావు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ నూతన కార్యదర్శి టెక్కం. రామ్ గోపాల్, నూతన ఉపఆద్యక్షులు ఉర్లం. శివతేజ పట్నాయక్, సీనియర్ సభ్యులు శిల్లా. మణి, మానవత సభ్యులు డాక్టర్ చింతాడ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్ ఎయిడ్ పై శిక్షణా కార్యక్రమాలు



**శ్రీకాకుళం, మే 28, మేజర్‌న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఒక్కరోజు బేసిక్ ఫస్ట్ ఎయిడ్ మరియు ఎనిమిది రోజులు సీనియర్ ప్రొఫెషనల్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ కార్యక్రమాలు జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని, శిక్షణ పూర్తిచేసుకుని సర్టిఫికెట్ పొందిన వారికి వైద్య ఆరోగ్య శాఖలో గాని, ప్రైవేట్ ఆసుపత్రిలో, కర్మాగారాలు యందు ఉద్యోగ అవకాశం పొందే అవకాశం ఉందని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు తెలియజేశారు. ఇదివరకు శిక్షణ పూర్తి చేసుకుని ఉన్న అభ్యర్థులకు నేషనల్ హెడ్ క్వార్టర్స్ న్యూఢిల్లీ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు సెయింట్ జాన్ అంబులెన్స్ వారి జారీ చేసిన ధ్రువపత్రాలను అందించడం జరిగినది. ఈ సర్టిఫికెట్స్ భారతదేశం లో స్థాయిలో ఉపయోగపడతాయని తెలియజేశారు. శిక్షణ కావలసిన అభ్యర్థులు నేరుగా రెడ్ క్రాస్ ఆఫీస్ ని గాని ఫోన్ నెంబర్లు9450490525 సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు కే సత్యనారాయణ, జి రమణ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు మహానాడు వేడుకల్లో టిడిపి నేతలు



**నరసన్నపేట, మే 28, మేజర్‌న్యూస్:** కడపలో నిర్వహిస్తున్న తెలుగుదేశం మహానాడు రెండవ రోజు సభా కార్యక్రమంలో పాల్గొన్న నరసన్నపేట నియోజకవర్గ నేతలు. తెలుగుదేశం మహానాడులో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారని, ఇంతటి గొప్ప కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం తెలుగుదేశం పార్టీ వల్ల దక్కిందని, మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు తీర్మానాలను, రాష్ట్ర అభివృద్ధి తీర్మానాలను, సంక్షేమ పథకాలు అమలు కార్యక్రమాలను ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉందని నరసన్నపేట మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు అన్నారు. పేద ప్రజల గుండె చప్పుడైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర భవిష్యత్తుకు దశ దిశ అవుతుందని, నారా చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ రంగాల్లో ముందుకు దూసుకుపోతుందని, శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి సహకారంతో నరసన్నపేట పట్టణం అభివృద్ధి మరింత వేగవంతంగా జరుగుతుందని ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు అన్నారు.

## వైసిపి మండల అనుబంధ విభాగాల ప్రమాణ స్వీకార మహెూత్సవం..




**నరసన్నపేట, మే 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ వైయస్సార్సీపి అనుబంధ విభాగాల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గురువారం ఉదయం 9 గంటలకు నరసన్నపేట పట్టణంలో ని మేఘన కన్వెన్షన్ హాల్లో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. నరసన్నపేట నియోజకవర్గ , మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఉపముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ జిల్లా పార్లమెంటరీ పరిశీలకులు ఎమ్మెల్సీ కుంబా రవిబాబు హాజరవుతున్నారు . కావున అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు , ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వైయస్సార్సీపీ పార్టీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

## శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల...



**నరసన్నపేట, మే 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్వహణ పనులు నిమిత్తము శుక్రవారం ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయునున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు. నరసన్నపేట, సత్యవరం, బొరిగివలస, జమ్ము,తామరపల్లి, గొట్టిపల్లి, కరగాం, కంబకాయ, దూకులపాడు, చల్లభంద, జిల్లేడువలస,జాడురు,వై.బి.వలస, ఈదులవలస జంక్షన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడుతుందని ఏఈ కోటేశ్వరరావు తెలియజేశారు. వినియోగదారులు పై విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలకు జిల్లా కలెక్టర్‌ను కోరుతాం

### : ఎమ్మెల్యే పంచకర్ల



**పరవాడ, మే 28, మేజర్‌న్యూస్:** పెందుర్తి మండలం జెర్రిపోతుల పాలెం గ్రామంలో వైసీపీ నాయకుల భూ ఆక్రమణల పై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు చేపట్టాలని కోరుతానని జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు అన్నారు. బుధవారం జెర్రిపోతుల పాలెం లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గం పెందుర్తి మండలం జెర్రిపోతుల పాలెం పంచాయతీలో సర్వే నంబర్ 420 లో సుమారు నాలుగున్నర ఎకరాల చెరువుకి పట్టాదార్ పాస్ పుస్తకం ఇచ్చిన గత ప్రభుత్వ కలెక్టర్ 420 సర్వే నెంబర్లో వైసీపీ నాయకులకు ఇచ్చిన జిరాయితి పట్టాదార్ పాస్ పుస్తకాలు ఏ విధంగా ఇచ్చారో ప్రస్తుత కలెక్టర్ ను విచారణ చేయమని అడగడం జరిగిందని అన్నారు.ఇప్పటికి నేను మూడోసారి ఎమ్మెల్యేగా చేస్తున్న ఎప్పుడు ఎక్కడ కూడా చెరువులను జిరాయితీ చేసిన చరిత్ర ఎక్కడా లేదు.అధికారులు తక్షణమే చెరువు భూములపై విచారణ చేసి వారం రోజుల్లో చర్యలు తీసుకోకపోతే నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫిర్యాదు చేసి సిఐడి లేదా సిట్ విచారణ వేయమని అడుగుతాను అని అన్నారు.వైసీపీ నాయకులు ఆక్రమించిన భూమి విలువ సుమారు 30 కోట్లు పైనే ఉంటుంది ప్రభుత్వ ఆస్తిని ఒక్క రూపాయిని కూడా వదిలే ప్రసక్తి లేదు అని స్పష్టం చేశారు.

## స్థానిక శాఖ గ్రంథాలయంలో

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు




**అచ్చుతాపురం, మే 28, మేజర్‌న్యూస్:** గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు మరియు నటరత్న విశ్వవిఖ్యాత స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి 102వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని స్థానిక లైబ్రేరియన్ డి., కోటేశ్వరరావు మరియు ఎన్. గాంధీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఇరువురు శ్రీనందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమారవేశారు గాంధీ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు మన ఆంధ్ర ప్రదేశ్ కు తెలుగు జాతికి తెలుగుదేశం పార్టీ నిస్థాపించిన ఘనత ఆ మహానుభావుడే ఆయన ఆంధ్ర ప్రదేశ్ లో కొన్ని పథకాలను పెట్టారుఅందులో అతిముఖ్యమైన ఆడపిల్లలకు సమాన హక్కులచట్టాన్నికూడా ప్రవేశపెట్టారు అంతేకాకుండాతెలుగు క్రాంతి పథకం కింద మండలానికి కొక నూతన గ్రంథాలయాలను కూడా స్థాపించిన ఘనత ఆయనదే అటువంటి మహానుభావుడికి బుధవారం 102 వ జయంతికార్యక్రమాన్ని అచ్యుతాపురం శాఖ గ్రంథాలయంలో నిర్వహించుకోవడంచాలాఆనందంగా ఉన్నది అని ఆయన అన్నారు తదుపరి స్థానిక స్థానిక గ్రంథాలయాధికారి ఢీ కోటేశ్వరరావు మాట్లాడుతూ విజ్ఞాన వేసవి శిబిరాల్లో భాగంగా ఈరోజు వచ్చిన పిల్లలకు రిసోర్స్ పర్సన్ గా టి. తులసి మేడమ్ ఈ చిన్నారులకు డ్యాన్స్ ప్రోగ్రాం నేర్పించడం కూడా జరిగినది వాళ్లకు స్వీట్లు పంపిణీ చేశారు.

## గ్రంథాలయానికి పరికరాలు వితరణ



**నందిగాం, మే 28, మేజర్‌న్యూస్:** స్థానిక నందిగాం మేజర్ పంచాయతీ లో ఉన్న శాఖ గ్రంథాలయానికి వెళ్లి వేసవి కాలంలో నిర్వహించిన విజ్ఞాన శిబిరాన్ని సందర్శిస్తూ విద్యార్థి విద్యార్థినిలతో మాట్లాడి వారికి కావలసిన మౌలిక వసతులలో భాగంగా గ్రంథాలయానికి సీలింగ్ పాన్ మరియు,ప్లాస్టిక్ చైర్ నాలుగు మరియు పుస్తకాలు పంపిణీ చేస్తూ శాఖ గ్రంథాలయము అభివృద్ధి కొరకు జనసేనపార్టీ తరపున సహాయం అందిస్తానని జనసేన పార్టీ నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి కూరకుల యాదవ్ తో పాటు టెక్కలి జనసేనపార్టీ నాయకులు తుమ్మల కోటయ్య, నందిగాం మండల జనసేనపార్టీ కార్యకర్తలు తుంగాన పాపారావు,బంగారి సింహాచలం,టీడీపీ నాయకులు పళ్ళ రఘుపతి పాల్గొన్నారు

## గిరిజనుల సమగ్ర అభివృద్ధే ధ్యేయం

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి

**శ్రీకాకుళం, మే 28, మేజర్‌న్యూస్:** గిరిజనుల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఒక ప్రకటనలో తెలిపారు. పీఎం జన్ మాన్ పథకం కింద ఆదివాసీలకు సురక్షిత గృహాలు, తాగునీరు పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, పోషకాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సీతంపేట, ఐటిడిఏ ద్వారా 551 పీవీటీజీ గ్రామాల్లో 1742 గృహాలు మంజూరు చేశామన్నారు. గిరిజన గ్రామాల్లో 13.70 కిలోమీటర్ల మేర రహదారులకు రూ.10.24 కోట్లు, 26 త్రాగునీటి పథకాలకు రూ.2.93 కోట్ల నిధులు కేటాయించామని వెల్లడించారు. 27 అంగన్వాడీ కేంద్రాలు, 15 బహుళార్థక కేంద్రాలు, 3 హాస్టల్లో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. 551 గిరిజన ఆవాసాలకు విద్యుదీకరణ జరిగిందని, 26 BSNL సెల్ టవర్ల పనులు పూర్తయ్యాయని తెలిపారు. 38 వన్ ధన్ వికాస కేంద్రాలు మంజూరు కాగా అన్నీ పని చేస్తున్నాయన్నారు.258 గ్రామసభల ద్వారా 5211 ఆధార్ కార్డులు, 1345 ఆయుష్మాన్ భారత్ కార్డులు, 567 పీఎం కిసాన్ యోజన కార్డులు, 45 జన్ ధన్ యోజన, 27 మాతృ వందన యోజన, 116 అటవీ హక్కుల చట్టాలు, 3564 కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేశామన్నారు. పీఎం జుగా కార్యక్రమంలో భాగంగా ఐటీడీఏ సీతంపేట పరిధిలోని 13 మండలాల్లో 50 శాతానికి పైగా ఉన్న 34 గిరిజన గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది. ఈ మూడు పాఠశాలల్లో రూ.2.20 కోట్లతో తరగతి గదులను నిర్మించుటకు నిధులు కేటాయించడమైనది. రూ.7.17 కోట్లతో వసతిగృహ భవనాలను నిర్మించుటకు నిధులు కేటాయించడమైనది. రూ.2.70 కోట్లతో ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి క్వార్టర్స్ భవనాలను నిర్మించుటకు నిధులు కేటాయించడమైనది. రూ.22 లక్షలతో మూడు పాఠశాలల్లో ఫర్నిచర్ కొనుగోలుకు నిధులు కేటాయించడమైనది. రూ.1.06 కోట్లతో మూడు పాఠశాలల్లో మరమ్మత్తులు మరియు ఆధునీకరించుటకు నిధులు కేటాయించడమైనది.

## తెలుగువారి ఆరాధ్య దైవం ఎన్ .టి. ఆర్”



**చింతపల్లి, మే 28, మేజర్‌న్యూస్:** తెలుగు జాతి కీర్తిని దశ దిశల చాటి చెప్పిన మహనీయుడు, తెదేపా వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని ఆ పార్టీ సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, పెదిరెడ్ల బేతాళుడు అన్నారు. నందమూరి తారక రామారావు 102 వ జయంతి ని పురస్కరించుకుని మండల కేంద్రం లోని పాత బస్టాండు కూడలి వద్ద ఉన్న ఎన్టీ రామారావు నిలువెత్తు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ విఖ్యాత ,నటసార్వభౌమునిగా నటనా రంగంలోనూ, పేద, బడుగు, బలహీన వర్గాల పాలిట ఆశాజ్యోతి గా, రాజకీయ రంగంలోనూ రాణించి న యుగ పురుషుడు నందమూరి తారక రామారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి కేవలం 9 నెలల్లోనే అధికారాన్ని చేపట్టిన మహ నీయుడు ఎన్టీ రామారావు అని కితాబిచ్చారు. అటు వంటి వ్యక్తి యొక్క జన్మ దినోత్సవాన్ని నిర్వ హించు కోవడం పూర్వజన్మ సుకృతంగా వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు అరకుపార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగ భూషణం, మండల ప్రధాన కార్యదర్శి ఆంద్రాబు లక్ష్మణ్, శెట్టి నాగేశ్వరరావు, చింతపల్లి చౌడుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు రీమల ఆనంద రావు, మధు, చౌడుపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు అరడా వీరబాబు, కవడం చితుకుల దొర, షేక్ ఖాసింవల్లి, నాగం నాయుడు, యశ్వంత్, వెంకటరమణ, మహేష్, గొంప అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన కల్వర్టును పుద్చక పోవడం పట్ల ప్రయాణికులు ఆగ్రహం



**రావికమతం, మే 28, మేజర్‌న్యూస్:** రావికమతం నుంచి మరుపాక వెళ్లే రహదారిలో దాసరయ్యపాలెం వద్ద కూలిన కల్వర్టు ను నెలలు తరబడి పుద్చకపోవడం పట్ల మరుపాక దాసరయ్యపాలెం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరుపాక గ్రామస్తులకు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఏకైక రహదారిలో దాసరయ్యపాలెం వద్ద ఉన్న కల్వర్టు ఏప్రిల్ నెలలో కూలిపోయింది ఈ రహదారిలో రాకపోకలు సాగిస్తున్న భారీ వాహనాల వలన కల్వర్టు కూలిందని దాసరయ్యపాలెం గ్రామస్తులు తాసిల్దార్ బి వెంకటరమణకు, రవికంఠం ఎస్ఐ రఘు వర్మ కు ఫిర్యాదు చేశారు. వీరు కల్పించుకొని ఈ రహదారిలో రాకపోకలు సాగించవద్దని భారీ వాహనాల డ్రైవర్లను హెచ్చరించారు. అయినప్పటికీ రాత్రి వేళలో పరివాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని పలువురు తెలియజేశారు. ఇదిలా ఉండగా కూలిన కల్వర్టు వద్ద కనీసం హెచ్చరిక బోర్డులు సైతం ఏర్పాటు చేయని ఆర్ అండ్ బి శాఖ అధికారులపై కూడా ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఈ విషయమై ఆర్ అండ్ బి జేఈ ని వివరణ కోరగా కల్వర్టు పునరుద్ధరణకు 6 లక్షల రూపాయలు కు ప్రతిపాదన తయారుచేసి నిధులు మంజూరుకు పంపే మన్నారు.

### విద్య, సంక్షేమ పథకాల సంస్కరణలకు ఆద్యుడు

## నందమూరి తారక రామారావు

**: జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, మే 28, మేజర్‌న్యూస్:** విద్య, సంక్షేమ పథకాల అమలులో సంస్కరణలు తీసుకువచ్చి, అమలు చేసిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ ఎన్.టి.రామారావు చిత్రపటానికి జ్యోతిప్రజ్వలన చేసి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయురాలు ఎన్. ఉమామహేశ్వరి ఎన్.టి.రామారావు జీవిత చరిత్రను తెలియజేయగా, భాగవతుల శిరీషారాణి శ్రీ సాయి నాటక అకాడమీ విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్వర్గీయ పద్మశ్రీ నందమూరి తారక రామారావు జీవితం మనకు స్ఫూర్తిదాయకమని ఎన్.టి.రామారావు జీవితం మనకు స్ఫూర్తిదాయకమని, 60 సంవత్సరాల వయస్సులో రాజకీయాలలో ప్రవేశించి విజయం సాధించి, విజయానికి,పట్టుదలకు మారుపేరుగా నిలిచారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని లక్ష్యం సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేసి, జీవతంలో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు మాట్లాడుతూ కుమారుడితో పాటు కుమార్తెకు కూడా తండ్రి ఆస్తిలో వాటా కల్పిస్తూ చట్టం తీసుకువచ్చి అమలు చేసి, స్త్రీలకు ఆర్థిక స్వాతంత్ర్యం అందించిన ఘనత నందమూరి తారక రామారావు కే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.డి.సి. సుబ్బలక్ష్మి, కె.మనోరమ, జిల్లా గణాంకాధికారి (సి.పి.ఒ.) జి.రామారావు, జిల్లా సప్లయి అధికారి కె.ఎల్.ఎన్.మూర్తి, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి బి.వి.రాణి, కలెక్టరు కార్యాలయ సూపరింటెండెంట్ లు, కలెక్టరు కార్యాలయ ప్రాంగణం లోని కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన

## మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, మే 28, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు శ్రీ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా బుధవారం పక్కి గ్రామంలో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం నందమూరి తారక రామారావు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీ ,వేణుగోపాలనాయుడు, సర్పంచ్ గంట పైడిరాజు,పంచాయతీ వార్డు మెంబర్లు,వైసీపీ నాయకులు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సేవలు తెలుగు జాతి మరువలేనివి



**చీపురుపల్లి, మే 28, మేజర్‌న్యూస్:** స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు జాతికి అందించిన సేవలు మరువలేనివని మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ గద్దె బాబురావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలు సందర్భంగా బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రాష్ట్రాలు ఉన్నంతవరకు ఎన్టీఆర్ ను మర్చిపోలేరని చెప్పారు. తెలుగు ప్రజల కోసం పెట్టిన తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం లభిస్తుందన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు గవిడి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పతివాడ శ్రీను, లక్ష్మణ, మణికంఠ, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన యోగా శిక్షణ



**లక్కవరపుకోట, మే 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ ఆవరణలో 5 రోజుల శిక్షణలో భాగంగా రెండవ రోజు యోగా శిక్షణ కొనసాగింది యోగా ట్రైనర్ల ఆధ్వర్యంలో జరిగిన శిక్షణలో మండలంలోని అందరు అధికారులు పాల్గొని యోగాసనాలు నేర్చుకున్నారు తహసిల్దార్ ప్రసాదరావు ఎంపీడీవో అప్పారావు ఎస్సై నవీన్ పడాల్ ఇతర అధికారులు పాల్గొని కొత్త యోగాసనాలు లో శిక్షణ పొందారు అలాగే వీరితో పాటు సచివాలయ సిబ్బంది వీఆర్వోలు పంచాయతీ అధికారులు ఇతర అన్ని శాఖలు అధికారులు పాల్గొన్నారు ఒక్కొక్క యోగశనం యొక్క ప్రాముఖ్యత దానివల్ల కలిగే ఆరోగ్య పలితాలు ట్రైనర్లు వివరిస్తూ యోగా యోగాసనాలు వేయించారు.

## యోగా తో ఆరోగ్యం నకు ఎంతో మేలు

**: ఆర్డీవో రామ్మోహనరావు**



**బొబ్బిలి, మే 28, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం బుధవారం మండల పరిషత్ సమావేశం హాలులో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మోహనరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా తో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటానికి ఉపయోగకరం గా ఉంటుందని చెప్పారు. యోగా ఆంధ్ర టి ఓ టి శిక్షణ కార్యక్రమంలో భాగంగా బొబ్బిలి మండల ప్రజా పరిషత్ లో రెండవ రోజు కార్యక్రమం జరిగినది. సదరు కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా స్థానిక ఆర్డిఓ గారు విచ్చేసి ఉన్నారు. యోగ గురువు సమక్షంలో స్థానిక ఎంపీడీవో పి. రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవో అల్లు భాస్కరరావు,కార్యాలయపు పరిపాలనాధికారి యోగ ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు. టి ఓ టి శిక్షణ కు అందరు సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది హాజరయ్యారు.

## అందరినీ ఆకట్టుకున్నట్టు నాగార్జున ప్రసంగం

**– యువనాయకత్వాన్ని ప్రోత్సహించిన చంద్రబాబు, లోకేష్**

**– ఆనందం వ్యక్తం చేసిన జిల్లా టీడీపీ శ్రేణులు**



**చీపురుపల్లి, మే 28, మేజర్‌న్యూస్:** కడపలో జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు వేదికగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. బుధవారం మహానాడు సభకు వ్యాఖ్యాతగా నాగార్జున వ్యవహరించారు. ఈ రాష్ట్రం గాడాంధకారంలో ఉన్నప్పుడు, అవినీతి రాజ్యమేలుతు ప్రజలంతా ఇబ్బందుల్లో ఉండి, కనీసం తినడానికి తిండి కూడా లేని పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీని స్థాపించి, సమస్యలన్నింటినీ నిర్మూలిస్తామని చెప్పి, తెలుగువాడి ఆత్మగౌరవాన్ని నలుదిశలా చాటి చెప్పిన దివంగత ఎన్టీఆర్‌ను స్మరిస్తూ నాగార్జున తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, రాష్ట్రాన్ని నవ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి నడుం బిగించిన నారా చంద్రబాబునాయుడుకు, రాష్ట్రాన్ని రౌడీలు పరిపాలిస్తున్నప్పుడు రోడ్డు మీదకు వచ్చి నిరసన కార్యక్రమాలు చేస్తే అరెస్టులు చేసినప్పుడు, అభివృద్ధి గానీ, సంక్షేమం గానీ ఇవ్వండని ప్రజలు అడిగితే కేసులు పెట్టే సందర్భంలో ఈ రాష్ట్రానికి తాను ఉన్నానంటూ ముందుకు నారా లోకేశ్ వచ్చారని గుర్తు చేశారు. వేదికపైన ఉన్న పెద్దలు, నాయకులందరికీ నమస్కరిస్తూ వినమ్రతను నాగార్జున చాటుకున్నారు. యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ ఈ అవకాశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కిమిడి నాగార్జునకు కల్పించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం భోజన విరామ సమయం వరకు రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ– వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై శ్రద్ధ, యోగాంధ్ర ప్రదేశ్, మౌలిక సదుపాయాల కల్పనతో మారనున్న రాష్ట్ర ముఖ చిత్రం తదితర తీర్మానాలను ప్రవేశపెట్టించి వేదికపై మాట్లాడేందుకు పార్టీ నాయకులను ఆహ్వానిస్తూ నాగార్జున సభను నడిపించారని పార్టీ నాయకులు తెలిపారు.

## కులాలు అహేతుకం మతాలు నిషిద్ధం



**శ్రీకాకుళం టౌన్, మే 28, మేజర్‌న్యూస్:** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక శ్రీకాకుళం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బిశ్రీకాకుళం టౌన్ చిన్న బజారు వీధి పరిసరాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుంది., ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నాము అని , మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలు గా విభజింపబడి ఉన్నాడని - జీవాత్మ, ఆత్మ, పరమాత్మ ల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు, భగవద్గీత లో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయట పడేసి మనిషికి ముక్తిని ఇస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక శ్రీకాకుళం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు సంతోష్ కుమార్ ఈశ్వర్ లాలు, వెంకటరావ్, రాంబాబు, సుధాకర్ వాసు అప్పన్న, సోమనాథ్, లక్ష్మి, సంతోషి, రమ్య లు పాల్గొన్నారు

## మహానాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్‌కి ఘన నివాళి



**శ్రీకాకుళం మే 28, మేజర్‌న్యూస్:** మహానాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుక జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి అదనపు ఎస్పి కెవి రమణ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.తెలుగు సమాజానికి అనమాన సేవలు అందించిన మహానాయకుడు ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మే 28వ తేదీన రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా ఎస్ పి కెవి మహేశ్వర్ రెడ్డి ఆదేశాలు మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి అదనపు ఎస్పీ కెవి రమణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలుగు ప్రజల యొక్క ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహానాయకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని,అతను యొక్క పరిపాలన దక్షత, ప్రజలకు చేసిన సేవలను ఈ సందర్భంగా అదనపు ఎస్పి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎల్ శేషాద్రి,పోలీస్ కార్యాలయం పరిపాలన అధికారి సిహెచ్ గోపీనాథ్, ఇతర పోలీసు అధికారులు,కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాటలు పోటీలు




**దుంబ్రిగుడ, మే 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా గ్రంథాలయ శాఖ అధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ శాఖ అధికారిని సునీత మాట్లాడుతూ గ్రంథాలయం దేవాలయం తో సమానమని, గ్రంథాలయంలో ప్రతి ఒక్కరు ఆశ్రయించి విజ్ఞానం మరింత పెంపొందించుకోవాలని ఆమె చెప్పారు. గ్రంథాలయంలో విద్యార్థులు ఆశ్రయించేందుకు విద్యార్థుల తల్లితండ్రులు తప్పనిసరిగా ప్రోత్సహించాలని ఆమె చెప్పారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఐఏఎస్ గా ఎంపికైన వెంకటేష్‌ను అభినందించిన ఎమ్మెల్సీ



**జలుమూరు, మే 28, మేజర్‌న్యూస్:** యుపిఎస్సి పరీక్షల్లో 15వ ర్యాంకు సాధించి ఐఏఎస్ గా ఎంపికైన బాన్న వెంకటేష్ ను ఎమ్మెల్సీ గాది శ్రీనివాసులు నాయుడు అల్లాడపేట వెంకటేష్ స్వగృహంలో బుధవారం దుస్సాలువు తో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ఐఏఎస్ గా ఎంపికైన బాన్న వెంకటేష్ ను ఉత్తరాంధ్ర యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దానేటి కేశవ, ఇప్పిలి వేణుగోపాలరావు, పెరుమాల రాంబాబు, పాగోటి వాసుదేవరావు, పంచ రెడ్డి లక్ష్మీనారాయణ, జల్లు కృష్ణారావు వెంకటేష్ ఐఏఎస్ ను సత్కరించిన వారిలో ఉన్నారు.

## ఊడికలపాడులో ఉచిత గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు



**కోటబొమ్మాళి, మే 28, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి మండలం ఊడికలపాడులో సుమారు 158 పశువులకు టీకాలు వేయడం జరిగినది అని కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్ అన్నారు. తొలకరి వర్షాలు ప్రారంభమవుతున్న తరుణంలో ఉచిత గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ వ్యాధి బారిన పడిన పశువులు ఎక్కువగా మరణిస్తుంటాయని, ఎక్కువగా 6 మాసాలు వయసు పైబడిన దూడలు, పెద్ద వయస్సులైన అన్ని పశువులు ఈ వ్యాధి బారిన పడుతుంటాయి. 80-90% మరణాల రేటు ఉంటుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేత ఆపడం, లేవలేకపోవడం, 104-106 డిగ్రీల జ్వరం, గొంతు వాపు, దవడలు,గంగడోలు వాపు, ముక్కు నుండి స్రావాలు కారటం,నోటి నుండి చొంగ కారటం, అపుడపుడు పారడం, ఊపిరి తీసుకోవటానికి ఇబ్బంది పడి 3-5 రోజుల్లో చనిపోతుంటాయి. కావున టీకాలు వేసుకోవాలి. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకుడు ఎస్. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడుగా దేవదాస్



**దుంబ్రిగుడ, మే 28, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యుడిగా సాగర పంచాయతీ ఎంపిటిసి వంతల దేవదాస్ ఎంపికైనట్లు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారని, కమిటీ సభ్యునిగా ఉత్తర్వుల కాపీని తీసుకోవడం జరిగిందని ఎంపీటీసీ దేవదాస్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వర్గాలపై అగ్రిత్యాలు జరగకుండా అధికారులు, ప్రజలను సమన్వయం చేసుకుంటూ అవగాహన కల్పిస్తానని చెప్పారు. జిల్లా కమిటీ సభ్యుడుగా ఎంపిక చేసిన జిల్లా అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పాత్రికేయుడు యేసు రత్నం పార్థివదేహానికి అంతిమ సంస్కారాలు పూర్తి



**చింతపల్లి, మే 28, మేజర్‌న్యూస్:** చింతపల్లి పాత్రికేయుడు జి యేసురత్నం పార్థీవ దేహానికి కుటుంబ సభ్యులు, ఆత్మీయుల అశ్రు నయనాల మధ్యబుధవారం డౌనూరు గ్రామంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. పాత్రికేయుడు యేసు రత్నం(58) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు స్వగ్రామమైన డౌనూరు గ్రామంలో బుధవారం కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయుల అశ్రునయనాల మధ్య అంతిమ సంస్కారాలు నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## తెలుగు ప్రజల ఆశాదీపం దివంగత నేత ఎన్టీఆర్

### పలాస తహసీల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి



**పలాస, మే 28, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రజల ఆశాదీపం దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని పలాస తహసీల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి అన్నారు.ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. పెన్షన్ పథకానికి నాంది పలికింది ఆయనేనని, ప్రజా వ్యవస్థల్లో సమూల మార్పులకు పునాది వేశారన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. పలాస ఎంపీడీవో కార్యాలయంలో: మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 102వ సందర్భంగా బుధవారం పలాస మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పలాస ఎంపీడీవో కే వసంత కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి యం. వైకుంఠ రావు, డిప్యూటీ ఎంపీడీఓ, ఎ.అనురాధ, పరిపాలన అధికారి, సీనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు, టైపిస్ట్, ప్రసన్న, సి.ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీక దివంగత నేత ఎన్టీఆర్

### పలాస మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ




**పలాస, మే 28, మేజర్‌న్యూస్:** తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీక దివంగత నేత ఎన్టీఆర్ అని మాజీ మంత్రి,పలాస నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గౌతు శ్యామ సుందర శివాజీ అన్నారు.దివంగత ముఖ్యమంత్రి,టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ అని,వారి సంక్షేమం కొరకు అహర్నిశలు పాటు పడ్డారని మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామ్ సుందర్ శివాజీ అన్నారు.నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా బుధవారం పలాస టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి గౌతు శివాజీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ పాలనలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, పేద ప్రజల అభివృద్ధి కొరకు కిలో రెండు రూపాయలు బియ్యం పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు.తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో చాటి చెప్పిన నాయకుడని కొనియాడారు.అనంతరం టిడిపి సీనియర్ నాయకుడు లొడగల కామేశ్వర రావు యాదవ్ ఆధ్వర్యంలో కాశీబుగ్గ రామాలయంలో,అన్నా క్యాంటీన్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గాలి కృష్ణారావు, బడ్డ నాగరాజు, గురిటి సూర్యనారాయణ, దడియాల నరసింహులు, పైల చక్రధర్, మల్లిపెద్ది చిన్ని, కొర్ల కన్నారావు,యవ్వారి మోహన్ రావు, కొరికాన శంకర్, హనుమంతు మురళీమోహన్ దొర, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్ల నిర్వహణపై కొరవడిన పర్యవేక్షణ




- **శుచి,శుభ్రతకు తిలోదకాలు**
- **కార్పొరేట్ తరహాలో ధరలు**
- **ఐటం,ధర వివరాలు లేకుండా ఇష్టారాజ్యంగా దోపిడీ**
- **బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి**

**రామభద్రపురం, మే 28, మేజర్ న్యూస్:** ఇటీవల ప్రజలు ఆహార, విహారాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ హొటళ్లు, ఫాస్ట్,పార్సెల్,ఆర్డర్లు ఫుడ్ లపై ఆధార పడుతున్నారు. దీన్ని అవకాశంగా మలచుకొని హొటళ్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి ప్రజల ఆరోగ్య నష్టాలకు కారకులవుతున్నారు. శుచి, శుభ్రతలకు తిలోదకాలు ఇచ్చి నాసిరకం,తక్కువదరకి దొరికే ఆహార పదార్థాలు నూనెలు వాడుతున్నారు.అలాగే పశు సంవర్ధకశాఖ అధికారులు ధృవీకరణ లేని మాంసాన్ని కొని వినియోగిస్తున్నారు. మండల వ్యాప్తంగా అల్పాహార,ఆహార హొటళ్లు,దాబాలు వంటివి 100 లోపు ఉన్నాయి. ఒక్క మండల కేంద్రంలో 50కి పైబడి వివిధ అల్పాహార,ఆహార హొటళ్లు,దాబాలు ఉన్నాయి. ఎక్కడ ఐటం,ధర వివరాల వంటివి ప్రదర్శనలో ఉండవు. కార్పొరేట్ స్థాయిలో ధరలు ఉంటూ పరిమిత స్థాయిలో మాత్రమే పదార్ధాలు ఇస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తరచూ పర్యవేక్షణ,నిఘా ఉంచాల్సిన ఆహార భద్రతాధికారులు నెలలో ఒకసారైనా తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. ప్రభుత్వ నిబంధనలు తుంగలోతొక్కి అడ్డదారుల్లో సంపాదనే ప్రధాన ధ్యేయంగా వినియోగదారునికి విక్రయ బిల్లులు ఇవ్వకుండా సేల్స్ టాక్స్ వేలల్లో కొందరు లక్షల్లో పంగనామాలు పెడుతున్నా మామూళ్ల మత్తులో నిఘా వ్యవస్త నిద్ర పోతుంది. వంటకు కమర్షియల్ సిలిండర్లు వినియోగించాల్సి ఉన్నప్పటికీ గ్యాస్ ఏజెన్సీలను మేనేజ్ చేసుకొని రాయితీ వంట గ్యాస్ సిలిండర్లు వాడుతున్నట్లు తెలుస్తుంది.రోజుకి ఎన్ని రైస్ బ్యాగ్ లు వినియోగించి ఎంతమంది వినియోగదారులకు సప్లై చేస్తున్నారో వంటి వివరాలు నమోదు కావు ఇవన్నీ నమోదు చేస్తే రోజుకు ఎన్ని గ్యాస్ బండలు వినియోగించాలి ఎన్ని కమర్షియల్ బండలు కొనుగోలు చేశారో వివరాలు తెలుస్తాయి ..దేనికీ లెక్కా పత్రం ఉండదు అడిగే నాథుడు లేక ధనార్జనే లక్ష్యంగా హొటళ్ల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా సాగిపోతుంది. ఆహార భద్రతా అధికార్లు స్థానికంగా లేకపోయినా,స్థానికంగా ఉంటున్న రెవెన్యూ,పోలీసు శాఖల అధికారులు కూడా నిరంతర తనిఖీలు నిర్వహిస్తే కొంతవరకైనా వీరి దోపీడీకి అడ్డుకట్టు పడేది.మండల కేంద్రంలో ఉన్న పెద్ద హొటళ్లలో కూడా కనీస సౌకర్యాలు లేవు.టాయిలెట్స్, బేబీ ఫీడింగ్ రూమ్ పార్కింగ్ వంటివి లేకపోయినా ధరలు మాత్రం మహానగరాలకు మించి ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెజిటేరియన్ ఫుల్ మీల్స్ వాటర్ బాటిల్ తో కలిపి 150 రూపాయలు కాగా ఇక నాన్ వెజ్ బిర్యానీ,ఫ్రైడ్ రైస్ మాంసాహార ఐటమ్స్ ధరలు చుక్కలు చూపిస్తాయి. ఇంత ధర తీసుకున్నా చికెన్ బిర్యానీ ,ఫ్రైడ్ రైస్ వంటివి ఎంత పరిమాణంలో ఇవ్వాలో అంత ఇవ్వకుండా అతి తక్కువ గా వడ్డించడంతో అర్థాకలితో భోజనం ముగించాల్సిన దుస్థితి ఉందని బోజన ప్రియులు ఉసూరుమంటున్నారు.ఇక ఇక్కడ జరిపే వివిధ విక్రయాలైన వాటర్ బాటిళు ల్ల, ఐస్ క్రీములు, పాన్, కూల్ డ్రింకులు వంటి వాటికి తయారీ తేదీ పరిమాణం వంటి వివరాలు ఉండడం లేదు.ఏది ఏమైనా నిఘా వ్యవస్థ మామూళ్ల మత్తులో నిద్ర పోతుండటంతో హొటల్ వ్యాపారం ఇక్కడ ఇష్టారాజ్యంగా మారింది.ఇక నైనా తహసిల్దార్,పౌర సరఫరాధికారులు,పోలీస్,మండల పరిషత్,పశు సంవర్ధక శాఖలు సమన్వయంతో హొటళ్ల పై నిఘా ఉంచి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## కొత్త ఇళ్ల నిర్మాణానికి 5,973 దరఖాస్తులు: అప్పయ్య



**రామభద్రపురం, మే 28, మేజర్ న్యూస్:** బొబ్బిలి డివిజన్ పరిధిలో స్థలం ఉండి కొత్తగా ఇండ్ల నిర్మాణం కొరకు 5, 973 మంది దరఖాస్తు చేసుకొని ఉన్నారని హౌసింగ్ డి ఈ అప్పయ్య తెలిపారు. బుధవారం స్థానిక హౌసింగ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అడిషనల్ అమౌంట్ నిధులు డివిజన్ పరిధిలో 875 మందికి ఇచ్చామని, ఎస్సీ, బీసీ లకు అయితే 50 వేల రూపాయలు, ఎస్టి లకు అయితే 75 వేల రూపాయలు, సరవ, గదబ కులాలకు లక్ష రూపాయలు చొప్పున మంజూరు చేసామన్నారు. పీఎంఈవై పథకం కింద రాష్ట్రంలోమంజూరైన మూడు లక్షల ఇండ్లు వచ్చే నెల గృహప్రవేశాలు చేపట్టాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. 1188 లేఅవుట్, సొంత స్థలం కలిగిన ఇండ్లు 40 శాతం వరకుపూర్తి అయ్యాయన్నారు. ఇప్పటివరకు నిర్మాణం చేపట్టిన ఇండ్లకు బిల్లులు పెండింగ్ లేదని, నిధులు పుష్కలంగా ఉన్నాయన్నారు. అసంపూర్తిగా ఉండిపోయిన ఇండ్లు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు, వర్క్ ఇన్స్పెక్టర్లకు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. లేఅవుట్ స్థలంలో డిసెంబరు నెలాఖరులాగా నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు ఇస్తున్నామన్నారు. ఇతని వెంట హౌసింగ్ ఏఈ ఎమ్.వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## అపహరణకు గురైన 6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

### ఎస్ ఐ ..వెంకటేశ్వరరావు.



**చింతపల్లి, మే 28, మేజర్‌న్యూస్:** గత నెలలో అపహరణకు (చోరీకి) గురైన ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని చింతపల్లి ఎస్.ఐ. వెంకటేశ్వర రావు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించిన పాత్రికేయ సమావేశం లో ఆయన వివరాలు వెల్లడించారు. ఆయన అందించిన వివరాలు ప్రకారం గత నెలలో ద్విచక్ర వాహనాలు దొంగతనం (చోరీ) జరిగిందని, చింతపల్లి ప్రాంతానికి చెందిన కొంద రు వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు



గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా మంగళవారం చింతపల్లి డిగ్రీ కళా శాల సమీపం లో వాహనాలు తనిఖీ చేయగా, అను మానాస్పదంగా ఉన్న ద్విచక్ర వాహనాలకు సంబంధించి, వాహనం యొక్క సి. బుక్ లను,అలాగే వాహనాలు నడిపే వారి యొక్క ఆధార్ కార్డులు చూపించమని వాహన చోధకులను ప్రశ్నించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా AP40D 7548, AP40జుదీ 7332,AP31DK 6557 పల్సర్ ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు . ఈ మేరకు చోరీకి పాల్పడిన వారిపై గతంలో పాడేరు, జి మాడుగుల, చింతపల్లి పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు కాబడి ఉన్నాయన్నారు. A1 ముద్దాయిపై ఆరు కేసులు, A2 ముద్దాయి పై మూడు కేసులు ఉన్నాయన్నారు, ముద్దాయిలను అరెస్టు చేసి చింతపల్లి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వివరించారు.

## ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు





**లక్కవరపుకోట/శృంగవరపుకోట, మే 28, మేజర్ న్యూస్:** దివంగత మాజీ ముఖ్యమంత్రి టిడిపి పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 12 వ జయంతి ఉత్సవాలను ఎల్ కోట మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో బుధ వారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎల్ కోట మండల కేంద్రంలోని విశాఖ అరకు ప్రధాన రహదారిపై హాస్టల్ జంక్షన్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి సీనియర్ టిడిపి నాయకులు శ్రీనాథ్ పెద్దబాబు మాజీ జెడ్పిటిసి కరెడ్ల ఈశ్వ రరావు ఆధ్వర్యంలో పూలమా లలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో మొట్టమొదట ప్రాంతీయ పార్టీని స్థాపించిన కాకుండా స్థాపించిన కొద్ది రోజుల్లోనే ప్రజల అభిమానాన్ని పొంది అధికారాన్ని చేపట్టిన ఏకైక పార్టీ టిడిపి పార్టీ అని తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెడుతున్న కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెబుతూ సీఎం గా ఎన్టీఆర్ ప్రమాణస్వీకారం చేసి తదనంతరం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గొప్ప నాయకుడిగా నిలిచిపోయారని బడుగు బలహీన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఎంట్రెన్స్ ఎగ్జామ్ అనేది మొట్టమొదటిసారి పరిచయం చేసి విద్యా ఉద్యోగాలలో ప్రతిభని బట్టి ఉద్యోగం ఇచ్చే పద్ధతి ప్రవేశపెట్టిన ఘనత అన్న అన్న ఎన్టీఆర్ ది అని మహిళలు అన్ని రంగాలలో హక్కులు కలిగి ఉండాలి అని కోరుకున్న నాయకుడు ఏంటి ఆర్ అని అన్నారు నటుడిగా రాజకీయ నాయకుడిగా బహుముఖ ప్రజల కలిగిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్ రాజేష్, సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, కొట్యాడ ఈశ్వరరావు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. పేదలకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## నాటు సారా కేసులలో నలుగురు వ్యక్తులు అరెస్ట్



**గుమ్మలక్ష్మీపురం, మే 28 (మేజర్ న్యూస్):** జియ్యమ్మవలస మండలం, చినమెరంగి మరియు చిన దొడ్డజి గ్రామంలో, కురుపాం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అక్రమంగా నాటు సారా, తయారీ అమ్మకాలను నిరోదించే కార్యక్రమం లో భాగంగా దాడులు చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి 20 లీటర్ల నాటు సారాను, 30 కిలోల బెల్లం సీజ్ చేసి, 400 లీటర్ల పులిసిన బెల్లం వూటను ధ్వంసం చేసామని తెలిపారు. నాటు సారా వండుతున్న చినదొడ్డజి కి చెందిన బిడ్డిక వెంకటేశ్ ను, అలాగే నాటుసారాకి బెల్లం సప్లయ్ చేసిన రావాడ రాంభద్రాపురం గ్రామానికి చెందిన బుగత సంతోష్ కుమార్ అనే ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే చినమేరంగి గ్రామంలో నాటుసారా విక్రయాలు చేస్తున్న బొమ్మాళి అనిల్ కుమార్ మరియు సిరిపురపూ అశోక్ కుమార్ వద్ద నుండి 20 లీటర్ల నాటు సారాయీ స్వాధీనం చేసుకుని వారిని కూడా అరెస్టు చేసామని తెలిపారు. ఈ మేరకు సీఐ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, గ్రామాలలో ఎవరైనా గాని అక్రమంగా నాటుసారా తయారీ రవాణా,అమ్మకాలు చేసినా అటువంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నవోదయం 2.0 లో భాగంగా గ్రామాలను గ్రీన్ విలెజ్ గా ప్రకటించ డానికి ప్రజలు అందరు సంహకరించాలని, నాటుసారాను అరికట్టడానికి సంబంధించిన సమా చారం ఎక్సైజ్ డిపార్ట్మెంట్‌కు అందించాలనే కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడతాయని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమం ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ జే. రాజశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.